# ప్రకాశకుల మనవి

భక్తులారా!

పాఠక మహోదయులారా!

శ్రీ మారుతీ సీతారామ ధ్యానమందిర సంస్థాపకులు, పరమార్థవాణి సంపాదకులు, ఆధ్యాత్మరామాయణం లక్షప్రతుల ప్రచురణ-ప్రచారోద్యమ తత్పరులు - మహోదాత కర్ణ, భీష్మ పితామహుడు, పార్వతీకళ్యాణము, సత్కథామంజరి, బ్రహ్మచర్య విజ్ఞానము, సంస్కృతమా-ఆదిగా గల గ్రంథ రచయితలు, శ్రీచక్ర, శ్రీరామరక్షా యంత్రారాధనా పరాయణులూ అయిన శ్రీ పురాణపండ రాధాకృష్ణమూర్తిగారు సర్వభీనివారణుడైన సామీరి యొక్క పరమపావన చరిత్రను ప్రచురించి విశేషప్రచారం చేసే సదవకాశాన్ని మాకు అంద జేసినారు. వారికి మా హృదయ పూర్వక ధన్యవాదాలు.

వాల్మీకి, అధ్యాత్మ, ఆనంద - రామాయణాలు, పద్మపురాణం ఆధారంగా యీ హనుమచ్చరిత్ర రచన సరళశైలిలో జరిగింది. సాధకుల, భక్తుల, ఉపాసకుల ప్రయోజనార్థము - నిత్యపారాయణకుపకరించే స్తోత్ర, దండక, కవచాదులు, నిత్యపూజావిధానమూ కూడా పొందుపరచబడినవి. ఆస్తికులందరూ పరమ పావనమైన యీ పావని చరిత్రను పఠించి, ఆలకించి, మననం చేసుకుని అవశ్యం తరించెదరుగాక.

# విషయసూచిక


| | |
|---|---|
| శ్రీ ఆంజనేయ సుప్రభాతం | 7 |
| గాయత్రీ రామాయణం | 9 |
| హనుమచ్చరిత్ర కథాప్రారంభం | 11 |
| శివనిర్ణయము | 11 |
| పరమశివుడు పార్వతిని సమాధాన పరచుట | 12 |
| అంజనాదేవి వృత్తాంతము | 13 |
| బాలాంజనేయుడు సూర్యుని గ్రసింపబోవుట | 15 |
| ఆంజనేయునకు హనుమన్నామము - దేవతల వరములు | 17 |
| హనుమల్లీలలు - ఋషుల శాపము | 18 |
| హనుమద్విద్యాభ్యాసము | 19 |
| హనుమంతుడయోధ్యలో బాలరాముని దర్శించుట | 19 |
| కిష్కింధకాండము - శ్రీరామసుగ్రీవ సమాగమము | 22 |
| సీతాన్వేషణము | 25 |
| ఆంజనేయ ప్రశంస | 25 |
| సుందరకాండము - అంగదే విషాదయోగము | 28 |
| సాగరలంఘనమునకు సామీరి సంసిద్ధుడగుట | 30 |
| సముద్రోల్లంఘనము - మహోద్ధిమైనాకుల ఆతిధ్యము | 31 |
| సురసా మాత దీవెనలు | 33 |
| శ్రీరామదూత సింహికను సంహరించుట | 33 |
| హనుమంతుని ఆలోచనలు | 34 |
| లంకిణీ సంహారము | 34 |
| హనుమంతుని సీతాన్వేషణము | 35 |
| హనుమద్విభీషణ సమాగమము | 36 |
| సీతా సందర్శనము | 37 |
| ఆంజనేయుడు సీతాదేవికి శ్రీరామ సందేశమును వినిపించుట | 38 |
| హనుమంతు డశోక వనమును పాడుచేయుట | 43 |
| రావణసభలో రామదూత | 44 |
| హనుమతోకకి నిప్పు - స్వర్ణలంకకే ముప్పు | 46 |
| శన్యుపాఖ్యానం | 47 |
| హనుమదాంగదులు శ్రీరాముని సందర్శించుట | 48 |
| యుద్ధకాండము | 49 |
| ఆంజనేయుని భక్తిభావుకత | 50 |
| సంజీవనగాహర్తి సామీరి | 51 |
| ఆంజనేయు డహిరావణుని వ్రుందించుట | 52 |
| శ్రీసీతారామాంజనేయాదుల అయోధ్యా ప్రయాణం | 58 |
| హనుమద్భరత సమాగమం | 58 |
| హనుమంతుని హృదయములో శ్రీ సీతారాముల సాక్షాత్కారము | 59 |
| హనుమంతునకు సీతమ్మతల్లి భోజనము పెట్టుట | 61 |
| చిటికెల ఆంజనేయస్వామి | 62 |

| | |
|---|---|
| మహాతాత్త్వికుడు మారుతి | 64 |
| యాగాశ్వ రక్షకుడు హనుమ | 65 |
| శ్రీ శివాంజనేయ సంగ్రామము | 66 |
| శ్రీరామ నిర్యాణము | 70 |
| శ్రీ కృష్ణావతారములో ఆంజనేయస్వామి | 71 |
| గరుడ గర్వభంగం | 72 |
| సుదర్శన - సత్యభామలకు గర్వాపహరణం | 75 |
| అర్జున గర్వభంగం | 76 |
| ఉపనిషత్తులలో ఆంజనేయుడు | 77 |
| శ్రీ ఆంజనేయస్వామి పూజావిధానము | 78 |
| ఆంజనేయధ్యానమ్ | 88 |
| హనుమత్ సూక్తమ్ | 90 |
| ఆంజనేయుని ద్వాదశ నామావళి | 91 |
| హనుమంతుని ప్రాతః స్మరణాష్టకమ్ | 91 |
| ఆంజనేయ స్తోత్రమ్ | 93 |
| మారుతీ స్తోత్రమ్ | 95 |
| పంచముఖీ హనుమంతమాల | 96 |
| హనుమత్కవచమ్ | 97 |
| ఏకముఖీ హనుమత్కవచమ్ | 100 |
| పంచముఖీ హనుత్కవచమ్ | 108 |
| సప్తముఖీ హనుమత్కవచమ్ | 113 |
| ఏకాదశముఖీ హనుమత్కవచమ్ | 116 |
| శ్రీవిభీషణకృ తాంజనేయస్తోత్రం | 122 |
| శ్రీ ఆంజనేయ మంగళాష్టకమ్ | 124 |
| శ్రీ ఆంజనేయ దండకము | 125 |
| శ్రీరామదూతం - శిరసానమామి | 127 |
| శ్రీమ దాంజనేయాష్టోత్తర శతనామస్తోత్రమ్ | 133 |
| శ్రీ రామరక్షాస్తోత్రమ్ | 135 |
| శ్రీ ఆంజనేయ స్తోత్రమ్ | 137 |
| శ్రీ మారుతీ స్తోత్రమ్ | 140 |
| హనుమాన్ చాలీసా | 141 |
| హనుమత్తత్త్వము | 154 |
| మహాబలశాలి హనుమంతుడు | 156 |
| వర్తమాన కాలమందు హనుమ దుపాసనావశ్యకత | 158 |
| సదారక్షకుడు హనుమంతుడు | 160 |
| శ్రీరామ నామ రసికుడు హనుమంతుడు | 162 |
| హనుమచ్చరిత్రపై సింహావలోకనం | 164 |
| సుందరకాండసారం | 168 |
| శ్రేయాంసి బహువిఘ్నాని | 172 |
| శ్రీ ఆంజనేయ ప్రార్థన | 204 |
| శ్రీ ఆంజనేయ సహస్రనామావళి | 205 |

# శ్రీ ఆంజనేయ సుప్రభాతము

శ్లో॥ అమల కనకవర్ణం ప్రజ్వల త్పావకాక్షం
సరసిజ నిభవక్త్రం సర్వదా సుప్రసన్నం
రణదనఘగాత్రం కుండలాలంకృతాంగం
రణజయ కరవాలం రామదూతం నమామి॥

అంజనా సుప్రజా వీర పూర్వా సంధ్యా ప్రవర్తతే
ఉత్తిష్ఠ హరిశార్దూల కర్తవ్యం దైవమాహ్నికం॥ 1

ఉత్తిష్ఠోత్తిష్ఠ హనుమాన్ ఉత్తిష్ఠ విజయధ్వజా
ఉత్తిష్ఠ రవిజాకాంత త్రైలోక్యం మంగళం కురు॥ 2

శ్రీరామచంద్ర చరణాంబుజ మత్తభృంగ
శ్రీరామ మంత్ర జపశీల భవాబ్ధిపోత
శ్రీ జానకీ హృదయ తాప నివారమూర్తే
శ్రీ వీర ధీర హనుమాన్ తవ సుప్రభాతమ్॥ 3

శ్రీరామ దివ్య చరితామృత స్వాదలోల
శ్రీరామ కింకర గుణాకర దీనబంధో
శ్రీ రామ భక్త జగదేక మహోగ్ర శౌర్య
శ్రీవీర ధీర హనుమాన్ తవ సుప్రభాతమ్॥ 4

సుగ్రీవమిత్ర కపిశేఖర పుణ్యమూర్తే
సుగ్రీవ రాఘవ సమాగమ దివ్యకీర్తే
సుగ్రీవ మంత్రివర శూర కులాగ్రగణ్య
శ్రీవీర ధీర హనుమాన్ తవ సుప్రభాతమ్॥ 5

భక్తార్తి భంజన దయాకర యోగి వంద్య
శ్రీ కేసరీ ప్రియ తనూజ సువర్ణదేహ
శ్రీ భాస్కరాత్మజ మనోంబుజ చంచరీక
శ్రీ వీర ధీర హనుమాన్ తవ సుప్రభాతమ్॥ 6

శ్రీ మారుత ప్రియతనూజ మహాబలాఢ్య
మైనాక వందిత పదాంబుజ దండితారిన్

శ్రీ ఉష్ట్ర వాహన సులక్షణ లక్షితాంగ
శ్రీ వీరధీర హనుమాన్ తవ సుప్రభాతమ్॥ 7
పంచాననస్య భవ భీతి హరస్య రామ
పాదాబ్జ సేవన పరస్య పరాత్పరస్య
శ్రీ అంజనా ప్రియ సుతస్య సువిగ్రహస్య
శ్రీ వీర ధీర హనుమాన్ తవ సుప్రభాతమ్॥ 8
గంధర్వ యక్ష భుజగాధిప కిన్నరాశ్చ
ఆదిత్య విశ్వవసు రుద్ర సురర్షి సంఘాః
సంకీర్తయంతి తవ దివ్య సునామ పంక్తిం
శ్రీ వీర ధీర హనుమాన్ తవ సుప్రభాతమ్॥ 9
శ్రీ గౌతమ చ్యవన తుంబుర నారదాऽత్రి
మైత్రేయ వ్యాస జనకాది మహర్షి సంఘాః
గాయంతి హర్ష భరితా స్తవ దివ్యకీర్తిం
శ్రీ వీర ధీర హనుమాన్ తవ సుప్రభాతమ్॥ 10
భృంగావళీచ మకరందరసం పిబేద్వై
కూజంత్యుతార్థం మధురంచ రణాయుధాశ్చ
దేవాలయే ఘన గభీర సుశంఖ ఘోషాః
నిర్యాంతి వీర హనుమస్తవ సుప్రభాతమ్॥ 11
పంపా సరోవర సుపుణ్య పవిత్రతీర్థం
ఆదాయ హేమ కలశైశ్చ మహర్షి సంఘాః
తిష్ఠంతి త్వ చ్చరణ పంకజ సేవనార్థం
శ్రీవీర ధీర హనుమాన్ తవ సుప్రభాతమ్॥ 12
శ్రీ సూర్య పుత్రి ప్రియనాథ మనోజ్ఞ మూర్తే
వాతాత్మజాత కపివీర సుపింగళాక్ష
సంజీవరాయ రఘువీర సుభక్త వర్య
శ్రీ వీర ధీర హనుమాన్ తవ సుప్రభాతమ్॥ 13

# గాయత్రీ రామాయణము

తపస్స్వాధ్యాయ నిరతం తపస్వీ వాగ్విదాం వరం।
నారదం పరి పప్రచ్ఛ వాల్మీకి ర్మునిపుంగవం॥
స హత్వారాక్షసాన్ సర్వాన్ యజ్ఞఘ్నాన్ రఘునందనః।
ఋషిభిః పూజితస్సమ్య గ్యథేంద్రోవిజయీ పురా॥
విశ్వామిత్ర స్సధర్మాత్మా శ్రుత్వా జనక భాషితం।
వత్సరామ ధనుఃపశ్య ఇతి రాఘవ మబ్రవీత్॥
తుష్టావాస్య తదావంశం ప్రవిశ్య స విశాంపతేః।
శయనీయం నరేంద్రస్య తదాసాద్య వ్యతిష్ఠత॥
వనవాసం హి సంఖ్యాయ వాసాం స్యాభరణానిచ।
భర్తార మనుగచ్ఛంత్యై సీతాయై శ్వశురో దదౌ॥
రాజా సత్యం చ ధర్మశ్చ రాజా కులవతాం కులం।
రాజా మాతా పితాచైవ రాజా హితకరో నృణాం॥
నిరీక్ష్య సముహూర్తంతు దదర్శ భరతోగురుమ్।
ఉటజే రామ మాసీనం జటావల్కల ధారిణం॥
యది బుద్ధిః కృతా ద్రష్టు మగస్త్యం తం మహామునిం।
అద్యైత గమనే బుద్ధిం రోచయస్వ మహాయశః॥
భరత స్యార్యపుత్రస్య శ్వశ్రూణాం మమ చ ప్రభో।
మృగరూపమిదం వ్యక్తం విస్మయం జనయిష్యతి॥
గచ్ఛ శీఘ్రమితో రామ సుగ్రీవం తం మహాబలం।
వయస్యం తం కురు క్షిప్ర మనోగత్వాఽద్య రాఘవ॥
దేశకాలౌ ప్రతీక్షస్వ క్షమమాణః ప్రియా ప్రియే।
సుఖదుఃఖ సహఃకాలే సుగ్రీవ వశగో భవ॥
వంద్యాస్తేతు తపస్సిద్ధా స్తపసా వీత కల్మషాః।
ప్రష్టవ్యా స్తేపి సీతాయాః ప్రవృత్తి ర్వినయాన్వితైః॥
స నిర్జిత్య పురీం శ్రేష్టాం లంకాం తాం కామరూపిణీం।
విక్రమేణ మహాతేజా హనుమాన్ మారుతాత్మజః॥
ధన్యా దేవా స్సగంధర్వా స్సిద్ధాశ్చ పరమర్షయః।
మమపశ్యంతి యే నాథం రామం రాజీవలోచనం॥

మంగళాభిముఖీ తస్య సా తదాసీ న్మహాకపేః।
ఉపతస్థే విశాలాక్షీ ప్రయతా హవ్యవాహనం॥
హితం మహార్థం మృదు పూర్వ సంహితం।
వ్యతీత కాలా యతి సంప్రతి క్షమం।
నిశమ్య తద్వాక్య ముపస్థిత జ్వరః
ప్రసంగవా నుత్తర మేత దబ్రవీత్॥
ధర్మాత్మా రాక్షసశ్రేష్ఠః సంప్రాప్తోయం విభీషణః।
లంకైశ్వర్యం ధ్రువం శ్రీమా నయం ప్రాప్నోత్యకంటకం॥
యో వజ్రపాతాశని సన్నిపాతా
న్నచుక్షుభే నాపి చచాల రాజా।
స రామ బాణాభిహతో భృశార్త
శ్చచాల చాపం చముమోచ వీరః॥
యస్య విక్రమ మాసాద్య రాక్షసా నిధనం గతాః।
తం మన్యే రాఘవం వీరం నారాయణమనామయం॥
నతే దదృశిరే రామం దహంత మరివాహినీం।
మోహితాః పరమాస్త్రేణ గాంధర్వేణ మహాత్మనా॥
ప్రణమ్య దేవతాభ్యశ్చ బ్రాహ్మణేభ్యశ్చ మైథిలీ।
బద్ధాంజలి పుటాచేద మువాచాగ్ని సమీపతః॥
చలనా త్పర్వతేంద్రస్య గణా దేవాశ్చ కంపితాః।
చచాల పార్వతీచాపి తదాశ్లిష్టా మహేశ్వరమ్॥
దారాః పుత్రాః పురం రాష్ట్రం భోగాచ్ఛాదన భాజనమ్।
సర్వమై వావిభక్తం నో భవిష్యతి హరీశ్వర॥
యామేవ రాత్రిం శత్రుఘ్నః పర్ణశాలాం సమావిశత్।
తామేవ రాత్రిం సీతాఽపి ప్రసూతా దారకద్వయమ్॥
ఇదం రామాయణం కృత్స్నం గాయత్రీ బీజ సంయుతం।
త్రిసంధ్యం యః పఠే న్నిత్యం సర్వపాపైః ప్రముచ్యతే॥
యావదావర్తతే చక్రం యావతీవా వసుంధరా।
తావ ద్వర్ష సహస్రాణి స్వామిత్వ మవధారయ॥

# హనుమచ్చరిత్ర

శ్లో॥ అతులిత బలధామం స్వర్ణశైలాభ దేహం
దనుజ వన కృశానుం జ్ఞానినా మగ్రగణ్యాం
సకలగుణ నిధానం వానరాణా మధీశం
రఘుపతి ప్రియభక్తం వాతజాతం నమామి॥

## శివ నిర్ణయము

శంకర భగవానుడు సతీదేవితో మహోత్తుంగ కైలాస శిఖరముపై విరాజిల్లుచుండెను. వటవృక్షచ్ఛాయలో కర్పూర సదృశమగు ఆతని ధవళగాత్రముపై జటాజూటము శోభిల్లు చున్నది. పాణిపద్మమందు రుద్రాక్షమాలయు, సుందరగళసీమలో ఫణిరాజులును విరాజిల్లు చున్నవి. భక్తిశ్రద్ధలు మూర్తీభవించిన వినయ భావముతో సేవలకై అంజలిబద్ధుడై ఆసీనుడై యుండెనా యనునట్లు, ఆయన సమక్షమందు నందీశ్వరుడు కూర్చొని యుండెను. ఆ మహాదేవుని సహచర, యనుచర వర్గము కొలది దూరములోనే వివిధ క్రీడలలో మునిగి తేలుచు ఆనందించుచున్నది. ఆ విశ్వనాథుని శిరస్సుపై శీతలకిరణుడు, ఆకాశగంగ సదా నివసించుచుండుటచే ఫాల నేత్రమను తృతీయ నేత్రాంతర్గత భయంకర విష జ్వాల శాంతించినది. లలాటసీమ నలంకరించి యున్న పవిత్ర భస్మ మత్యంత సుందరముగా కాన వచ్చుచున్నది.

"రామ రామ" అనుచూ ధ్యానైకాగ్రతయందున్న ఆ పరమశివు డకస్మాత్తుగా తన సమాధ్యవస్థను భంగపరచుకొని, పార్వతివైపు చూచెను. ప్రాణేశ్వరుడ ట్లపూర్వభావముతో తనను చూచుట సతీదేవియు చూచినది. వెనువెంటనే యామె పతిదేవుని కెదురుగా నిలిచి, ముకుళితహస్తయై వినయముగా "స్వామీ! ఇప్పుడు నేను మీ కెట్టి సేవ చేయవలెను? మీ వదనసీమ నవలోకించుచుండ మీరు

నాతో నేదియో చెప్పదలచినట్లు గోచరించుచున్నది" అనగా, శంకరుడు - "ప్రియురాలా! నేడు నా మనస్సులో మహోత్తమ శుభసంకల్పము జరిగినది. ఏ మహామహిమాన్వితుని నేను నిరంతరము ధ్యానించు చుందునో, ఎవని మంగళ నామమును సర్వదా స్మరించుచూ గద్గదత్వమును చెందు చుందునో, ఎవని వాస్తవిక స్వరూపమును స్మరించి సమాధి గతుడనైపోవుచుందునో, అట్టి ఆ దేవుడే అచిర కాలములో భూలోకమం దవతరించనున్నాడు. దేవతలందరునూ యా ఆరాధ్యదేవతతో నవతరింప అత్యంత కుతూహల చిత్తులై ఆ ప్రభుసేవా భాగ్యమును పొందగోరుచున్నారు. ఇట్టి స్థితిలో నేనెందులకు వంచింప బడవలెను? నేను కూడా నచ్చటకుపోయి నా ప్రభువును సేవించుకుని, యుగయుగముల నుండి కలిగిన లాలసను పూర్ణము చేసికొనెదను" - అనెను.

## పరమశివుడు పార్వతిని సమాధాన పరచుట

పతిదేవుని వచనముల నాలకించిన సతి ఆ సమయములో ఉచితానుచితము లేమిటి యనెడి విషయమును వెంటనే నిశ్చయించు కొనలేకపోయెను. ఆమె హృదయములో ద్వంద్వ భావములు ఏర్పడినవి. తన నాథుని అభిలాష నెరవేరవలెనన్నదొక భావనకాగా - తనకూ భర్తకూ మధ్య ఎడబాటు కలుగుచున్న దనునది రెండవభావము. ఇట్లామె కొన్ని క్షణము లాలోచించి "నాథా ! మీ సంకల్పము యోగ్యమైనది. నా ఇష్టదైవమైన మిమ్ము నేను సేవింపగోరునట్లే, మీరుకూడ మీ ఆరాధ్య దైవమును సేవింప గోరుచున్నారు. కాని వియోగభీతిచే నా హృదయస్థితి ఎట్లగునో తెలియుట లేదు. మీ సుఖమునందే నాకునూ సుఖము కలుగగలదని భావింపగలుగునట్లు నాకు శక్తిని ప్రసాదింపుడు. మూడవ విషయ మేమనగా ఈ పర్యాయము భగవానుడు రావణ సంహారార్థ మవతరింపనున్నాడు. మీకు పరమభక్తుడైన రావణుడు మిమ్ములను

ప్రసన్నులను చేసుకొనుటకై తన శిరస్సులను సైతము ఖండించుకొని హోమమొనరించినాడు. అట్టి దశలో వాని సంహార కార్యమునకు మీరెట్లు సహకరింపగలరు?" అని ప్రశ్నించెను.

అంత మహాదేవుడు మందస్మితముచేయుచూ - "దేవీ! నీవు ఎంతటి అమాయకురాలవు? ఇందులో మన వియోగ విషయ మేమున్నది? నేనొక రూపములో అవతరించి నా ప్రభువును సేవించుకొనెదను. ఈ రూపములో నీవద్దనే ఉంటూ నీకు ఆ లీలామయుని విచిత్ర లీలలను చూపించెదను. సదవకాశము కల్గినప్పుడల్లా నా స్వామిని చేరి ప్రార్థించుకొనెదను. ఇక నీ మూడవ సందేహమును కూడా నివారించుకొనుము. దశకంఠుడొక రీతిగా నన్నారాధించినసూ ఒకానొక సమయములో నా అంశ నొకదానిని అవహేళన చేసినాడు. నేను ఏకాదశాంశలలో నున్న విషయము నీకు తెలిసినదే. అతడు తన పది తలలనూ ఖండించి నన్ను అర్చించినవేళ నా పదకొండవ అంశ నొకదానిని విడిచిపెట్టెను. నే నదే అంశతోవానికి విరుద్ధముగా యుద్ధము చేసెదను. వాయుదేవునిద్వారా అంజనా గర్భమున అవతరింప నిశ్చయించు కొనినాను. ఇక నీ కెట్టి సందేహమునూ లేదు కదా!" అనిన పరమశివుని ప్రియమధుర వచనములకు సతీదేవి పరమానంద భరితురాలైనది.

## అంజనాదేవి వృత్తాంతము

మహేంద్రుని అమరావతీనగరములో "పుంజికస్థల" అను అప్సర యుండెడిది. ఒకానొక సమయంలో ఆమె వలన జరిగిన అపరాధమువలన నొకమహర్షి ఆమెను వానర యోనియందు జన్మించుమని శపించెను. ఆమె అత్యంత వినయభావమున అనేకరీతుల ప్రార్థింపగా ఆత డనుగ్రహించి ఆమె ఎప్పుడు ఎట్టి

రూపమును ధరింపవలెననుకొనునో అట్టిరూపమును ధరించ వచ్చునని వరము నిచ్చి యుండెను. తత్కారణమున ఆమె మానవిగా కానీ, వానరిగాకానీ యథేచ్ఛగా సంచరించుటకు అవకాశము లభించెను. ఆమెయే అంజనాదేవి. వానర రాజైన కేసరి ఆమెను భార్యగా స్వీకరించెను. సుందరాంగి యైన ఆమె నతడు ఎంతయో అనురాగముతో చూచుకొనుచుండెను.

ఒకనాడు వారిరువురూ మానవరూపములను ధరించి తమ రాజ్యమందలి సుమేరుగిరి శృంగముపై విహరింప సాగిరి. అప్పుడు వాయువు మందమందముగా వీచుచుండెను. ఆ దంపతు లట్లు విహరించుచుండగా వాయుతరంగ మొకటి అంజన చీర చెంగును ఎగురగొట్టెను. తనను ఎవరో స్పృశించుచున్నట్లు అంజనకు అనిపించెను. ఆమె తన వస్త్రమును సరిచేసుకొని నేరుగా నిలిచి గద్దించుచూ, "నా పాతివ్రత్యమును భంగపరచ సాహసించు వారెవరు? నే నిప్పుడే అట్టివానిని శపించి భస్మము చేసివేసెదను" అన్నది. అందుకు జవాబుగా " దేవీ! నేను వాయుదేవుడను. నా స్పర్శ వలన నీ పాతివ్రత్యము భంగము కాలేదు. శక్తిలో, నాతో సమానుడైన సుపుత్రుడు నీకు కలుగగలడు. బలబుద్ధ్యాదులందు వానిని తిరస్కరించగలవారెవరూ ఉండరు. నే నతనిని సర్వదా రక్షించు చుందును. అచిరకాలములో నీకు కలుగబోవు తనయుడు భగవత్సేవకుడై ఆదర్శ మార్గగామియై అచంద్రతారార్కమైన సత్కీర్తిని సముపార్జించగలడు" అను సమీరదేవుని పలుకులు అంజనకు వినిపించెను. తదనంతరము అంజనాకేసరులు స్వస్థానమునకు వెడలి పోయిరి. శంకర భగవానుడు నిజాంశ తో అంజన శ్రవణేంద్రియము గుండా ఆమె గర్భమందు ప్రవేశించెను.

## శ్రీమ దాంజనే యావతరణము

శ్రీమంత్ వైశాఖ బహుళ దశమీ శనివారము నాడు శ్రీ శంకరభగవానుడు అంజనాగర్భము నుండి వానర రూపములో అవతరించెను. (కొందరి మతానుసారము కార్తీక కృష్ణ చతుర్దశి హనుమజ్జన్మతిథిగా ప్రకటించబడెను). అంజనాకేసరుల ఆనందమునకు మేరలేక పోయెను. శుక్లపక్షచంద్రునివలె వర్థిల్లుచు బాలుడు అల్లారు ముద్దుగా పెంచబడు చుండెను. అంజన ఎక్కడికైననూ వెళ్ళుచో బిడ్డను హృదయమునకు హత్తుకొని తీసుకొని వెళ్ళెడిది. కేసరి తన కుమారుని వీపుపై నెక్కించుకొని గంతులు వేయుచూ ప్రియ తనయు డానందించుచుండుటను చూచి తానునూ పరమానంద మొందు చుండెడివాడు.

## బాలాంజనేయుడు సూర్యుని గ్రసింపబోవుట

ఒకనాడు అంజన పిల్లవానిని ఇంటివద్దనేవిడచి పుష్పములకై వెళ్ళియుండెను. బాలుడింటిలో నొంటరిగా నున్నాడు. అతని కపారమైన ఆకలివేసెను. అత డటునిటు చూడసాగెను. కాని అతని కాహారమేమియూ దొరకలేదు. చిట్టచివరి కతని దృష్టి సూర్యునిపై బడెను. అది ప్రాతఃకాల సమయమగుటచే సూర్యబింబమును చూచి అదేదియో ఎర్రని పండని భ్రమించి, తినుటకూ, ఆడు కొనుటకూ కూడ పనికివచ్చునన్న భావనతో సూర్యమండల పర్యంతమూ వెళ్ళవలెనని ప్రయత్నించెను. వాయువు ముందుగనే అతని కెగురునట్టి శక్తి నిచ్చెను. లేనిచో శంకరుని లీలలో ఇదేమంత ఆశ్చర్యకర విషయము కాదని చెప్పవచ్చును.

ఆ బాలు డాకాశములో ఎగురుచుండెను. దేవదానవ యక్షాదు లతనినిజూచి ఆశ్చర్యము చెందుచున్నారు. వాయువు హృదయ

మందుకూడ సందేహము కలిగినది. తన కుమారుడు సూర్యునివైపు పరుగులు తీయుచున్నాడు. మార్తాండుని తీక్షణ కిరణజ్వాలలలో ఆ బాలుడు దగ్ధముకాకూడదను భావముతో పవనుడు మలయ హిమాచలముల నుండి, శీతలత్వమును గైకొని కుమారుని వెనువెంటనే వెళ్ళసాగినాడు. ఆ సమయములో సూర్యుడు దివ్య దృష్టిని ప్రసరింపజేసి అంజనానందనుడు తన సమీపానికి వచ్చుట గమనించి వాయుదేవుని వలననే ఈ బాలుడు జన్మించెననియూ అతని రక్షణార్థము స్వయముగా వాయువు కూడ వచ్చుచున్నాడనియూ గ్రహించెను. వెంటనే తన తమ్ముని కోమల కరస్పర్శతో లాలించుచుండెనా యనునట్లు నిజోష్ణ కిరణములను శీతలము చేసెను. (లేదా, జగత్పితయైన శంకరుల రాకను చూచి స్వాగత మిచ్చుచుండెనా అనునట్లున్నది). ఆ బాలుడు సూర్యరథము నధిరోహించి అతనితో ఆడుకొనసాగెను./

అది గ్రహణదినమగుటచే రాహువు తన సమయమును తెలిసికొని సూర్యగ్రసనార్థము వచ్చెను. సూర్యరథముపై వానర బాలుడొకడు కూర్చొని యుండుట నతడు చూచెను. మొదట రాహువేమియు లెక్కచేయలేదు. మామూలుగానే సూర్యునిపై విరుచుకుపడినాడు. కాని, మన వానరబాలుని కఠోరకరములలో చిక్కుకొని, భయపడిపోయి ఎటులనో తప్పించుకొని పారిపోయెను. అతడు సరాసరి దేవేంద్రుని దగ్గరకు వెళ్ళి "దేవేంద్రా! సూర్య గ్రసనాధికారం తమరు నాకిచ్చియున్నారు. ఇప్పుడీ అధికారమును మరొకనికి కూడ ఇచ్చినారా?" అని ప్రశ్నించుసరికి దేవేంద్రునకు అసలు విషయము తెలియక, రాహువును గద్దించి మరల సూర్యుని వద్దకు పంపెను. రాహువు మరల వచ్చుట చూచు సరికి ఆ వానర బాలునకు తన ఆకలి విషయము జ్ఞాపకమునకు వచ్చెను. దానితో

అతడు రాహువుపై విరుచుకుపడెను. ఆ బాలుని తేజమునకు రాహువు దడదడలాడిపోయెను. తనను రక్షించమని అతడు మహేంద్రుని ప్రార్థింపసాగెను. అంత మహేంద్రు డైరావ తారూఢుడై మహావేగముతో వచ్చెను. ఐరావతమును చూచుచునే ఆ బాలుడు రాహువును విడచి దానిని పట్టుకొనవలెనని పరుగెత్తెను. ఇంద్రుడు భయపడి ఆ బాలునిపై తన వజ్రాయుధమును విసరెను. ఆ దెబ్బకు అతని వామహనువు విరిగిపోవగా అతడు పర్వతముపై పడిపోయి విలవిల లాడసాగెను.

## ఆంజనేయునకు హనుమన్నామము - దేవతల వరములు

అంత వాయుదేవుడు బాలుని లేవనెత్తుకుని గుహలోనికి వెళ్ళిపోయెను. ఇంద్రునిపై తీవ్రక్రోధము గలిగెను. వెనువెంటనే అతడు తన గతిని బంధించెను. వాయుప్రసారము లేకపోవుటతో ప్రపంచమంతటా కల్లోలము బయలుదేరెను. ముల్లోకములలోనూ ఎదియును కదలుట లేదు. అందరి శ్వాస కార్యములునూ బంధింపబడిపోయెను. దేవతలు భయపడిపోయిరి. మహేంద్రుడు పరుగెత్తుకొనుచు బ్రహ్మదేవుని సమీపించి గత విషయములను వివరించెను. అంత విధాత దేవతా ప్రముఖులను వెంటబెట్టుకొని ఆ పర్వత గుహలోనికి వచ్చి, బాలుని స్పర్శించుసరికి, అతడు మహదానందముతో లేచి నిలచెను. దానితో వాయు దేవుడు పరమానంద సంభరితుడాయెను. వెనువెంటనే జగత్త్రయమందు ప్రాణవాయువు సంచారము జరిగెను. బ్రహ్మదేవుడు అమరుల నుద్దేశించి " ఈ బాలుడు సాధారణుడుకాడు. దేవతాకార్యసిద్ధ్యర్థ మితడవతరించినాడు. కనుక దేవత లందరూ ఈతనికి వరముల నీయవలెనని యున్న''దనెను. అంత మహేంద్రుడు ఆనంద పరవశ్యమున - "నా వజ్రమువలన ఇతని హనువు భగ్నమైనది కనుక నేటినుండియు ఇతడు హనుమంతుడని పిలువబడగలడు. నా వజ్రము వలన ఇతని కిం కెన్నడునూ ఏ అపాయమునూ కలుగదు"

అనెను. "నా శతాంశతేజమును ఇతని కిచ్చుచున్నాను. నా శక్తితో ఇతడు తన రూపమును అభీష్టప్రకారము మార్చుకొన గలడు. ఇతనికి శాస్త్రాధ్యయనేచ్ఛ కలుగగనే నేనితనిచే సమస్త శాస్త్రములనూ అధ్యయనము చేయించెదను. ఇతడు మహావాఙ్మియగును" అని సూర్యభగవానుడు పలికెను. అదే విధముగా వరుణ, కుబేర, విశ్వకర్మాది దేవతలందరూ బాలహనుమంతునకు వరములను ప్రసాదించిరి. బ్రహ్మదేవుడు వరములనిచ్చుచూ- "ఈ బాలుడు బ్రహ్మజ్ఞానియై, చిరాయువై, బ్రహ్మాస్త్ర - బ్రహ్మపాశవిముక్తుడై యుండుగాక!" అని ఆశీర్వదించి, వాయుదేవు నుద్దేశించి -"నీ కుమారుడు మహా వీరుడై, స్వేచ్ఛా రూపధారణా సమర్థుడై, మనస్సమానవేగశాలియై, అప్రతిహత గతికలవాడై, అమరకీర్తితో ప్రఖ్యాతి చెందును. రాబోవు రామరావణ సంగ్రామ రంగములో ఇతడు రామసహాయకుడై ఆ మహాత్మునకు అత్యంత ప్రేమపాత్రుడు కాగలడు" అని తెలిపి స్వస్థానమునకు వెళ్లిపోయెను.

ఈ రీతిగా హనుమంతునకు వరముల నిచ్చి దేవతలు తమ తమ నెలవులకు వెళ్ళిపోయిరి. ఈ సమాచారమంతయూ విని అంజనా కేసరులు చెప్పజాలని యానందమును పొందిరి.

## హనుమల్లీలలు - ఋషుల శాపము

హనుమంతుడు బాల్యావస్థలో చాలా అల్లర్లు చేయు చుండెడివాడు. అసలే వానరుడు, అందులో బాలుడు, అదియును గాక దేవతలవలన పొందిన వరబలము తోడునీడై ఉన్నది. ఇవన్నియు అటులుంచగా రుద్రాంశతో ఆవిర్భవించినాడు. ఆయన ఋషుల ఆసనములను తీసుకొనిపోయి చెట్ల కొమ్మలకు వ్రేలాడదీసెడివాడు. వారి కమండలోదకములను పారబోసెడివాడు. వారి అంగ వస్త్రములను చింపి పారవైచెడివాడు. అప్పుడప్పుడు ముద్దుగా వారి తొడలయందు కూర్చొని హఠాత్తుగా వారి గెడ్డములనూ, మీసములనూ పీకి పారిపోవుచుండెడివాడు. బలాత్కారముగా అతనినెవరూ ఆపలేరు

కదా! అతడు పెద్దవాడగుచుండెను. విద్యాభ్యాసవయసు వచ్చినది. కాని అతని బుద్ధి చాపల్యములో మాత్రము మార్పు రాలేదు. అంజనా కేసరులు విచారములో మునిగిపోయినారు. వారు తమకు తోచిన అనేక రీతుల ప్రయత్నించిరి. కాని హనుమంతుడు దారిలోనికి రాలేదు. అప్పుడువారు మహర్షుల నాశ్రయించి - "మహానుభావులారా! మీరు దయజూపవలెను. లేనిచో మా కుమారుడు బాగుపడడు" అనిరి. అంత మహర్షులు దివ్యదృష్ట్యా యోచించి- "ఇతనికి తనబలముపై మహాగర్వమున్నది. స్వశక్తిని మరచిననే కాని ఇతడు దారిలోనికి రాజాలడు"అని నిశ్చయించుకొని, అవకాశమును పురస్కరించుకొని హనుమంతుని శపించుచూ- "నీవు నీ స్వబలమును మరచి పోయెదవుగాక. ఎవరైననూ ఎప్పుడు నీ బలపౌరుషములను గురించి నీ స్మరణకు తెచ్చెదరో, అప్పుడే నీవు నీ బలమును స్మరించుకుని స్వశక్తిని సద్వినియోగము చేసికొనెదవుగాక !" అనుటతో, హనుమంతుడు తన బలమును తాను మరచి పోయెను.

## హనుమద్విద్యాభ్యాసము

విద్యాభ్యాసవయస్సు రాగానే కేసరి తన కుమారునకు ఉచిత సంస్కారము చేయించి వేదాధ్యయనార్థము సూర్యభగవానుని వద్దకు పంపెను. హనుమంతుడక్కడకుపోయి వేదవేదాంగములను అధ్యయనము చేసెను. అతడు వేరే అధ్యయనము చేయవలెనా? సాక్షాత్తూ శివుడే గదా! అయిననూ సంప్రదాయ పరంపరను రక్షించుటకే అయనట్లధ్యయనము చేసి, మాతాపితరుల వద్దకు మరలివచ్చెను. సూర్యుని కరుణవలన తమ కుమారుడు సర్వవిద్యాపారంగతుడగుట చూచి ఆ తల్లిదండ్రులు అమితానంద మందిరి.

## హనుమంతుడయోధ్యలో బాలరాముని దర్శించుట

శ్రీరామచంద్ర భగవానుడు భూలోకంలో అవతరించెను. శంకరుడు రామచంద్రుని బాల్యలీలలను కనులార చూడవలెనని తరచుగ అయోధ్యనగరమునకు వచ్చి అక్కడనేయుండెడివాడు.

ఒకనాడొక జ్యోతిష్కుని రూపము దాల్చి బాలరామ దేవుని హస్తము చూపెసినాడు. మరొకనాడు భిక్షుక రూపముదాల్చి ఆశీర్వదించెడి వాడు. కాలము గడుచు చున్నది. ఒకనాడు బాల రామదేవు ఆడుకొనవలెనని భవనము నుండి బయటకు వచ్చుసరికి కోతుల నాడించువాడొకడు చక్కగ ఆడే కోతిని వెంటబెట్టుకొని-డమరుకము వాయించుచూ రాజభవన ద్వారము దగ్గరకువచ్చెను. ఆ కోతి సామాన్యమైనదికాదు. దాని మనోహర క్రీడను తిలకించుటకు బాలురందరూ గుమిగూడినారు. బాలరాముడు కూడ సోదరులతో కలసి వచ్చెను. తన దేవుని నాకర్షింపవలెనని కపిరూపములో శంకరుడే వేంచేసినాడు. నాట్యము చేయువాడూ, చేయించువాడూ సర్వమూ ఆ శంకరుడే. ఇదంతయూ ఎందులకు ? తన దేవుని తో ఆడవలెననియు, ఆయన మధురలీలలను దర్శింపవలెననియూ, ఆయన నానందింపజేయవలెననియూ వచ్చినాడు.

బాలరాముడా వానరక్రీడను తిలకించి ఆకర్షింపబడినాడు. ఆ సుందర వానర క్రీడను చూచి అందరూ వెడలిపోయినారు. కాని బాలరాముడు మాత్రము కదలలేదు. 'నా కీ కోతి కావలెను' అని పట్టుబట్టినాడు. రాకుమారుడు, అందులో బాలరామచంద్ర ప్రభువు తలచుకొనినచో ఏది జరగదు? ఆ కోతుల నాడించు వానికి ఎంత ధనమైననూసరే ఇచ్చి రాముడు కోరిన వానరమును తీసుకొని రావలసినదిగా దశరథ మహారాజు సేవకుల కాదేశించినాడు. కోతుల వాడు ధన ధాన్యాదుల కొరకు రాలేదు. తనను తాను శ్రీ రామచంద్ర ప్రభు చరణ కమలము లందు సమర్పణము చేసికొనుటకై వచ్చినాడు. అందువలన, తక్షణమే తనకోతిని రామున కప్పగించినాడు. రామచంద్రుడా కోతిని చేతులలోనికి తీసుకొనెను. అంతవరకూ ఆ వానరము తనను తానే ఆడించుకొనుచున్నది. ఇప్పుడు రామచంద్ర ప్రభువే దాని నాడించ సాగినాడు. యుగ యుగములనుండి కలిగిన కోరిక ఆ నాటికి నెరవేరినది. అది

ఆనందాతిరేకముతో ఆడసాగినది. ప్రజలందరూ ఆ దివ్యవానర నాట్యమును చూచి ముగ్ధులైపోయినారు. అదే సమయములో ఆ కోతులవాడు అదృశ్యమైపోయినాడు. ఆ కోతులవాడు ఈ కోతిలోనే లీనమైనాడో లేక పని పూర్తియగుటతో నిజనివాసమైన కైలాసమునకే మరలి పోయినాడో తెలియదు./

ఆ రూపము లోనే హనుమంతు డక్కడ చాలా కాలము రామచంద్రుని సేవించుకొనుచూ ఉండిపోయెను. అంతట ఒకనాడు విశ్వామిత్ర మహర్షి తన యాగరక్షణార్థమై రామ లక్ష్మణులను గొనిపోవ వచ్చినప్పుడు భగవానుడు హనుమంతుని చేరబిలిచి - " హనుమా! నీవు నా అంతరంగ సఖుడవు. నీకు తెలియని లీలలు నాలో ఏమియూ లేవు. భవిష్యత్తులో నేను రావణ సంహారము చేసెదను. తత్సమయములో నాకు వానర సహకారము కావలసియున్నది. ఖర, దూషణ, త్రిశిర,శూర్పణఖాదులు దండకారణ్యములో ఉంటున్నారు. మారీచ సుబాహు, తాటకాదులు మనకు సమీపమందే నివసిస్తూ ఉన్నారు. వారి మాయాజాలములు సర్వత్రా వ్యాపించి యున్నవి. నీవు శబరిని కలుసుకొని ఋష్యమూక పర్వతము చేరుకొని సుగ్రీవునితో మైత్రిని వర్థిల్లచేసుకొనుము. నేను మార్గము నిష్కంటకము చేసికొనుచూ క్రమముగా అక్కడకు వచ్చెదను. అప్పుడు నీవు నాకూ సుగ్రీవునకూ మైత్రిని ఏర్పాటు చేయుము. అనంతరం నేను రావణు నంతమొందించి అవతార కార్యమును నెరవేర్చెదను" అనెను.

తన ప్రభువును విడనాడి వెళ్ళవలెనని ఏంతమాత్రమూ లేకపోయిననూ, హనుమంతుడు, భగవదాజ్ఞ శిరోధార్యము చేసుకుని, ఆ స్వామిస్మరణము చేసుకొనుచూ ఋష్యమూక పర్వతము చేరుకొనెను.

# కిష్కింధాకాండము

## శ్రీరామ సుగ్రీవ సమాగమము

ఆ కాలములో వాలికి భయపడి అతని సోదరుడగు సుగ్రీవుడు తనమంత్రులతో ఋష్యమూకపర్వతముపై నివాస మేర్పరచుకొనెను. హనుమంతుడు సుగ్రీవసఖుడై మెలగుచుండెను. వాలిచే పంపబడిన వారెవరైననూవచ్చి తనపై దండెత్తెదరేమోనన్న భయముతో సుగ్రీవుడు మెలగుచుండెను (శాపకారణముగా వాలి అక్కడకు స్వయముగా రాజాలడు). ఒకనాడు సుగ్రీవుడు ప్రియసఖుడగు హనుమంతుని తోనూ, మంత్రులతోనూ కూర్చొని రాజకీయచర్చలు కొనసాగించు చుండెను. అప్పు డకస్మాత్తుగా అతని దృష్టి పంపాసరోవరము వైపునకు పోయినది. అక్కడ శస్త్రపాణులైన వ్యక్తులిద్దరు నిలచియుండుట నతడు చూచినాడు. వారి ఉద్దేశ్యము సువ్యక్త మగుటలేదు. కాని, వా రెవరినో అన్వేషించు చున్నట్లు మాత్రమున్నది. వారి వీరోచిత ప్రవర్తనా, వారి శస్త్రాస్త్రములూ, వారి వల్కలవస్త్రధారణా, జటలూ చూడ సుగ్రీవునకు సందేహము కలిగెను. అతడు హనుమంతు నుద్దేశించి - 'హనుమా ఈ వీరపురుషు లిర్వురూ ఎవరో తెలిసికొనిరమ్ము. శత్రు పక్షీయులైనచో ఇచ్చట నుండి పారిపోవలెను. ఉదాసీనులై సహకారాభిలాషతో నున్నచో వారిమైత్రిచేసికొని పరస్పరేష్టసిద్ధులను సాధింప వలెను. నీవు బ్రహ్మచారి వేషములో పోయి వారి జాడలు తెలిసికొనిరమ్ము. వివరములు తెలియగనే సంజ్ఞ చేయు' మనగా హనుమంతుడు సుగ్రీవాదేశము శిరోధార్యముగా అట్లే చేసెను.

బ్రహ్మచారి వేషమును ధరించి హనుమంతుడు వారి సమీపమునకు వెళ్ళెను. శిష్టాచార వ్యవహారము పూర్తియైన తరువాత అతడు వారిద్దరినీ ప్రశంసించుచూ వారి పరిచయమును గురించి

ప్రశ్నించుచూ "మహాత్ములారా! మీ శరీర సౌష్టవ శస్త్రాదులనుచూడ మీరు వీరపురుషులుగా గోచరిస్తున్నారు. మీ కమలచరణములు మీరు రాజభవన వాసులని తెలియబర్చు చున్నవి. గతమం దెన్నడూ గిరికాననములలో నివసింపలేదని సువ్యక్తమగుచున్నది. మీ వేషములను తిలకించగా ఋషిపుత్రులుగా గోచరిస్తున్నారు. కాని నిశ్చయాత్మకముగా ఏమియు చెప్పజాలకున్నాను. మీ వదన మండలములనుండి బహిర్గతమయ్యే తేజమునవలోకింపమీరు సామాన్యులు కారనియూ, అలౌకికులనియూ సుస్పష్టముగా తెలియు చున్నది. మీరు హరిహర హిరణ్యగర్భులలో ఎవరు? నా మనస్సులో మీరు నరనారాయణులేమోనన్న శంక కలుగుచున్నది. మీలో అనిర్వచనీయ మహాకర్షణ గోచరించుచున్నది. భవదీయ సౌందర్య మాధుర్యములతో నా చిత్తము ముగ్ధమై పోవుచున్నది. మీరు నా కత్యంత మమతాస్పదులుగా గోచరమగుచున్నారు. గతమందు మీతో నున్నట్లు స్ఫురణకు వచ్చుచున్నది. దయచేసి నా సందేహములను నివారించెదరు గాక!" అనెను.

హనుమంతుని పలుకులు వినుచున్నంతసేపు రామచంద్ర భగవానుడు మందస్మితముచేయుచునే యుండెను. అనంతరము అతడు లక్ష్మణుని చూచుచూ "సోదరా! ఈ విప్రుడు మహా బుద్ధిశాలి. ఇతని వాగ్ధోరణి నవలోకింపుచుండ ఇతడు సాంగోపాంగముగా వేదాధ్యయనము చేసినట్లున్నది. ఇతని సంభాషణ సంస్కృత బద్ధముగానున్నది. ఇతని ఆకృతిలో దూషితభావ మీషణ్మాత్రమును గోచరించుటలేదు. ఇతడు ఏ ప్రభువునకో మంత్రికాగల యోగ్యుడు. ఇతని ఉచ్చారణాశైలి, బుద్ధిచాతుర్యము రెండునూ గంభీర భావోత్పాదకములుగా నున్నవి" అనుచూ సంజ్ఞచేయగా లక్ష్మణు డందుకొని "బ్రాహ్మణదేవా! మేము అయోధ్యాపతియైన దశరథ

చక్రవర్తి తనయులము. పితృాదేశానుసారము పదునాల్గు సంవత్సరము లరణ్యవాసము చేయవచ్చితిమి. ఇక్కడ దురాత్ముడైన రాక్షసు డొకడు మా వదినగారగు జానకీ దేవి నపహరించి నాడు. ఆమె నన్వేషించుచూ మేము బయలుదేరితిమి'' అనెను.

లక్ష్మణుని వాక్యములు పూర్తికాకముందే హనుమంతుని రూపము మారిపోయెను. వానర రూపములో అతడు భగవచ్చరణములపై పడిపోయెను. అతడు తన మదిలో 'నే నన్యరూపము ధరించి వచ్చుట వలననే శ్రీరామచంద్రుడు నాతో మాటైననూ ఆడలేదు. నేను నా స్వామిని గుర్తింపక పోవుటవలననే ఆయన నన్ను గుర్తింపలేదు. నేను నా స్వామిని పరిచయమడిగితిని. వారు నా పరిచయమడిగినారు. ఇదంతయు నా కూటనీతిఫలము. నే నపరాధిని' అనుకొనుచూ కనులనుండి అశ్రువులు ప్రవహింప భగవచ్చరణములపై బడి వేడుకొనసాగెను. భగవానుడతనిని లేవదీసి ఆలింగనము చేసికొనెను.

"శ్రీరామచంద్ర ప్రభూ! మా సుగ్రీవరాజు ఆపదలో చిక్కుకొని యున్నాడు. అతనికి సహకరింపగలవారు మీరు తప్ప మరెవ్వరూ లేరు. ఈ ఆపదయం దతని నాదుకొని ధైర్యముచెప్పి అతని సేవలు స్వీకరించండి'' అనుచూ హనుమంతుడు ఆనంద మగ్నుడై రామలక్ష్మణులను తన భుజస్కంధములపై ఆసీనులనొనర్చుకొని సుగ్రీవుని దగ్గరకు తీసుకొని వెళ్ళెను.

రామ సుగ్రీవులకు మైత్రి ఏర్పడినది. అగ్నిసాక్షిగా వారు సఖ్యమును స్థాపించుకొనినారు. వాలి మరణించెను. సుగ్రీవుడు వానరులకు రాజాయెను. నాల్గునెలలవరకూ రామలక్ష్మణులు ప్రవర్షణ గిరిమీదనే నివసింపసాగిరి. సుగ్రీవుడు భోగలాలసమగ్నుడై

రామకార్యమును విస్మరించెను. కాని, హనుమంతు డెట్లు మరువ గలడు? అత డనేక పర్యాయములు సుగ్రీవునకు నచ్చచెప్ప ప్రయత్నించెను. కాని, సుగ్రీవుడు పెడచెవిని బెట్టెను. అతడు స్వకార్యమగ్నుడై యుండెను. సుగ్రీవుడు తమ నుపేక్షించుట చూచి లక్ష్మణు డత్యంత కుపితుడైపోయెను. తార అతనికి నచ్చచెప్పు చుండగనే హనుమదాహ్వానితమైన అపార వానర భల్లూక సేనవచ్చింది. ఆ ప్రయత్నమంతయూ చూచి లక్ష్మణుడు సుగ్రీవుని యందు ప్రసన్న చిత్తు డాయెను. అంత సుగ్రీవుడు రాముని పట్ల తన పొరబాటును క్షమించమని కోరెను.

## సీతాన్వేషణము

రాముని సమక్షమందతడు దేశదేశాంతరములను వర్ణించి చెప్పుచు, వానరులను సీతాన్వేషణకు పంపసాగెను. సీతను రావణు డపహరించెనను విషయము మాత్రమే తెలిసినది. కాని వానరులను దశదిశలకూ పంపుటలో గల అభిప్రాయము వారు - సీతను ఎచ్చట నున్నదియు తెలిసికొనుట జరుగు ననునదియే. సుగ్రీవుడు వానరులను శాసించుచూ - "నెలలోగా నిర్దిష్టస్థానముల నన్వేషించి మరలని వారు కఠిన శిక్షలకు పాత్రులగుదురు జాగ్రత్త!" అనెను. అందరూ నియమితస్థానముల దిశలుగా బయలుదేరిరి.

## ఆంజనేయ ప్రశంస

దక్షిణ దిశాన్వేషణా కార్యము మహత్త్వపూర్ణమైనదగుటచే సుగ్రీవుడు ప్రముఖ వానరవీరులగు జాంబవంత, హనుమంత, అంగద, నల, నీలాదులను పిలచెను. వారు రాగానే హనుమంతుని తన దగ్గరగా కూర్చుండబెట్టుకొని-"హనుమా! జలస్థలాకాశముల యందు నీ గతి నిరాటంకమైనది. స్వర్గలోకమందుకూడా నీవు

సునాయాసముగా సంచరించగలవు. గతి, వేగ, తేజస్ఫూర్తుల యందు నీవు నీ తండ్రియైన వాయుదేవునితో సమానమైనవాడవు. నీకు తెలియని దేమియూ లేదు. ఇక నీతో ఏమి చెప్పవలయును? కేవలము ప్రదేశములను సందర్శించి మరలి రావడముకాదు. నీవు సీతజాడ తెలిసికొని రాగలవని నాకు పూర్ణ విశ్వాసమున్నది" అనెను.

సుగ్రీవ వచనములు విని శ్రీ రామచంద్రుడు హనుమంతుని పిలిచి "హనుమా! నీవు నా కార్యమును అవశ్యము నెరవేర్చగలవు. ఇదిగో నా అంగుళీయకము. దీనిని తీసుకొని వెళ్ళుము. దీనిని చూచి రామదూతవని సీత గుర్తించగలదు!" అని పలికి, సీతతో చెప్పవలసిన సందేశ వాక్యములుకూడ చెప్పెను. అంత హనుమదాదులు రామ సుగ్రీవులకు నమస్కరించి బయలుదేరిరి.

## స్వయంప్రభా వృత్తాంతము

హనుమంత, జాంబవంత, అంగదాదులు - అన్వేషించి అన్వేషించి అలసిపోయినారు. క్షుత్పిపాసలతో వ్యాకులురై పోయినారు. జలములు ఎక్కడున్నదీ వారికి తెలియుట లేదు. చాల రోజులనుండి ఫలములు కూడ లభించుటలేదు. బాధ్య తంతయు హనుమంతునిపై బడెను. హనుమంతుడు ఒక భయంకర పర్వత శిఖరముమీదకు ఎక్కి చూడగా సమీపమునందే పచ్చదనము తోచినది. సుందరమైన విహంగములు తమ రెక్కలతో నీళ్ళు జల్లుకొనుచూ వచ్చుట కనిపించినది. సమీపము నందే ఉద్యానవన జలాశయము లుండవచ్చునని సామీరికి అనుమానము కలిగినది. వెంటనే అందరినీ వెంటబెట్టుకొని వెళ్ళి చూడగా ఒక గుహనుండి ఈ పక్షులన్నియు బయటకు వచ్చుచున్న విషయము తెలిసినది. ఒకరి చేతులు వేరొకరుపట్టుకొని రామనామమును స్మరించు కొనుచు గుహలో ప్రవేశించిరి. ఆ సుందర రమణీయ గుహాంతర్భాగంలో యున్న సెలయేటి జలములు అమృతమయములు. సువర్ణ సదృశ

వృక్షములు, వాటియందు స్వాదిష్టమైన ఫలములూ యున్నవి. అక్కడ నివసించుచున్న తపస్విని యగు స్వయంప్రభ అనుమతిపై వారందరూ ఆ ఫలములను తిని ఆ జలములను త్రావి స్వస్థ చిత్తులైనారు.

ఆ తపస్విని ప్రశ్నించగా హనుమంతుడు తమ యావద్వృత్తాంతమునూ తెలిపి తమను ఎంత త్వరగా బయటకు పంపితే అంత మంచిదని చెప్పినాడు. అందుకు సమాధానముగా స్వయంప్రభ "సోదరా! ఇక్కడకు వచ్చినవారెవరూ ఇంతవరకూ సజీవముగా మరలలేదు. ఇది నేను నిర్విఘ్నముగా తపస్సు చేసుకొనుస్థానము. ఇక్కడ నుండి ప్రజలు రాకపోకలు సాగించినచో తపస్సుకు విఘ్నము కలుగును. కాని శ్రీరామచంద్రుని దివ్యామృత పవిత్రగాథను వినిపించినావు కనుక, మిమ్ముల నందరనూ నా తపోబలముతో బైటకి పంపుచున్నాను. నేను కూడ రామదర్శనార్థము ప్రవర్షణగిరి చేరవలసి యున్నది. సరే! మీ రందరూ మీ కనులు మూసికొనుడు" అన్నది. అందరూ కనులు మూసికొన్నారు. క్షణకాలములోనే వారందరూ సాగరతీరములోని ఒక మహోన్నత పర్వతముమీద నిలిచియున్నారు. అంత స్వయంప్రభ హనుమంతుని అనుమతిగైకొని శ్రీరామదర్శనార్థము వెళ్ళిపోయినది.

## ఆధ్యాత్మ రామాయణాంతర్గత సూక్తులు

సర్వదా పర ధనమును అపహరించుచు, పర నారీ సాంగత్యముతో వసించుచు, దొంగబ్రతుకు బ్రతుకుచూ, భూసురులను హత్య చేయుచు, పరమపూజనీయులగు తల్లిదండ్రులను కూడా హింసించి - యోగులకూ మహాత్ములకూ అపకారములు చేయుచు, ఇంకనూ వర్ణనాతీత పాపకార్యము లొనర్చి మహా భ్రష్టుడైనవాడు కూడ శ్రీరామ హృదయమును పఠించుచుండెనేని - యోగీశ్వరులు కూడ పొందజాలని, దేవతానీక పూజమాన మైన, అభిలషితమైన మోక్షమును ఈ జన్మమునందే పొందును.

# సుందరకాండము

## అంగదవిషాదయోగము

"సోదరా! ఇప్పటికి నెల గతించినది. అయిననూ మన మీక్షణమువరకూ జానకీదేవి సమాచారము తెలిసికొనలేదు సరికదా, వెళ్ళవలసిన ప్రదేశములకు వెళ్ళనే లేకపోయినాము, విఫలసాధకులమై మరలినచో సుగ్రీవుడు నన్ను అవశ్యము హతమార్చగలడు. గనుక, నేనిక్కడనే యుండి తపమాచరించు కొందును. మీరు కిష్కింధకు మరలిపొం"డని అంగదుడు అతి దీనముగా పలికెను.

"యువరాజా! ఈ సమయములో అధైర్యము చెందెదవేల? సుగ్రీవచక్రవర్తి నీ యం దమితానురాగముతో చరించుచున్నాడు. మీరందరూ త్రికరణశుద్ధ్యా రామకార్యమందు దత్తచిత్తులై యున్నారు. గుహలోనికి వెళ్ళుట వలననే మన కాలస్యమైనది. దీనికాయన అవశ్యము క్షమించగలడు. నిన్ను తప్పక రాజును చేయును. భయపడ నవసరములేదు. రామచంద్రభగవాను డపార దయాసముద్రుడు. ఆయన సర్వదా నిన్ను సంరక్షించుచుండును. మనము యథాశక్తి రామ, సుగ్రీవుల ఆదేశములను పాలించెదము గాక! ఒకవేళ సుగ్రీవుని యందలి ద్వేషముతో అతడు రాజు యగుట నీ కిష్టముకానిచో ఇక్కడ మాత్రము నీవు సురక్షితముగా ఉండగల ననుకొనకుము. రామ కార్యమును నెరవేర్చక నీవు తప్పించుకొని తిరగదలచినచో నీ వెక్కడున్ననూ లక్ష్మణుని నిశితశరపరంపరలు నిన్ను సజీవముగా విడచిపెట్టవు. వారి కార్యమును నెరవేర్చక బ్రతికి యుండుటకంటె వారి సమీపమునకు పోవుటయే మంచిది. వారి ఇష్టానుసారమే జరగనిచ్చుట శ్రేయస్కరము" అని హనుమంతుడు పలుకగా అంగదుడు జీవితాశను వదులుకొనెను. కాని అతడు సుగ్రీవునొద్దకు

మరలిపోవుటకన్న అక్కడ అనశన వ్రతముతో ప్రాణములను త్యజింపవలెనని నిశ్చయించుకొనెను. అతనితో బాటుగనే అందరునూ నిరాహారదీక్ష నారంభించి-రామనామస్మరణ జరుపసాగిరి.

## సంపాతి సలహా

అదే సమయంలో వారికి సంపాతి (జటాయుసోదరుడు) దర్శనమాయెను. ఆతడు సీతను రావణుడు సముద్రమధ్య మందున్న లంకకు తీసుకొనిపోయినా డని చెప్పెను. వానర భల్లూకములన్నియూ సాగరతీరములో సమావేశమాయెను. "సముద్రము నుల్లంఘింపగల వారెవరు?" అన్న విషయమై చర్చ ప్రారంభమైనది. స్ఫూర్తివంతమైన అంగదుని సంభాషణ నాలకించి అందరు తమ తమ శక్తులను గురించి వేర్వేరుగా వ్యక్తీకరించి సముద్రోల్లంఘనమందు తమ అసమర్థతను ప్రకటించిరి. అంగదుడు - 'నేను దాటగలను. కాని, మరల వచ్చుటలో నాకు సందేహమున్నది' అనెను. జాంబవంతు డతనిని యువరాజుగా గౌరవించి, అతడు వెళ్లుటకు సమ్మతింపలేదు. వార్ధక్యము కారణముగా తన అసమర్థతను గూడ వ్యక్తీకరించెను. అంతవరకూ హనుమంతుడు మౌనముగా ఒక మూలగా కూర్చొని, అందరి సంభాషణలూ వినుచుండెను. అంగదుడు నిరాశచెందెను. జాంబవంతుడు అంగదుని సంబోధించి "యువరాజా! నిరాశ చెందనవసరములేదు. సముద్రోల్లంఘనకు అవసరమైనది కేవలము బలమేకాదు. అపారమైన బుద్ధిబలము కూడా కావలసియున్నది. ఈ కార్యనిర్వహణకు స్వయముగా శంకర భగవానుడు అవతరించి యున్నాడు. రాక్షస సంహారము అవశ్యమూ భావ్యమైనది" అని, హనుమంతునివైపు చూచి 'హనుమంతా! నీవు నిశ్శబ్దముగా ఎట్లు కూర్చొనగలిగితివి? నీవు జన్మించినది రామకార్యార్థమే గదా?

వాయు నందనా! నీవు నీ తండ్రి వలె క్షణ కాలములో సముద్రోల్లంఘనము చేయగలవు. నీ బుద్ధి అప్రతిమానమైనది. నీవు వివేకజ్ఞాన నిధానుడవు. ఇంత బలమును నీలో దాచుకొని ఎట్లు ఊరక కూర్చొనగలిగినావు?' అనెను. జాంబవంతుడు హనుమంతుని జన్మ, అతనికి దేవతా వరదానము, ఋషిశాపగాథలను వినిపించి - నిజబల స్మృతిని తీసుకొనివచ్చి "తలచుకొనినచో నీవేమైననూ చేయగలవు" అనెను.

## సాగరలంఘనమునకు సామీరి సంసిద్ధుడగుట

హనుమంతుడు నిరంతరము రామనామస్మరణమందే తన్మయుడై ఉంటూండెను. అతనికి తన పరాక్రమ స్మృతి లేనేలేదు. జాంబవంతుని పలుకులు వినుసరికి అతనికి తనయం దపారమైన శక్తి యున్నదనియు, భగవానుని శక్తి అంతయూ తనదేననియూ అనిపించెను. దానితో అతని శరీరము వృద్ధిచెంది సుమేరుగిరి సదృశమైనది. అతడు గర్జించినాడు - "ఈ సముద్రమన నేపాటిది! భగవదనుగ్రహమువలన నేను ఇట్టి అసంఖ్యాక సాగరముల నుల్లంఘించి వేసెదను. లంకయందు నాకు జానకీమాత కనిపించనిచో స్వర్గమాదిగా బ్రహ్మలోకము వరకూ అన్వేషించెదను. లంకా సమేతముగా త్రికూటాద్రిని ఎత్తుకొని వచ్చెదను. రావణుని హతమార్చి వేసెదను. భగవత్కార్యమును సాధించు నా మార్గమునకు ఆటంకము కలుగ జేయు గల శక్తి ఏదియును లేదు" అన్న హనుమంతుని గర్జనలతో కూడిన గంభీర వచనములను విన్న వానరసేన ఏకగ్రీవముగా హర్ష నాదములు చేసినది. "హనుమంతా! నీవు మహా వీర శూర బలపరాక్రమశాలివి. నీ వేమైననూ చేయగలవు. నీవు సీతామాతను చూచి రావలెను. రామచంద్ర ప్రభువుతో మన

మందరమూ లంకకుచేరి రాక్షస సంహారము చేయుదము. రామునికి సిద్ధికలుగును. మనమందరము ఆనందోత్సవము చేసికొందము" అన్న జాంబవంతుని పలుకులు విని హనుమంతుడు లేచి ఒక మహోన్నత పర్వత శిఖరము నధిరోహించెను. అతని చరణ ఘాతములతో పర్వత శృంగములు విరిగి పడిపోసాగినవి. అతని వాలసంచాల వేగమునకు మహావృక్షములు ఆకాశములో ఎగురసాగినవి! అందులో అనేక పుష్పములు - హనుమంతుని పూజించుచున్నవా? - అనున ట్లతనిపై పడసాగినవి. దేవతలు జయజయధ్వానములు చేసిరి. మహర్షులు శాంతిపాఠములు పఠింపసాగిరి. వాయు దేవుడు సహకరింపగా వీరహనుమంతుడు సముద్రోల్లంఘనమునకై ఎగిరెను. భగవానుని స్మరించుకొనుచూ ఆతడు వానరుల నందరినీ ఓదార్చెను. " నా మనస్సు మహోత్సాహముతో, మహాహర్షముతో భగవానుని అపార దయను అనుభవించుచున్నది. కార్యసాధన చేసుకొని నేను శీఘ్రమే మరలివచ్చెదను. మీ రెంత మాత్రము భయపడనవసరములేదు" అనుచూ పునః అతడు భగవన్నామమును స్మరించు కొనుచు పయనమాయెను. మేఘజాల మతని కఠోర శరీర స్పర్శచే చెల్లాచెదురై అతని దేహముపై శీతల జలబిందువులను వర్షింపజేయసాగినది. అన్య దృష్టి లేకుండా మారుతాత్మజుడు అంబర మార్గములో పురోగమించు చుండెను.

## సముద్రోల్లంఘనము
## మహాభీమైనాకుల ఆతిథ్యము

"శ్రీరామచంద్రుని పూర్వజులే నాకీ స్వరూపమును ప్రసాదించి నారు. కాని, నేటివరకూ నేను వారి కేవిధమైన ప్రత్యుప కారమునూ చేయలేకపోతిని. సీతాపహరణమందు సముద్రమునకు గూడ

సంబంధము గలదని రామచంద్రులు భావింపరాదు. ఏమన, ఒకవిధముగా రావణుడు నాయందే వసించుచున్నాడు. అతనికోటకు నేనే కందకమునై యున్నాను. కనుక, నేను రామదూతకు స్వాగతమిచ్చి అతని విశ్రాంతికై ఏదేని ఉపాయ మాలోచింపగలిగినచో సురక్షితుడనై, కృతజ్ఞుడనై యుండగలను" అని తలచి, సముద్రుడు మైనాకుని పిలిచి - "మైనాకా! రామదూతకు స్వాగతము చెప్పుము" అనెను. అంత మైనాకుడు సువిశాల శైలరూపమును ధరించి సముద్రోపరి భాగమునకు వచ్చెను. ఇదేదియో విఘ్నమని భావించి, హనుమంతుడు తన పాదఘాతముతో వానిని పాతాళమునకు అణగ ద్రొక్క వలెనని తీవ్ర గతితో సాగు చుండెను. మైనాకుడు మానవస్వరూపమును ధరించి, శృంగముమీద నిలచి, వినయముగా "హనుమంతా! నీవు నాకు మహోపకారమొనర్చిన వాయుదేవుని పుత్రుడవు. మహేంద్రుడు తన వజ్రాయుధముతో పర్వతముల రెక్కలు ఖండించువేళ నీ జనకుని సహకారముతో నేనీ సముద్రములో దాగగలిగినాను. ప్రస్తుతము నేను నీకు విశ్రాంతిని కలుగజేయ గోరుచున్నాను. శ్రమను తొలగించుకొని పురోగమించుము. రామకార్యము సమస్త జగత్కళ్యాణకరమేకదా! రామదూతకు సహకరించుట యావత్ ప్రపంచమునకూ సహకరించుటయే. నా ప్రార్థనను మన్నించెదవని ఆశించుచున్నాను" అనెను.

అది విని హనుమంతుడా మైనాకుని గౌరవాదరములతో స్పృశించి "మైనాకా! నీవు నాపై మహత్స్నేహమును చూపుచున్నావు. నీవు తండ్రివలె నాకు వందనీయుడవు. నేను నీ ఆజ్ఞను పాలింప వలెను. కాని, నే నిప్పుడు రామకార్యార్థినై వెళ్లుచున్నాను. నా హృదయము ఆ మహాకార్యమందాక్రాంతముగా నున్నది. విశ్రాంతికై నే నీ దేహమును ఇక్కడ ఆపినచో నా మనస్సు, శరీరము నిక్కడనే

పెడచి లంకకు పోగలదు. ఇప్పుడు నేనొక క్షణముకూడ నిలువ జాలను. నన్ను క్షమింపుము" అనుచూ అత్యంత వేగముతో పురోగమించెను.

## సురసా మాత శుభదీవెనలు

హనుమంతునియందు దేహబల మపారముగానున్న విషయమెరిగిన దేవతలు, అతని బుద్ధిబలమును కూడ పరీక్షింపవలసినదిగా దక్షపుత్రి, కశ్యపపత్ని, నాగమాతా యగు సురసను పంపిరి. ఆమెవచ్చి హనుమంతుని మార్గమునకు అడ్డుగా నిలచి " దైవకృపవలన నేడు నా కాహారము లభించినది. నేను తనివితీరా భుజించెదను" అని పలుక సాగినది. "నేను రామకార్యార్థినై వెళ్లుచున్నాను, ఆ కార్యము పూర్తిచేసుకొనివచ్చి నీ కాహారమయ్యెదను. నేను మృత్యువునకు భయపడను" అని హనుమంతుడు ఎంతగా చెప్పినను సురస వినలేదు. ఆమె అతనిని మ్రింగివేయ నోరు తెరచినది. ఆమె తెరచినదానికి రెట్టింపుగా హనుమంతుడు తన శరీరమును పెంచెను. ఆమె నూరుయోజనాల నోరు పెంచుసరికి, అతడు సూక్ష్మదేహమును ధరించి ఆమె నోటదూరి బయటకు వచ్చెను. హనుమంతుని బుద్ధి చాతుర్యమునకు సురస ప్రసన్నయై అతని కార్యము శీఘ్రమే సఫలము కాగలదని ఆశీర్వదించి అంతర్ధానమై పోయినది.

## శ్రీరామదూత సింహికను సంహరించుట

రాహువు తల్లి సింహిక. ఆమె సముద్రమందే నివసించుచున్నది. సముద్రముపై నెగురు జీవుల ఛాయ సముద్రముపై బడగానే, ఆ ఛాయనే గ్రహించి, ఉపరిజీవాలను క్రిందకు లాగి సంహరించు చుండును. ఈ రీతిగా అసంఖ్యాకులు హతమై పోయినారు. హనుమంతుని విషయములో కూడ ఆమె అదేపని ప్రారంభించినది. తనగతి కాటంకము కలుగుటతో హనుమంతుడు

క్రిందుగా చూచి ఆ రాక్షసిని గుర్తించెను. ఆమె హనుమంతుని పరాక్రమము ముందా నిలువ గలుగునది? ఒకే ఒక గ్రుద్దుతో అత డామెను యమ సదనమునకు పంపివేసెను. అంత ఆ మహా పరాక్రమశాలి నిర్విఘ్నముగా సాగరతీరము చేరుకొనెను.

## హనుమంతుని ఆలోచనలు

రమణీయమైన వనము, అందు పచ్చటి చెట్లు, సుగంధ పుష్పములు, పక్షుల కిలకిలారవములు, తుమ్మెదల ఝుంకారములు - మొదలగు వాటితో నచ్చటి ప్రకృతి యంతయు మనోహరముగా, చైతన్యవంతముగా నున్నది. కాని, హనుమంతుడట్లు చూడనేలేదు. ఒకేఒక్కగంతువేసి ఒక పర్వత శిఖరమునెక్కి కూర్చుండెను. "ఇది శిబిరముగా ఏర్పరచుకొనుటకు యోగ్యముగా నున్నది. మధురజలము లున్నవి. విశేష మేమన, ఇచ్చట కూర్చొని చూచినచో లంక అంతయూ కనిపించును" అని భావించి, నిశ్చయించుకొని, అత డక్కడనుండియే లంక యందలి అనేక విషయముల నర్థము చేసికొనెను. "దుర్గమమైన లంక విషయములు తెలిసికొని దాని ప్రత్యేక విధానమును వివరముగా అవగాహన చేసుకొనవలెను. ఇది సీతాన్వేషణమునం దత్యంతావశ్యక మైనది" అని యనుకొనెను.

## లంకిణీ సంహారము

అతివిశాలమైన శరీరముతో అతడు లంకచేరి అక్కడి ప్రత్యేక విషయముల నేకాగ్రతతో అర్థముచేసికొనుట అసంభవము కనుక, అణిమాసిద్ధిని ప్రయోగించెనా? అనునట్లు సూక్ష్మరూపమును ధరించి, లంకానగర ప్రముఖద్వారముచేరెను. లంకానగరాధిష్ఠాత్రీ దేవి లంకిణి సంధ్యా సమయము లో రహస్యముగా ప్రవేశించు చున్న

ఆంజనేయున్ని చూచినది. ఆమెకు సందేహము కలిగినది. ఆమె హనుమంతుని సమీపించి, గద్దించి - "నీవు దొంగతనము చేయగోరు చున్నావా?" అని ప్రశ్నించినది. దానితో అతడు క్రోధావేశమున ఆమెను పిడికిలితో ఒక గ్రుద్దుగుద్దెను. ఆమె రక్తము గ్రక్కుచూ నేలపడి కొరల స్థిమితముచెంది "వెళ్లుము. నేను నిన్ను గుర్తించితిని. వానరాఘాతముచే నీ కిట్టి దశ కలుగువేళ రావణుని కంతము సమీపించినదని తెలిసికొనుమని గతమందే నాకు బ్రహ్మదేవుడు చెప్పియున్నాడు" అన్నది - లంకిణి.

## హనుమంతుని సీతాన్వేషణము

అంత హనుమంతుడు లంక లోపల ప్రవేశించినాడు. లంకజొచ్చి రాక్షసుల ఆహార, విహార, శయనాదులను చూచినాడు. వారి శస్త్రాగార మంత్రాంగ గృహములను పరిశీలించినాడు. సీతాన్వేషణకై రావణాంతఃపురములను కూడ నన్వేషించినాడు. మండోదర్యాదులను చూచినాడు. కాని సీతామాతమాత్ర మాతనికి కానరాలేదు. అంత నాతడు చింతాక్రాంతు డాయెను. చెప్పజాలని బాధ ననుభవించినాడు, "నేను ధర్మోల్లంఘనము చేయలేదు కదా! పరస్త్రీలను చూచుట అధర్మము. నేనింతవరకూ ఎట్టి పాపమాచరించ లేదు. నేడు నావలన మహాపరాధము జరిగినది" అనుకొనుచూ అతడు విచారములో మునిగిపోయెను. ఉత్తర క్షణమం దతని మనస్సులో మరొక భావ ముదయించినది. తత్సమయములో భగవత్స్మరణవలన అతని హృదయము పరిశుద్ధమైనది. అతడొక నిశ్చయమునకు వచ్చెను. ఇంద్రియముల శుభాశుభ ప్రవృత్తికి మనసే కారణము. ఆవశ్యకత ననుసరించి నేను చూచినాను. నా మనస్సు సువ్యవస్థితమైనది. నేను జానకీదేవిని నారీ సమాజమందు కాక మరెందు చూడగలను? నేను విశుద్ధాంతఃకరణతోడనే చూచితిని. స్త్రీలను పురుష సమూహమం

దవలోకింప జాలముకదా! కనుక ఇందు నా దోషమేమియులేదు" అని దృఢమనస్కుడై, హనుమంతుడు ఇతరేతర స్థానములందు కూడ అన్వేషణ సాగించెను. అట్లు పురోగమించగా అతని కొక చిన్న కుటీరము కనిపించినది. ఆ కుటీరభిత్తులపై సర్వత్రా రామనామమే లిఖింపబడియున్నది. ఆ భిత్తికాస్థగిత మణి సమూహకాంతులు కారణముగా ఆ రామనామావళి రాత్రులయందు కూడ స్పష్టముగా కనిపించుచున్నది. అక్కడ చిన్నచిన్న వరుసలలో తులసిమొక్కలున్నవి. కేసర్యాది సుగంధ పుష్పములున్నవి. ఆ పర్ణకుటీరమున కెదురుగా ఒక చిన్న దేవాలయమున్నది. దానిపై భగవానుని ఆయుధములు చిత్రీకరింప బడి యున్నవి. "లంకలో ఇట్టి స్థానమా" అన్న ఆశ్చర్యానందములు హనుమంతునకు కలిగినవి.

## హనుమ ద్విభీషణ సమాగమం

బ్రాహ్మీముహూర్తమయినది. ఆ సమయములో విభీషణుడు నిద్రలేచి 'శ్రీరామ జయరామ జయజయరామ' అనుచూ రామనామ స్మరణ చేయసాగెను. ఇతడెవరో మహాభక్తుడన్న విశ్వాసము హనుమంతు నకు కలిగెను. బ్రాహ్మణ రూపము ధరించి హనుమంతుడు కూడ రామనామము చేయసాగెను. విభీషణుడు వెంటనే బయటకు వచ్చెను. భగవద్భక్తు లిద్దరూ గాఢాలింగనము చేసికొనిరి. విభీషణుని హృదయములో హనుమంతునకు శ్రీరామ దర్శనమాయెను. విభీషణుడు హనుమంతుని సాక్షాత్తూ భగవంతుని గానే భావించుచుండెను. పరస్పర పరిచయమైనది. హనుమంతునకు చెప్పుకోదగిన స్వవిషయమేమున్నది? దయాసాగరుడైన తన స్వామి వృత్తాంతమునూ, సీతాపహరణ ప్రసంగమునూ వినిపించెను. అనంతరము, విభీషణుడు- "వీరుడా! దంతముల మధ్యనున్న నాలుకవలె నేను కూడ ఇచ్చట నివసించుచున్నాను. అనాథుడనైన

నన్ను శ్రీరామచంద్ర ప్రభువు ఎన్నడైననూ తనవానిగా చేసుకొనునా? తమోగుణజాతియందు నేను జన్మించినాను. ఏవిధమైన సాధనము చేయజాలకున్నాను. భగవచ్చరణములయందు నా కపారమైన భక్తి ప్రేమలున్నవి. భగవానుడు నా కవశ్యము లభింపగలడని ఆశింప వచ్చునా? కాని, ఇప్పుడు నిన్ను చూచుచుండ నాకు దృఢ విశ్వాస మేర్పడుచున్నది. భగవత్కృపారహితంగా సజ్జన సాంగత్యము కలుగదు. దైవకృపవలననే నీవంటి భక్తాగ్రగణ్యుని సాంగత్యము లభించినది. భగవానుని దర్శనము అచిరకాలములో జరుగుటకు సజ్జన సాంగత్య మవశ్యము కలుగవలెను." అనగా హనుమంతుడు "విభీషణా ! భగవంతుడు పరమదయాళువు. అతడు సర్వదా దీనజనులపై దయ చూపుచునే యుండును. నీవు నీ విషయమై చెప్పినావు. నే నెట్టి కులీనుడను? వానరుడను, చంచలుడను, సాధన హీనుడను. పరోపకార విషయ మటులుంచగా ప్రాతః సమయమందు వానర నామమును స్మరించినచో అట్టి వారికి నాడు భోజనము దొరకదు. సఖా! విభీషణా! నేనెంత అధముడ నైననూ భగవానుడు నాపై దయ చూపినాడు. అట్టి స్వామి నెరిగి కూడ ఆరాధింపనివారు సంసార సాగరములోపడి కొట్టుకొందురు. అట్టివారిని గురించి దుఃఖింపనేల?" అనుచూ భగవద్గుణావళిని స్మరించుకొనుచున్న హనుమంతుని హృదయము గద్గద మైనది. అతని నేత్రములు ప్రేమాశ్రు పూరితములైనవి. అట్లు హనుమద్విభీషణులకు చాలసేపు సంభాషణ జరిగినది. విభీషణ వచనానుసారము హనుమంతుడు అశోకవనము చేరినాడు.

## సీతా సందర్శనం

మహామాత సీత అశోకవనములో శింశుపావృక్షము క్రింద కూర్చొని యున్నది. ఆమె శరీరము శుష్కించినది. కేశపాశము

ముడిపడినది. శిరస్సుపై సౌభాగ్య చిహ్నమగు ఏకవేణి ఉన్నది. ఆమె భగవన్నామమునూ, లీలలనూ స్మరించుకొనుచున్నది. హనుమంతుడు దూరమునుండియే ఆమెకు మానసికముగా నమస్కారము చేసినాడు. అత్యంత సూక్ష్మరూపములో శింశుపా వృక్ష మెక్కి కూర్చున్నాడు. అంత రావణాసురుడు వచ్చి సీతను స్వాధీనము చేసికొన ప్రయత్నములు చేయసాగెను. చివరికి గద్దించి పలికినాడు. కాని, దృఢత్వములో, పవిత్రతలో, రామనిష్ఠలో, సతీత్వములో అగ్రస్థానమలంకరించిన జానకీ మాత ముందు వాని ప్రయత్నములు కొనసాగునా? అనేకమంది రాక్షసస్త్రీ లామెను 'రావణ వశవర్తినివికమ్ము' అని వేధింపసాగిరి. ఆ వచనములామెకు మహాబాధను కలుగజేసినవి. రాముని జాడ తెలియక పోవుటతో ఆమె కనేక సందేహములును కలుగసాగినవి. ఇక తాను జీవించుట అసంభవమనుకొన్నది. అంత త్రిజటయను రాక్షసాంగన తన స్వప్న వృత్తాంతమును వినిపించి, ఆమెను ఓదార్చ సాగినది. అనేక మంది రాక్షసస్త్రీలు అక్కడ నుండి వెళ్ళిపోయిరి. కొంతసేపటికి త్రిజటకూడ వెళ్ళిపోయినది.

## అంజనేయుడు సీతాదేవికి శ్రీరామ సందేశమును వినిపించుట

అత్యంత వ్యధితస్థితిలో నున్న జానకీమాతను చూచి హనుమంతు డదను కనిపెట్టి రామజననమాదిగా వివాహ, వనగమన, సీతాపహరణాది విషయములు వృక్షము మీదనుండే చెప్పి, చివరకు "తల్లీ! నేను శ్రీరామచంద్రుడు పంపగా వచ్చినాను" అనెను. హనుమంతుని అమృతమయ వచనములు విన్న జానకికి మహా సంతోషము కలిగినది. ఉత్తర క్షణమందే ఆమె కిది 'రాక్షసమాయ కాదుగదా!' అన్న సందేహముకూడ కలిగినది. హనుమంతుడది గ్రహించి "మాతా! నేను శ్రీరామ పాదారవిందముల సాక్షిగా శపథము

చేసి చెప్పు చున్నాను. నేను రామ దూతను, మీ విశ్వాసమునకై రామచంద్రులు నాకొక రహస్యగాథను చెప్పినారు. మీ రరణ్యములో స్వామితోనున్న వేళ కాకి రూపములో వచ్చిన జయంతుడు మీపై ఆక్రమణచేయగా భగవానులు ఇషికాస్త్రమును ప్రయోగించినారట. లోకత్రయంలో వాని కెవరునూ శరణమీయలేదట. చివరకు ప్రభువులే వానిని ఒంటికంటివానిని చేసి వధించకుండా విడిచిరట.

అంతేగాక, మీ కానవాలుగా రామచంద్ర ప్రభువు నాకొక అంగుళీయకము నిచ్చినారు. మీరు నన్ను నమ్మండి. నేను మీ పాదములు పట్టుకొనుచున్నాను" అని తెలిపినాడు. వాస్తవమునకు హనుమంతుని హృదయము నిశ్చలమైనది. అతడు సత్యమైన ప్రమాణమును కూడ చూపించినాడు. అంత సీతకు విశ్వాసము కలిగినది. ఆమె హనుమంతుని క్రిందకు దిగిరమ్మని పిలిచినది. శ్రీ రామ నామాంకిత మైన అంగుళీయకమును చూచి ఆమె మహదానంద మగ్నురాలైనది. భగవత్సందేశము నాలకించిన ఆమెకు స్వయముగా ప్రాణ ప్రియుడైన భగవానుడే లభించినంతటి ఆనందము కలిగినది. "హనుమా ! నీవు నాకు మహోపకారము చేసితివి. స్వామి నన్ను మరచినారని గాని, ఆయన కేదేని అరిష్టము కలిగినదని కానీ తలచి, నేను మరణించి యున్నచో యీ వార్త విన్న ఆయన కెంతటి కష్టము గలుగునో కదా ! వారు న న్నెన్నడైననూ స్మరించుచున్నారా ? నేను నా ప్రాణనాథుని దర్శించగలుగుదునా? నన్ను నా స్వామి శీఘ్రగతిని తీసికొని పోయెదరా ?" అని అడుగు చుండగనే ఆమె నేత్రములనుండి దుఃఖ బాష్పములు జల జల రాలినవి. ఆమె ఇక మాట్లాడలేకపోయినది.

అంతట హనుమంతుడు "మాతా ! రామచంద్రప్రభువు మిమ్ములనుగురించి పొందుచున్న వేదనను నేను వర్ణింపజాలను.

ఆయన భూదేవినిచూచి-భూమాతా! నా కారణంగా నీ పుత్రికకు మహాకష్టము కలిగినది. అందువలననే నేను నీలో లయము కావలెననుకొనుచున్నాను. కాని నీవు నాకు స్థానమిచ్చుటలేదు - అని పలికెదరు. వికసిత కుసుమములను చూచి లక్ష్మణుని సంబోధించి - సోదరా ! వాటిని కోసికొని రమ్ము, గ్రుచ్చి సీత జడలో పెట్టెదను- అనుచున్నారు. తల్లీ ! వారి విరహబాధలు వర్ణనాతీతము. వారు తమ్ము తామే మరచిపోవుచున్నారు. సదామిమ్ములనే ధ్యానించుచున్నారు.

మిమ్ము సంబోధించి-ప్రియురాలా! నీవు నా సమీపము నందున్న వేళ నాకత్యంత ప్రియకరమైన, సుఖకరమైన వస్తువులే, నేడు నీ వియోగములో నాకు మహాదుఃఖమును కలుగజేయుచున్నవి. సుందర మనోహర తరుసంతతుల అరుణారుణ పల్లవములు నా కిప్పుడు అగ్నికణములవోలె గోచరించుచున్నవి. చంద్రుడు గ్రీష్మకాల మార్తాండునివలె నన్ను దహించుచున్నాడు. గతమం దమృత తుల్యముగా యుండెడి వానతుంపరలు నేడు సలసల కాగి చెదరెడి నూనెబిందువులవలె వేధించుచున్నవి. శీతల మలయ సుగంధ వాయువులు విషసర్పశ్వాసలవలె నన్ను పీడించు చున్నవి. నాఈ వేదనలను ఎవరిదగ్గరేని వ్యక్తపరచుకొన్నచో నీ ఈ వియోగ బాధ కొంత తగ్గి హృదయభారము తేలికయగును. కాని, ఎవరితో, ఏమని చెప్పుకొందును? ఈ విషయముల నర్థము చేసికొనగలవా రెవరు? మన పారస్పరిక ప్రేమ సంయోగ రహస్యవిషయములను నా హృదయము మాత్రమే గుర్తించగలదు. నా హృదయము సదా నీ చెంతనే యుంటున్నది. క్షణకాలముకూడ నీకు దూరమైయుండదు. ఇంత మాత్రము చేతనే మన అనిర్వచనీయ మైన ప్రేమకు వ్యాఖ్యానము సరిపోవునా ? చాలదు. కాని, ఇక చెప్పగలుగునది మాత్ర మేమున్నది - అనుచూ భావావిష్టుడై పోవు"నని మారుతి చెప్పగా

రామచంద్రుడే తనసమక్షమున నిలిచి భాషించుచున్నట్లనిపించుటచే సీతామాత ప్రేమమగ్నయై దేహభ్రాంతిని కోల్పోయినది. అంత హనుమంతు డామెకు ధైర్యమును కలుగజేయుచూ- "మాతా! భగవానుని ప్రభావైశ్వర్యబలములను స్మరణకు తెచ్చుకొనుము. ఈ సృష్టిలోని దుష్టజనము లందరునూ ఏకమైననూ ఆ మహనీయుని ఏకైక నిశితశరసమక్షములో నిలవజాలరు. వీరందరూ హతమైపోయి నారనియే భావించుము. ఇంతవరకూ శ్రీరామచంద్రునకు నీ జాడ తెలియలేదు. లేనిచో ఈ పాటికే ఆ మహావీరుడు ఈ రాక్షసుల నందరినీ భస్మీపటలము చేసి యుండెడివాడు. ఇప్పుడు మా వానర భల్లూక సేన లన్నియూ వారితో రానున్నవి. మే మందరము నిశాచరులను సమూలంగా నిర్మూలించి, ఆనందోత్సవములు చేసికొనుచూ మిమ్ములను తీసుకొని వెళ్ళగలము" అనియూ - "అమ్మా! మీరు రామప్రభు ప్రభావమును విస్మరించినారా! ఆయన కీ సమాచారము తెలియు గానే సైన్య సమేతముగా వచ్చి నిజశరపరంపరలతో సాగరమును స్తంభింపజేసి రావణాసురునితో సహా లంకలో ఒక్క రక్కసునిగూడ విడువక నాశనము చేసి వేయగలడు. మాతా! శ్రీరామచంద్రుడు నీ వియోగముతో ఎంతగా దుఃఖించుచున్నాడో నేను వర్ణింపజాలకున్నాను. ఆయనింక క్షణకాల మాలస్యము చేయడు. శీఘ్రకాలమందే మీ రాయనను కలిసికొని సుఖించెదరుగాక !" అనియూ ఓదార్పుగా చెప్పెను.

అంత సీత 'హనుమా! ఇప్పటికే పదిమాసములు గతించినవి. ఇంక రెండుమాసములే గడువున్నది. ఈలోగా నా స్వామి నన్ను కరుణించనిచో నేను నా నాథుని చూడజాలనుకదా! విభీషణుడేలేనిచో రావణుడు నన్నీ పాటికే హతమార్చియుండెడివాడు' అనుచూ శోకవ్యాకులచిత్తయై గళమందు గాద్గదిక మేర్పడుటచే మాటాడలేక పోయినది.

"అమ్మా! నా మాట వినుచునే రామప్రభువు శరవేగమున పయనమగునని చెప్పితిని కదా ! కాని, ఆయనరావలసిన అవసరము మాత్ర మేమున్నది? నేనే మిమ్ముల నీ దుఃఖసాగరమునుండి విముక్తను చేయ గలను. మీరు నా భుజ స్కంధము లపై ఆసీనులు కండు. సురక్షితము గా మిమ్ములనీ సముద్రము దాటించివేసెదను. హవనము చేయబడిన హవిస్సును అగ్నిహోత్రుడు శీఘ్రమే మహేంద్రునికి సమర్పించినట్లు మిమ్ము శీఘ్రమే రామప్రభుసామీప్యమునకు చేర్చెదను. భగవానుని దయవలన మిమ్మేకాదు, రావణునితోసహా ఈ లంకనే మోసుకొనిపోగలను. ఇక ఆలస్యము చేయవలదు. నేను మిమ్ము తీసికోనిపోవువేళ ఏ రాక్షసుడునూ న న్నాపజాలడు" అన్న హనుమద్వచనము లకు సీత "ఆంజనేయా! నీ శరీరము చాలా చిన్నది. నన్ను తీసుకొని పోవ యెట్లు సాహసించుచున్నావు!" అని ప్రశ్నింపగా ఆంజనేయమూర్తి సీతా మాతకు తన విరాట్స్వ రూపమును చూపించెను. ఆమె చూచుచుండగనే అతడు పెరిగి సుమేరుగిరి సదృశుడైపోయెను "మాతా ఇక ఆలసించకుము. నీ ఆదేశమే లభించినచో రాక్షస సమేతముగా లంకనే ఎత్తుకొనిపోగలను. నిశ్చయించుకొనుము. నాతోవచ్చి రామప్రభుని ఆనందమును వర్ధిల్లజేయుము" అనెను.

అంతట సీత, "హనుమంతా ! నీ శక్తియుక్తుల నర్థము చేసుకొంటిని.వాయ్వగ్నిసమప్రతాపశాలివైన నీవు నన్ను తీసుకొని పోగలవు. కాని, నీతో నేను వచ్చుట ఉచితముకాదు. నీ తీవ్ర వేగమునకు నేను మూర్ఛపోవచ్చును, లేదా,పడిపోవచ్చును. రాక్షసులతో నీవు ఘోరయుద్ధము చేయవలసివచ్చును. యుద్ధ విషయము కదా ! జయాపజయములాదియందే నిశ్చయింప జాలము. ఒకవేళ నీవు జయించిననూ భగవానుని యశస్సు వర్ధిల్లదు.

నేనారీతిగా వచ్చుట వలన - హనుమంతుడు వీపుపై తీసికొని పోవుచున్న దెవరిని? అన్న ప్రశ్నతో క్షణకాలములో నా శీలముపై అనేకులకు సందేహము కలుగును'' అనుచు మరెన్నియెూ కారణములను చెప్పి, "పతిభక్తిదృష్ట్యా నేను స్వేచ్ఛగా నీ శరీరమును స్పృశించజాలను. రావణుడు నాదేహమును స్పృశించినాడు. అది కేవలము వివసత్వ విషయము. అప్పుడు నే నసమర్థురాలను. ఏమి చేయగలను? నా ప్రభువిచ్చటకు వచ్చి రాక్షస సమేతముగా రావణుని హతమార్చిన నాడు నేను వారితో రాగలను. ఇదియే వారికీ నాకూ కూడా యెూగ్యమైన విషయము'' అని జానకీదేవి పలుకగా, హనుమంతు డందుల కంగీకరించెను. పిమ్మట సీతామాత-'నాయనా! భగవానుని యందు నీకు గల భక్తివిశ్వాసములు, నీ బలపౌరుషములు చూచుచుండ నాకు మహదానందము కలుగుచున్నది. నేను ని న్నాశీర్వదించుచున్నాను. నీవు మహాబలవంతుడవై శీలవంతుడవై అజరుడవై సద్గుణశీలివై వర్ధిల్లెదవుగాక ! భగవానుడు సదానీపై స్నేహమునుంచుగాక!' అని ఆశీర్వదించినది.

''భగవానుడు సదా నీపై స్నేహమునుంచుగాక!''అన్న పలుకులు విన్న హనుమంతుని గాత్రము పులకితమైనది. అతని కంతకుమించి కావలసినది మాత్ర మేమున్నది ?అదియేకదా జీవిత పరమార్థము! జానకీమాత ఆశీర్వాదము నత డమోఘ మనుకొనుచూ కృతార్థతను ప్రకటించెను.

## హనుమంతు డశోకవనమును పాడుచేయుట

సీతామాతను దర్శించి సంభాషించిన పిమ్మట అతడాలోచించ నారంభించెను. ''రామరావణ సంగ్రామము తప్పదు. ఇచ్చట వాతావరణమును సమగ్రముగా నర్థము చేసుకొననిచో ప్రతీకార మార్గములు కానరావు. సరే, భగవత్కార్యము పూర్తియైనది. ఇక వీరి

బలాబలములు చూడవలెను. అనగా, వారితో యుద్ధము చేయవలెను. దానికి కారణమేమి? నేను వానరుడనుకదా ! ఫలములు తీసికొని తినెదను. కొన్ని చెట్ల కొమ్మలు విరుగగొట్టెదను. ఈ దుష్టుల నుత్తేజపరచుట కింతకు మించిన మార్గములేదు" అని నిశ్చయించుకొనినాడు. అందులకు జానకీమాత కూడ అంగీకరించినది. హనుమంతు డల్లరి మొదలు పెట్టినాడు. తత్ఫలితముగా ఉద్యానవనములో అనేక వృక్షములు నాశనమై పోయినవి. కావలాదారులు పారిపోయిరి. అనేకమంది రాక్షసులు హతమై పోయినారు. ఒకే ఒకముష్టి ఘాతముతో అక్షయకుమారుడు శాశ్వత నిదురచెందెను. లంకానగరమంతయు కోలాహలముతో నిండి పోయెను. రావణుడంత - మహా పరాక్రమ శాలీ, తన జ్యేష్ఠ తనయుడూయైన ఇంద్రజిత్తును పంపెను. హనుమంతుని దెబ్బల కతడు తట్టుకొనజాలక బ్రహ్మపాశమును ప్రయోగించెను. బ్రహ్మవరానుసారము హనుమంతుడు బ్రహ్మపాశముక్తుడైననూ, దాని నవమానించరాదనియునూ, కార్యసాధన కొరకునూ ఆ బ్రహ్మపాశ బంధితుని వలె నటించుచూ రావణుని సభచేరి శ్రీరామ మహిమను గానము చేయదలచెను. అందుచే స్వయముగా బ్రహ్మపాశమున కతడు బద్ధుడైపోయెను.

## రావణ సభలో రామదూత

ఇంద్రజిత్తు మహానందముతో అతనిని రాజసభలోనికి తీసికొని వెళ్ళెను. అక్కడికి చేరుచుండగనే బ్రహ్మపాశము హనుమంతుని శరీరమునుండి విడివడిపోయినది. రావణునిసభలో లోకపాలురు, దేవతలు, దిక్పాలురు చేతులుజోడించి నిలిచియుండుట రామదూత చూచినాడు. సూర్యుని ప్రకాశము మందముగా నున్నది. వాయువు మృదువైన వీవెనవీచుచున్నాడు. అగ్నిదేవుడు రావణాదేశముకొరకై ప్రతీక్షించుచున్నాడు. అందరికందరూ రావణుని కనుసన్నలలో

మెలగుచున్నారు. మారుతాత్మజుడు నిస్సందేహముగా ధైర్యముగా నిలిచినాడు. అట్లు వినయ రహితముగా నిలిచిన హనుమంతుని చూచి రావణుడు వికటాట్టహాసముచేసి గద్దించి 'ఓరీ! నీ వెవడవురా? ఎవని బలముతో ఈ కోలాహలమును చెలరేగదీసినావు' అని ప్రశ్నించెను.

"రావణా ! సంపూర్ణ ప్రకృతికాశ్రయుడూ, ప్రతిరోమము నందునూ అనంతకోటి బ్రహ్మాండములను సృష్టించి - పాలించి - లయము చేయువాడూ, సర్వశక్తిని ప్రసాదించి హరిహర హిరణ్య గర్భులచే కార్యకలాపాదుల నొనరింపచేయువాడూ, తన కృపాలేశము వలననే ఆదిశేషునిచే భూభారమును వహింపజేయువాడూ, నీవంటి రాక్షసులను దండించుటకే అవతరించినవాడూ అయిన శ్రీరామచంద్ర భగవానుని దూతనైన నన్నే నీ వెరుగవా ?జనకుని యాగములో నీచే ఈష ణ్మాత్రమైననూ కదల్చబడని శివధనుస్సు నవలీలగా భంగముచేసిన శ్రీరామచంద్రునే విస్మరించితివా ? ఖర, దూషణ, త్రిశిరులను పదునాల్గువేల సైన్యములతో సహా సంహరించిన వారినే మరచిబోయితివా? నిన్ను తన చంకలో నొక్కి వేధించిన మహాబలశాలి వాలిని ఒకే ఒక్క బాణ ప్రహారముచే నేలపాలు చేసిన రామచంద్రునే నీ వెరుగవా? రావణా! నీవాయనను మరువగలవు. కాని ఆయన మాత్రము నిన్నెప్పటికినీ మరువజాలడు. ఏ మహనీయు డింట లేనివేళ కపటవేషధారివై మోసముతో వారి ధర్మపత్నిని నీ వపహరించి తీసుకొనివచ్చినావో అట్టి రామచంద్ర ప్రభువును విస్మరించిననూ నీవు బ్రతుకజాలవు. నేనా మహిమాన్వితుని దూతను. నన్ను చక్కగా గుర్తుంచుకొనుము. అచిరకాలములోనే ఆ మహాపరాక్రమశాలి నిశితశరాగ్ని జ్వాలలకు నీ లంకయంతయు భస్మీపటలమై పోగలదు. నీ నభానదుల నామరూపములు కూడ శేషింపవు" అని హనుమంతుడు మేఘ గంభీర ధ్వనులతో బదులు పలికెను.

భయరహితమైన ఈ హనుమద్వచోసరళికి రాక్షసులందరూ కంపించిపోయిరి. వీరత్వముతో రాముని కెదురు నిలిచి పోరజాలమన్న

భావము వారికి కలిగినది. దేవతలు మనసారా ఆనందించినారు. రావణుడు హనుమద్వచనములను ఉపేక్షించెను. హనుమంతుడు మరల అందుకొని "రావణా! ఆకలివేయగా ఫలములను తింటిని. తద్వారా నావలన అపరాధము జరుగలేదు, చెట్లను విరగగొట్టుట నా స్వభావమే కదా! నన్ను కొట్టుటకు వచ్చిన దుష్టులనుండి ఆత్మరక్షణేచ్ఛతో వారిని నేను కూడ కొట్టితిని. అతిక్రమించి నీ కొడుకులే నన్ను బంధింప ప్రయత్నించినారు. కాని నే నతనిని క్షమించుచున్నాను. నీవు నా మాట ఒకటి వినుము. నేను ప్రేమతో, వినయముగా నీకు హితము కలుగ జేసే విషయము లను చెప్పు చున్నాను. యావత్ప్రపంచమునూ మ్రింగివేయు కాలుడు రామచంద్రుని యధీనములో నున్నాడు. అట్టి రామచంద్ర ప్రభువుతో విరోధించి నీ వేమియు చేయజాలవు సరికదా! సురక్షితుడవై జీవింపజాలవు. పరమదయాళువైన రామచంద్ర ప్రభువు సమీపమునకు నీవు జానకీమాతను తీసికొనివెళ్లుము. ఆ మహనీయుడు శరణాగతుల అపరాధ సర్వస్వమును విస్మరించి క్షమించును. వారి శ్రీ చరణములను శరణువేడి ధ్యానించుము. నిష్కంటకముగా లంకా రాజ్యమును పాలించి అనుభవించుము. ఉత్తమవంశసంజాతుడవు. అతులితైశ్వర్య సంపన్నుడవూ, మహా విద్వాంసుడవూ, అపార బలశాలివీ అయిన నీవు అహంకరించకుము. ఇదంతయూ మూడునాళ్ళ ముచ్చటయే. నేను శపథముచేసి చెప్పుచున్నాను. రామచంద్రునికి విముఖుడవైనచో ని న్నెవ్వరునూ రక్షింప జాలరు" అనెను.

## హనుమతోకకి నిప్పు - స్వర్ణ లంకకే ముప్పు

హనుమంతు డత్యంత హితకరమైన పలుకులనే పలికిననూ అవి రావణున కెంతమాత్రమునూ రుచింపలేదు. అతడు కృద్ధుడై "వీనిని సంహరించండి" అని రాక్షసుల కాదేశమిచ్చెను. "దూతను సంహరించుట అన్యాయ"మని విభీషణు డాటంకపరచగా చివరకు ఏదోవిధముగా హనుమన్తుకు శృంగభంగము చేయ నిశ్చయించుకొని

"తోకనుకాల్చు"డని ఆదేశించినాడు. సేవకులు హనుమంతుని తోకకు గుడ్డలుచుట్టి దానిని నూనెలో ముంచి నిప్పుముట్టించి అతనిని పట్టుకొని లంకానగర వీధులలో త్రిప్పసాగినారు. కుర్రవాళ్లు చప్పట్లు కొట్టుచూ, ఆడుచూ, కేకలు వేయుచూ, నవ్వుకొనుచూ అతనిని వెంబడించినారు. లంకాదహనమున కిదియే సమయమని తలచిన హనుమంతుడు తన తోకను ఒక్క విసురువిసరినాడు. దానితో రాక్షస వీరు లందరూ పారిపోయినారు. వాయునందనుడంత ఒక భవనము మీదనుండి వేరొక భవనముమీదకు దుముకుచు లంకలోని భవనములన్నింటినీ భస్మం చేయసాగెను. ఆ కార్యములో అతనికి వాయువు విశేషముగా సహకరించినాడు. జ్వాజ్వల్యమానముగా లంక దహించుకొని పోయినది. అనేక యంత్రములు నాశనమైపోయినవి. కాని, సువర్ణలంకమాత్రము భస్మము కాలేదు. అందరూ దారాపుత్ర పరివారసామగ్ర్యాదులతో పారిపోసాగిరి.

## శన్యుపాఖ్యానం

లంకలో గాఢాంధకారభరితమైన ఒకానొక గదిలో శనైశ్చరుడు బంధింపబడెనని అందురు. హనుమంతుని పాద మా గది గోడమీద పడీపడుటతోనే అది కూలి పడిపోయెను. హనుమంతుని ద్వారా విషయమంతయు తెలిసికొనిన శనైశ్చరుడు - లంకను క్రీగంట చూచెను. ఆ చూపునకు విభీషణాది వైష్ణవ భక్తుల గృహములు తప్ప, తక్కిన లంకయంతయూ నాశనమైపోయినది. అనంతర మా శనైశ్చరుడు హనుమంతునకు వరమిచ్చుచూ "ఆంజనేయా అచిర కాలములోనే లంక సమస్తము నాశనమైపోవును. నీ ప్రయత్న మంతయు సఫలమగును" అని వెళ్ళిపోయెను. శనైశ్చరునకు ముక్తి కలుగుట తో లంక అంతయూ భస్మీ భూత మగుట చూచి

హనుమంతుడు తన వాలమును శీతలము చేయ దలచి సముద్రములోని కురికెను. స్నానము చేసి మరల సీతా మాతను చేరి చూడామణి గైకొని ఆమెకు నమస్కరించి ఘోర గర్జనచేసి పయనమాయెను.

## హనుమదంగదాదులు శ్రీరాముని సందర్శించుట

జాంబవంత, అంగదాదు లందరూ ఏమియు భుజింపక హనుమంతుని ఆగమనమునకై నిరీక్షింపసాగిరి. హనుమంతుని 'కిలకిల' శబ్దము విని కార్య సాఫల్య మందలి విశ్వాసము ద్విగుణీకృతము కాగా పురోగమించి అతనిని కౌగలించుకొనిరి. తినుచూ త్రాగుచూ మధువనమును ధ్వంసమొనరించుచూ అందరూ మహోత్సాహము తో శ్రీరామ సుగ్రీవు లను సమీపించినారు. హనుమంతుడు కరుణాతి కరుణా పూర్ణమైన శబ్దావళి తో సీతామాతయొక్క దయనీయ దశను వర్ణించెను. లంక యొక్క ఐశ్వర్యమును, రావణుని శక్తిని, అక్కడి ప్రత్యేక విషయములనూ రఘురామునకు వివరించెను. అంతయూ విన్న రామచంద్రుడు- "హనుమంతా! నీవంటి ఉపకారి నాకీ ప్రపంచములో మరెవరునూ లేరు. నేను నీకు ప్రత్యుపకార మేమి చేయగలను? నీకు ఋణపడి యున్నాను" అని పలికిన పలుకులు హనుమంతుని ఆనంద సాగరములో ముంచెత్తివేసెను. అతడాయన చరణములపై బడి ప్రేమ మగ్నుడై పోయెను. రామచంద్రు డతనిని లేవనెత్తి హృదయము నకు హత్తుకొని తనయం దనన్యభక్తిని పరముగా ప్రసాదించెను. దేనికోసము శంకరభగవానుడు హనుమంతునిగా అవతరించెనో ఆ కోరిక నెరవేరెను.

# యుద్ధ కాండము

తన సాంగత్యమునకు వచ్చువానిని ఏదియో యొకరీతిగా భగవత్సాన్నిధ్యమునకు చేర్చుటయే హనుమంతుని జీవితములో గల విశిష్టత. లంకలో విభీషణుడు హనుమంతుని కలిసి, అతనితో మాట్లాడి, రావణుని నిండు కొల్వులో అతడు హనుమంతుని పక్షము వహించి, చిట్టచివరకు రావణుని విడచి రాముని శరణువేడెను. ఆ సమయమున సుగ్రీవు డాటంకపరచిననూ శ్రీరాముడు, 'శరణాగతుని రక్షించి తీరెదను' అని శపథముచేసెను.దానిపై హనుమంతునకు కలిగిన ఆనందమునకు మేరలేదు. అంగదుని వెంట బెట్టుకొని హనుమంతుడు ప్రప్రథమముగా ఆవేశపూరితుడై గంతువేసి విభీషణుని దగ్గరకు వెళ్ళి అతనిని భగవానుని సమీపమునకు తీసుకొనివచ్చెను. భగవంతుని సేవించడమూ, భగవానుని శరణు కోరినవారికి సహకరించడమూయే మన హనుమన్నకు జీవితా దర్శములు.

## సేతుబంధనము - గోవర్ధనగిరి

సముద్రమునకు వారధి ఏర్పడినది. అప్పుడు హనుమంతు డెన్నియో పర్వతముల నెత్తుకొని వచ్చెను. సేతువు పూర్తియగు చుండగా ఉత్తర సరిహద్దులనుండి ఒక పర్వతము నతడు తీసుకొని వచ్చుచుండెను. ఇంద్రప్రస్థము నుండి కొద్ది దూరము సాగుసరికి సేతునిర్మాణము పూర్తియైపోయినదని తెలియవచ్చినది. ఇక నా పర్వతము తీసుకొని వెళ్ళుటవలన ప్రయోజన మేమి?- అనుకొనుచూ అతడు దాని నచ్చటనే విడచివేసెను. కాని, అది సాధారణ పర్వతము కాదు. దాని ఆత్మ ప్రకటితమై "భక్తరాజా! నేను చేసిన అపరాధ మేమి? మీ కరకమలముల స్పర్శను పొంది కూడా నేను భగవత్సేవా వంచితుడ

నగుచున్నానే ? నన్నిక్కడ ఎడుప వద్దు. భగవత్సమీపము నకు తీసుకొనివెళ్ళి వారి శ్రీచరణారవిందముల చెంత నుంచుము. లేదా నన్ను సముద్రగర్భములో పారవేయుము. భగవత్సేవ కుపయోగింపని జీవితమువలన ప్రయోజనమేమి?" అనెను.

"గిరిరాజా! నీవు వాస్తవమునకు గిరిరాజువే. నీ అచంచల నిష్ఠను చూచుచుండ నిన్ను భగవత్సమీపమునకు తీసికొని వెళ్ళవలె ననియే యున్నది. కాని ఇక ఏ పర్వతమునూ తీసుకొని రావద్దని రామచంద్రప్రభు వాదేశించినారు. అయిననూ నీ కొరకు భగవానుని ప్రార్థించెదను. వారి యాదేశానుసారము చేసెదను" అని పలికి, హనుమంతుడు, రామచంద్ర ప్రభువును చేరి సమాచార మంతయూ వివరించి చెప్పెను. అంత భగవానుడు 'హనుమంతా! ఆ పర్వతము నా కత్యంత ప్రేమపాత్రమైనది. నీవు దాని నుద్ధరించినావు. ద్వాపర యుగములో నేను కృష్ణరూపములో దాని నుపయోగించు కొనెదనని చెప్పుము. ఏడురోజులపాటు దానిని నా వ్రేలిమీద నుంచుకొని ప్రజలను రక్షించెదను" అనెను. అంత హనుమంతుడు వ్రజభూమిని చేరి గోవర్ధన గిరికి భగవ త్సందేశమును వినిపించెను. హనుమత్కృప వలన నా గోవర్ధనము భగవానునికి పరమ కృపాపాత్రమై, నిత్యలీలా పరికరమాయెను.

## ఆంజనేయుని భక్తిభావుకత

సువేలాద్రి పై శ్రీ రామ చంద్రుడు పర్ణశయ్య పై పరుండి యుండెను. సుగ్రీవుని ఒడియం దాయన శిరస్సు ఉన్నది. హనుమదంగదులాయన పాదము లొత్తుచున్నారు. కుడి ఎడమలందు ధనుర్బాణములున్నవి. వెనుకగా లక్ష్మణుడు వీరాసనాసీనుడై, అగ్రజునివైపు చూచుచుండెను. అంత రామచంద్రుడు చంద్రునివైపు

చూచుచు " సోదరులారా! మీ మీ అభిమతముల ననుసరించి చంద్రునియందలి శ్యామత్వమును వర్ణించు" డనగా సుగ్రీవాంగద లక్ష్మణ విభీషణులు స్వాభిప్రాయములను వివరించిరి. అందరూ చెప్పిన మీదట హనుమంతు డందుకొని - " ప్రభూ! చంద్రుడు మిమ్ములను సర్వదా తన హృదయమం దుంచుకొని ధ్యానించు చున్నాడు. మీ రతని హృదయసీమలో నుండుటచే అతని యందు శ్యామసుందర రూపములో మీరే గోచరించుచున్నారు" అనగా విని భగవానుడు మందస్మితము చేసెను. ఆ పలుకులు విన్న వారందరికీ మహానందము కలిగెను.

హనుమంతుని కెక్కడ చూచిననూ భగవద్దర్శనమే కలుగు చుండెను. అట్టి స్థితిలో చంద్రుని యందతడు భగవానుని దర్శించుటలో యాశ్చర్య మేమున్నది?

## సంజీవ నగాహర్త సామీరి

రామ రావణులమధ్య మహాభయంకర యుద్ధమైనది. ఆ యుద్ధములో హనుమంతు డంతముచేసిన రాక్షసుల సంఖ్య రామాయణ పాఠకులకు విదితమే. అంతియే కా[illegible]నేక సమయములలో నాతడు రామలక్ష్మణ విభీషణ జాంబవదాదు లందరికినీ సహకరించెను. మేఘనాథునితో యుద్ధముచేయువేళ లక్ష్మణుడు భయంకర శక్త్యాఘాతముచే మూర్ఛపోయెను. సైన్య సమేతముగా మేఘనాథుడు (ఇంద్రజిత్తు) లక్ష్మణుని లేవనెత్తుకొని పోవలెనని విశ్వ ప్రయత్నముచేసి విఫలుడైనాడు. భూమిమీదనుండి ఇసుమంతైననూ కదపలేకపోయెను. అంత హనుమంతుడు లక్ష్మణుని సునాయాసముగా లేవనెత్తుకొని రాముని దగ్గరకు తీసుకొని వచ్చెను. మూర్ఛితావస్థలో నున్న సోదరుని చూచి రాముడు శోకవ్యాకులుడై పోయెను. లంకయందు సుషేణుడను ఘనవైద్యుడుండెను. అతడు వచ్చినచో లక్ష్మణుడు స్వస్థ చిత్తుడు కాగలుగునని జాంబవంతుడు చెప్పెను.

శీఘ్రమే హనుమంతుడు లంకనుచేరి సుషేణుని తీసుకొని వచ్చెను. సుషేణుడు మూర్ఛాగతుడైయున్న లక్ష్మణుని పరీక్షించి 'తూర్పు తెల్లవారకుండ ద్రోణాచలము నుండి ఓషధులు వచ్చినచో ఇతడు బ్రతుకగలడు' అనెను. అంతే! వెంటనే హనుమంతుడు రామనామమును స్మరించుకొనుచు మనో వేగమున ద్రోణాద్రికి పయనమాయెను. ఈ సమాచారము తెలిసిన రావణుడు "కాలనేమి" యను రాక్షసుని కలుసుకొని కుతంత్రము పన్ని హనుమంతుడారాత్రికి మార్గమధ్యమందే గడుపునట్లు ఏర్పాట్లు చేసెను. కాలనేమి కపట ఋషి వేషధారియై హనుమంతుని మోసగింప ప్రయత్నించెను. కాని, మాయాపతి దూతకు ఈ మాయా జాలము లొకలెక్కయా? దైవయోగమున హనుమంతునకు యదార్థ సమాచారము తెలిసెను. వెంటనే అతడు కపటముని రూపములో నున్న కాలనేమిని యమసదనము చేర్చి పురోగమించెను.

హనుమంతుడు ద్రోణాద్రిని చేరెను. అది రాత్రి సమయ మగుటచే నతడు ఓషధులను గుర్తింపలేకపోయెను. కాలయాపన చేయుట ఎరుగని అతడు ద్రోణాద్రినే పెకలించి అతిశీఘ్రముగా లంకకు చేరెను. తత్సమయములో రామచంద్రుడు పొందుచున్న బాధ వర్ణనాతీతముగా నున్నది. అట్టి దశలో అతడు హనుమంతుని చూచి గాఢాలింగనము చేసికొనెను. సుషేణుడు చికిత్సచేయగా లక్ష్మణుడు స్వస్థుడాయెను. దశదిశలనుండి హనుమ ద్యశోగానము వినవచ్చెను.

## ఆంజనేయు డహిరావణుని ప్రమందించుట

ఒక రాత్రి సమయమందు హనుమంతుడు కాపలా కాయుచుండగా - అహిరావణుడు విభీషణుని వేషము ధరించి వచ్చెను. హనుమంతు డతనిని పిలిచి - "సోదరా! ఇంత రాత్రి ఎక్కడనుండి వచ్చుచున్నావు?" అని అడిగెను. "భగవ దాదేశాను

శీఘ్రమే హనుమంతుడు లంకనుచేరి సుషేణుని తీసుకొని వచ్చెను. సుషేణుడు మూర్ఛాగతుడైయున్న లక్ష్మణుని పరీక్షించి 'తూర్పు తెల్లవారకుండ ద్రోణాచలము నుండి ఓషధులు వచ్చినచో ఇతడు బ్రతుకగలడు' అనెను. అంతే! వెంటనే హనుమంతుడు రామనామమును స్మరించుకొనుచు మనో వేగమున ద్రోణాద్రికి పయనమాయెను. ఈ సమాచారము తెలిసిన రావణుడు "కాలనేమి' ' యను రాక్షసుని కలుసుకొని కుతంత్రము పన్ని హనుమంతుడారాత్రికి మార్గమధ్యమందే గడుపునట్లు ఏర్పాట్లు చేసెను. కాలనేమి కపట ఋషి వేషధారియై హనుమంతుని మోసగింప ప్రయత్నించెను. కాని, మాయాపతి దూతకు ఈ మాయా జాలము లొకలెక్కయా? దైవయోగమున హనుమంతునకు యదార్థ సమాచారము తెలిసెను. వెంటనే అతడు కపటముని రూపములో నున్న కాలనేమిని యమసదనము చేర్చి పురోగమించెను.

హనుమంతుడు ద్రోణాద్రిని చేరెను. అది రాత్రి సమయ మగుటచే నతడు ఓషధులను గుర్తింపలేకపోయెను. కాలయాపన చేయుట ఎరుగని అతడు ద్రోణాద్రినే పెకలించి అతిశీఘ్రముగా లంకకు చేరెను. తత్సమయములో రామచంద్రుడు పొందుచున్న బాధ వర్ణనాతీతముగా నున్నది. అట్టి దశలో అతడు హనుమంతుని చూచి గాఢాలింగనము చేసికొనెను. సుషేణుడు చికిత్సచేయగా లక్ష్మణుడు స్వస్థుడాయెను. దశదిశలనుండి హనుమ ద్యశోగానము వినవచ్చెను.

## ఆంజనేయు డహిరావణుని వ్రధించుట

ఒక రాత్రి సమయమందు హనుమంతుడు కావలా కాయుచుండగా - అహిరావణుడు విభీషణుని వేషము ధరించి వచ్చెను. హనుమంతు డతనిని పిలిచి - "సోదరా! ఇంత రాత్రి ఎక్కడనుండి వచ్చుచున్నావు?" అని అడిగెను. "భగవ దాదేశాను

స్వేదమును పాన మొనరించినది. దాని గర్భము నుండి నే నావిర్భవించినాను. అని మకరధ్వజుడు బదులు పలికెను. అనంతరము మారుతి రామలక్ష్మణుల విషయమై కుమారుని ప్రశ్నించగా వారి విషయము తన కేమియూ తెలియదనియు, నేడు తన రాజు ఎవరినో బలిచేయదలచినాడనియు, అక్కడకు ఎవరినీ రానీయ వద్దని తనను కాపలాగా యుంచినాడనియూ మకరధ్వజుడు చెప్పినాడు.

అంత వారిద్దరిమధ్య యుద్ధము జరిగినది. ఇర్వురూ ఘనులే. హనుమంతుడు మకరధ్వజుని అతని వాలముతోనే బంధించి భవనములో ప్రవేశించెను. అతని పాదస్పర్శతో దేవీవిగ్రహము భూమి లోనికి దిగబడి పోయినది. ఆ విగ్రహ స్థానములో హనుమంతుడు నోరు విశాలముగా తెరచి నిలచినాడు. దేవి ప్రసన్నయై సాక్షాత్కరించినదని రాక్షసులు భావించి, చక్కగా పూజలు చేసినారు. అన్న, వస్త్ర, ఫల పుష్పాదు లెన్ని ఇచ్చిననూ దేవత అన్నియు ఆరగించి వేయుచున్నది. బలి సమయ మొచ్చుసరికి రామలక్ష్మణులు తీసికొని రాబడినారు. రాక్షసులు వారిని ఆటబొమ్మలుగా భావించి, వినోదమునకు వారిని హింసించుచూ తీసికొని వచ్చుచున్నారు. "ఇక మీరు మీ ఇష్టదేవతను స్మరించుకొనుడు" అని అహిరావణుడు పలుకగా రాముడు- " నీదేవి నిన్ను భక్షించకుండా ప్రార్థించుకొనుము" అనెను. ధానితో అహిరావణుడు క్రోధతామ్రాక్షుడై వారిని వధించ కరవాలము నెత్తుసరికి భూనభోంతరములు దద్దరిల్లునట్లు గర్జించి, హనుమంతుడు రామలక్ష్మణులను తన భుజస్కంధములపై ఎక్కించికొని ఆ రాక్షసుని చేతిలోని కరవాలమును లాగుకొని అనుచరులతో సహా వాని నంతమొందించి సురక్షితముగా లంకలోని వానర శిబిరమునకు చేరుకొనెను. రామలక్ష్మణ సహితముగా మరలి

స్వేదమును పాన మొనరించినది. దాని గర్భము నుండి నే నావిర్భవించినాను. అని మకరధ్వజుడు బదులు పలికెను. అనంతరము మారుతి రామలక్ష్మణుల విషయమై కుమారుని ప్రశ్నించగా వారి విషయము తన కేమియూ తెలియదనియు, నేడు తన రాజు ఎవరినో బలిచేయదలచినాడనియు, అక్కడకు ఎవరినీ రానీయ వద్దని తనను కాపలాగా యుంచినాడనియూ మకరధ్వజుడు చెప్పినాడు.

అంత వారిద్దరిమధ్య యుద్ధము జరిగినది. ఇర్వురూ ఘనులే. హనుమంతుడు మకరధ్వజుని అతని వాలముతోనే బంధించి భవనములో ప్రవేశించెను. అతని పాదస్పర్శతో దేవీవిగ్రహము భూమి లోనికి దిగబడి పోయినది. ఆ విగ్రహ స్థానములో హనుమంతుడు నోరు విశాలముగా తెరచి నిలచినాడు. దేవి ప్రసన్నయై సాక్షాత్కరించినదని రాక్షసులు భావించి, చక్కగా పూజలు చేసినారు. అన్న, వస్త్ర, ఫల పుష్పాదు లెన్ని ఇచ్చిననూ దేవత అన్నియు ఆరగించి వేయుచున్నది. బలి సమయ మొచ్చుసరికి రామలక్ష్మణులు తీసికొని రాబడినారు. రాక్షసులు వారిని ఆటబొమ్మలుగా భావించి, వినోదమునకు వారిని హింసించుచూ తీసికొని వచ్చుచున్నారు. "ఇక మీరు మీ ఇష్టదేవతను స్మరించుకొనుడు" అని అహిరావణుడు పలుకగా రాముడు- " నీదేవి నిన్ను భక్షించకుండా ప్రార్థించుకొనుము" అనెను. ధానితో అహిరావణుడు క్రోధతామ్రాక్షుడై వారిని వధించ కరవాలము నెత్తుసరికి భూనభోంతరములు దద్దరిల్లునట్లు గర్జించి, హనుమంతుడు రామలక్ష్మణులను తన భుజస్కంధములపై ఎక్కించికొని ఆ రాక్షసుని చేతిలోని కరవాలమును లాగుకొని అనుచరులతో సహా వాని నంతమొందించి సురక్షితముగా లంకలోని వానర శిబిరమునకు చేరుకొనెను. రామలక్ష్మణ సహితముగా మరలి

పోవలెనని ప్రయత్నించెను. శక్తినంతయు వినియోగించిననూ లక్ష్మణుడు కదలలేదు. అదిచూచి హనుమంతుడచ్చటకు పరుగుతీసెను. ఒక మూల రావణ బాణము లతో తన శరీర మంతయు రక్తసిక్తమై పోవుచున్ననూ హనుమంతుడది లెక్కచేయక లక్ష్మణుని సమీపించి రావణుని ఒక గ్రుడ్డు గ్రుడ్డి పువ్వు నెత్తుకొని పోయినట్లు లక్ష్మణుని లేవనెత్తుకొని పోయెను. రాముడు వాయు నందనుని గాఢాలింగనము చేసికొని 'మారుతీ! నీవు కాలునకుకూడా కాలుడవు. దేవతలను సంరక్షింప అవతరించినావు. ఇక నా సోదరునకు మూర్ఛయుండునా?' అన్న వచనములు పూర్తికాక ముందే లక్ష్మణుడు సుఖముగా లేచి ద్విగుణీకృ తోత్సాహముతో రణ స్థలము చేరుకొనెను. హనుమంతుని ఉత్సాహము వలన మహావిపత్తులు కూడ క్షణకాలములో నాశనమై పోవుచున్నవి.

శ్రీరామచంద్రుడు విజయలక్ష్మిని వరించెను. విజయ సందేశమును సీతామాతకు అందజేయునదెవరు? అన్నభావ ముదయించగానే భగవానుడు హనుమంతుని పిలచి 'హనుమంతా! సీతకు నీ ఎడల అమితమైన వాత్సల్యమున్నది. ఈ విజయ సమాచారము సీతకు నీవే వినిపింపవలెను. విభీషణరాజువద్ద అజ్ఞను తీసుకొని, లంకలో ప్రవేశించి సుగ్రీవ లక్ష్మణసమేతముగా నేను కుశలముగా నున్నానని ఆమెతో చెప్పి, రావణ సంహారవృత్తాంతమును గూడ వినిపించుము. సీత కానందము కలుగురీతిని భాషింపుము' అనగా హనుమంతుడు లంకయందు ప్రవేశించెను. లంకావాసు లతనిని ఘనముగా సన్మానించినారు. విభీషణాదేశానుసార మతడు అశోక వనములో శింశుపా వృక్షము క్రింద కూర్చొని యున్న సీతామాతను సమీపించి ఆమెకు సాష్టాంగ నమస్కారమొనర్చి

పోవలెనని ప్రయత్నించెను. శక్తినంతయు వినియోగించిననూ లక్ష్మణుడు కదలలేదు. అదిచూచి హనుమంతుడచ్చటకు పరుగుతీసెను. ఒక మూల రావణ బాణము లతో తన శరీర మంతయు రక్తసిక్తమై పోవుచున్ననూ హనుమంతుడది లెక్కచేయక లక్ష్మణుని సమీపించి రావణుని ఒక గ్రుద్దు గ్రుద్ది పువ్వు నెత్తుకొని పోయినట్లు లక్ష్మణుని లేవనెత్తుకొని పోయెను. రాముడు వాయు నందనుని గాఢాలింగనము చేసికొని 'మారుతీ! నీవు కాలునకుకూడా కాలుడవు. దేవతలను సంరక్షింప అవతరించినావు. ఇక నా సోదరునకు మూర్ఛయుండునా?' అన్న వచనములు పూర్తికాక ముందే లక్ష్మణుడు సుఖముగా లేచి ద్విగుణీకృ తోత్సాహముతో రణ స్థలము చేరుకొనెను. హనుమంతుని ఉత్సాహము వలన మహావిపత్తులు కూడ క్షణకాలములో నాశనమై పోవుచున్నవి.

శ్రీరామచంద్రుడు విజయలక్ష్మిని వరించెను. విజయ సందేశమును సీతామాతకు అందజేయునదెవరు? అన్నభావ ముదయించగానే భగవానుడు హనుమంతుని పిలచి 'హనుమంతా! సీతకు నీ ఎడల అమితమైన వాత్సల్యమున్నది. ఈ విజయ సమాచారము సీతకు నీవే వినిపింపవలెను. విభీషణరాజువద్ద ఆజ్ఞను తీసుకొని, లంకలో ప్రవేశించి సుగ్రీవ లక్ష్మణసమేతముగా నేను కుశలముగా నున్నానని ఆమెతో చెప్పి, రావణ సంహారవృత్తాంతమును గూడ వినిపించుము. సీత కానందము కలుగురీతిని భాషింపుము' అనగా హనుమంతుడు లంకయందు ప్రవేశించెను. లంకావాసు లతనిని ఘనముగా సన్మానించినారు. విభీషణాదేశానుసార మతడు అశోక వనములో శింశుపా వృక్షము క్రింద కూర్చొని యున్న సీతామాతను సమీపించి ఆమెకు సాష్టాంగ నమస్కారమొనర్చి

## శ్రీ సీతారామాంజనేయాదుల అయోధ్యా ప్రయాణం

శ్రీరామచంద్రభగవానుడు సీతా లక్ష్మణ సుగ్రీవ విభీష ణాదులతో పుష్పక విమానముపై అయోధ్యా నగరమునకు పయన మయ్యెను. ప్రయాణం ముగియుసరికి రాముడు హనుమంతుని పిలచి "హనుమా! అయోధ్యచేరి భరతు డేమిచేయుచున్నాడో చూడుము. నా వియోగములో ప్రత్యేకక్షణము అతనికి కల్పసదృశముగా కనిపించుచుండును. నా సమాచార మతనికి వినిపించి అతని సమాచారము నాకు తెలియ జేయుము" అనగా విని హనుమంతుడు బయలుదేరెను.

## హనుమద్భరత సమాగమం

అయోధ్యలో భరతుడు శ్రీరామునికొర కెంతగా వేదన చెందు చున్నాడో వర్ణింపజాలము. మారుతి అతని స్థితి నంతనూ చూచెను. భరతుడు జటాజూటముతో కుశాసనాసీనుడై యుండెను. అతని శరీరము శుష్కించి పోయినది. కనులనుండి అశ్రువులు ప్రవహించుచున్నవి. అతని వదనమునుండి నిరంతరాయమానముగా రామనామ ముచ్చరింపబడు చున్నది. తన సమీపమున కెవరు వచ్చుచున్నదీ, ఎవరు పోవుచున్నదీ, ఏమి జరుగుచున్నదీ తెలియ నంతటి తన్మయత్వములో అతడుండెను. మారుతి అతని ధ్యానమును భంగపఱచుచూ "భరతా! ఎవరి విరహముతో నీవు దుఃఖించుచుంటివో, ఆ రామచంద్రభగవానుడు జానకీమాతతో లక్ష్మణ సుగ్రీవవిభీషణాదులతో కుశలముగా వచ్చుచున్నాడు" అనెను. అపారమైన అనిర్వచనీయానందమును కలుగజేయు మధురమైన మారుతి పలుకు లాలకించి భరతు డమందానంద భరితుడై, వెంటనే లేచి నిలిచి హనుమంతుని గాఢాలింగనము చేసికొనెను. మాటి మాటికీ

## శ్రీ సీతారామాంజనేయాదుల అయోధ్యా ప్రయాణం

శ్రీరామచంద్రభగవానుడు సీతా లక్ష్మణ సుగ్రీవ విభీషణాదులతో పుష్పక విమానముపై అయోధ్యా నగరమునకు పయనమయ్యెను. ప్రయాణం ముగియుసరికి రాముడు హనుమంతుని పిలచి "హనుమా! అయోధ్యచేరి భరతు డేమిచేయుచున్నాడో చూడుము. నా వియోగములో ప్రత్యేకక్షణము అతనికి కల్పసదృశముగా కనిపించుచుండును. నా సమాచార మతనికి వినిపించి అతని సమాచారము నాకు తెలియ జేయుము" అనగా విని హనుమంతుడు బయలుదేరెను.

## హనుమద్భరత సమాగమం

అయోధ్యలో భరతుడు శ్రీరామునికొర కెంతగా వేదన చెందుచున్నాడో వర్ణింపజాలము. మారుతి అతని స్థితి నంతనూ చూచెను. భరతుడు జటాజూటముతో కుశాసనాసీనుడై యుండెను. అతని శరీరము శుష్కించి పోయినది. కనులనుండి అశ్రువులు ప్రవహించుచున్నవి. అతని వదనమునుండి నిరంతరాయమానముగా రామనామ ముచ్చరింపబడు చున్నది. తన సమీపమున కెవరు వచ్చుచున్నదీ, ఎవరు పోవుచున్నదీ, ఏమి జరుగుచున్నదీ తెలియనంతటి తన్మయత్వములో అతడుండెను. మారుతి అతని ధ్యానమును భంగపఱచుచూ "భరతా! ఎవరి విరహముతో నీవు దుఃఖించుచుంటివో, ఆ రామచంద్రభగవానుడు జానకీమాతతో లక్ష్మణ సుగ్రీవవిభీషణాదులతో కుశలముగా వచ్చుచున్నాడు" అనెను. అపారమైన అనిర్వచనీయానందమును కలుగజేయు మధురమైన మారుతి పలుకు లాలకించి భరతు డమందానంద భరితుడై, వెంటనే లేచి నిలిచి హనుమంతుని గాఢాలింగనము చేసికొనెను. మాటి మాటికీ

మణిహారము నొకదానిని తీసి హనుమంతున కిచ్చినది. దానితో అందరూ జానకీదేవిని ప్రశంసింపసాగిరి. అత్యంత ప్రేమాదరములతో మారుతికూడ ఆ మాలను గ్రహించెను. కాని, ఉత్తరక్షణమందే అందరూ ఆశ్చర్యంగా అతనివైపు చూడసాగగా హనుమంతుడు ఆ హారములోని ఒక్కొక్క మణినే బ్రద్దలు చేయసాగెను. అతి జాగ్రత్తగా వాటిని పరీక్షించి [illegible] చేయుచుండెను. ఆ కార్యము నిరాటంకముగా జరుగుచునేయుండెను. అదిచూచి శ్రీరామచంద్రుడు మందస్మితము చేయుచుండెను. సీతాదేవి మోములో గాంభీర్య భావము గోచరించినది. భరత, లక్ష్మణ, శత్రుఘ్నులు చకితదృక్కులతో చూచుచున్నారు. కాని, సభాసదు లుండబట్టలేక "ఆంజనేయా! నీ వేమి చేయుచున్నావు? బహుమూల్యమైన మణులను నేలపాలు చేయకుము" అనిరి. అందులో ఒకడు బిగ్గరగా "ఆ! వానరలక్షణము లెక్కడికి పోవును? మణులవిలువ ఇతని కేమితెలియును?" అనెను.

అనేకులు కుపితులగుట, హేళన చేయుట చూచి హనుమంతుడు "సోదరులారా! మీ రెందులకు కోపగించుచుంటిరో తెలియుటలేదు. నే నీ మణులను పరీక్షించుచున్నాను. వీటిలో మహత్తర ప్రకాశమున్నది. ఇవి అత్యధిక మూల్యమునకు విక్రయించ బడును. వీటిని ధరించుటవలన సౌందర్య మధిక మగును. మహత్త్వద్యోతక విషయము లివియేనా? కాదు. ఏవస్తువునందు భగవద్దర్శనము కలుగునో అదియే మహత్త్వ పూర్ణమైన వస్తువు. ఈ మణులయందు భగవద్దర్శనము కలుగునో, కలుగదోయని నేను పరీక్షించుచున్నాను. నా కిందు భగవద్దర్శనము కాలేదు. వీటి ప్రకాశము నాకు అంధకార బంధురముగా కనిపించినది. ఇట్టి వీటితో నాకేమి ప్రయోజనము? ఇవన్నియు ఏదియో ఒకనాడు బ్రద్దలు కావలసినవి కనుకనే నేను వీటిని బ్రద్దలుచేసి పారవేసితిని" అనెను.

మణిహారము నొకదానిని తీసి హనుమంతున కిచ్చినది. దానితో అందరూ జానకీదేవిని ప్రశంసింపసాగిరి. అత్యంత ప్రేమాదరములతో మారుతికూడ ఆ మాలను గ్రహించెను. కాని, ఉత్తరక్షణమందే అందరూ ఆశ్చర్యంగా అతనివైపు చూడసాగగా హనుమంతుడు ఆ హారములోని ఒక్కొక్క మణినే బ్రద్దలు చేయసాగెను. అతి జాగ్రత్తగా వాటిని పరీక్షించి [illegible] పా[illegible]వేయు చుండెను. ఆ కార్యము నిరాటంకముగా జరుగుచునేయుండెను. అదిచూచి శ్రీరామచంద్రుడు మందస్మితము చేయుచుండెను. సీతాదేవి మోములో గాంభీర్య భావము గోచరించినది. భరత, లక్ష్మణ, శత్రుఘ్నులు చకితదృక్కులతో చూచుచున్నారు. కాని, సభాసదు లుండబట్టలేక "ఆంజనేయా! నీ వేమి చేయుచున్నావు? బహుమూల్యమైన మణులను నేలపాలు చేయకుము" అనిరి. అందులో ఒకడు బిగ్గరగా "ఆ! వానరలక్షణము లెక్కడికి పోవును? మణులవిలువ ఇతని కేమితెలియును?" అనెను.

అనేకులు కుపితులగుట, హేళన చేయుట చూచి హనుమంతుడు "సోదరులారా! మీ రెందులకు కోపగించుచుంటిరో తెలియుటలేదు. నే నీ మణులను పరీక్షించుచున్నాను. వీటిలో మహత్తర ప్రకాశమున్నది. ఇవి అత్యధిక మూల్యమునకు విక్రయించ బడును. వీటిని ధరించుటవలన సౌందర్య మధిక మగును. మహత్త్వద్యోతక విషయము లివియేనా? కాదు. ఏవస్తువునందు భగవద్దర్శనము కలుగునో అదియే మహత్త్వ పూర్ణమైన వస్తువు. ఈ మణులయందు భగవద్దర్శనము కలుగునో, కలుగదోయని నేను పరీక్షించుచున్నాను. నా కిందు భగవద్దర్శనము కాలేదు. వీటి ప్రకాశము నాకు అంధకార బంధురముగా కనిపించినది. ఇట్టి వీటితో నాకేమి ప్రయోజనము? ఇవన్నియు ఏదియో ఒకనాడు బ్రద్దలు కావలసినవి కనుకనే నేను వీటిని బ్రద్దలుచేసి పారవేసితిని" అనెను.

అంతయూ పూర్తి కావచ్చిననూ అతడు విస్తరివద్దనుండి లేవలేదు. జానకీమాత ఆశ్చర్య సాగరములో మున్కలు వేయుచున్నది. ఏమియు తోచక శ్రీరాముని స్మరించినది. తక్షణమే యామెకు - హనుమంతుని వేషములో స్వయముగా శంకరభగవానుడే భుజించుచుండుట కానుపించినది. ప్రళయకాలమున యావ ద్విశ్వమునూ భక్షించివైచు మహాకాలునకు గూడ కాలుడైన హనుమంతుని ఉదరము ఈ పదార్థములతో నిండునా? ఆమె శ్రద్ధాభక్తులతో హనుమంతుని స్తుతించినది. హనుమంతుని వెనుకకు వెళ్ళి అతని శిరస్సుపై "ఓం నమశ్శివాయ" అని వ్రాసి, శేషించిన స్వల్ప పదార్థములనూ వడ్డించినది. దానితో అతడు సంతృప్తి చెందెను. ఈ రీతిగా సీతామాత కూడా హనుమంతుడు శివావతార మూర్తిగా అంగీకరించినది.

## చిటికెల - ఆంజనేయస్వామి

శ్రీరామచంద్రునకు హనుమంతుడే సమస్తోపచారములూ చేయుచుండెను. మరెవ్వరికినీ ఎంతమాత్రమునూ అవకాశ మిచ్చుట లేదు. సేవాకార్యము లన్నియూ అతిజాగరూకతతో నిర్వహించు చుండెను. భరత, లక్ష్మణ, శత్రుఘ్నులు కూడ రామచంద్రుని సేవింప తహతహలాడుచున్నారు. చిట్టచివరకు వారందరూ కలిసి ఒక ఉపాయ మాలోచించినారు. తదనుసారము రఘునాథునికొక క్రొత్తదినచర్య నేర్పాటు చేసినారు. అందులో, భగవానునికి ఏ సేవను ఎవరు చేయవలె నన్న విషయము నిర్ణయము కావలెను. మనమందరము మన కార్యములు మన సమయములు నిర్ణయించుకొనవలెను. మనము హనుమంతునకేమియు అవకాశ మీయరాదు. ప్రణాళిక ఏకగ్రీవముగా అంగీకరింపబడినది. సీతామాత ద్వారా శ్రీరామచంద్రులకు విషయము సర్వస్వము నివేదింపబడెను. అది చూచి భగవానుడు మందస్మితము చేసి దానిని హనుమంతునకు

అంతయూ పూర్తి కావచ్చిననూ అతడు విస్తరివద్దనుండి లేవలేదు. జానకీమాత ఆశ్చర్య సాగరములో మున్కలు వేయుచున్నది. ఏమియు తోచక శ్రీరాముని స్మరించినది. తక్షణమే యామెకు - హనుమంతుని వేషములో స్వయముగా శంకరభగవానుడే భుజించుచుండుట కానుపించినది. ప్రళయకాలమున యావ ద్విశ్వమునూ భక్షించివైచు మహాకాలునకు గూడ కాలుడైన హనుమంతుని ఉదరము ఈ పదార్థములతో నిండునా? ఆమె శ్రద్ధాభక్తులతో హనుమంతుని స్తుతించినది. హనుమంతుని వెనుకకు వెళ్ళి అతని శిరస్సుపై "ఓం నమశ్శివాయ" అని వ్రాసి, శేషించిన స్వల్ప పదార్థములనూ వడ్డించినది. దానితో అతడు సంతృప్తి చెందెను. ఈ రీతిగా సీతామాత కూడా హనుమంతుడు శివావతార మూర్తిగా అంగీకరించినది.

## చిటికెల - ఆంజనేయస్వామి

శ్రీరామచంద్రునకు హనుమంతుడే సమస్తోపచారములూ చేయుచుండెను. మరెవ్వరికినీ ఎంతమాత్రమునూ అవకాశ మిచ్చుట లేదు. సేవాకార్యము లన్నియూ అతిజాగరూకతతో నిర్వహించు చుండెను. భరత, లక్ష్మణ, శత్రుఘ్నులు కూడ రామచంద్రుని సేవింప తహతహలాడుచున్నారు. చిట్టచివరకు వారందరూ కలిసి ఒక ఉపాయ మాలోచించినారు. తదనుసారము రఘునాథునికొక క్రొత్తదినచర్య నేర్పాటు చేసినారు. అందులో, భగవానునికి ఏ సేవను ఎవరు చేయవలె నన్న విషయము నిర్ణయము కావలెను. మనమందరము మన కార్యములు మన సమయములు నిర్ణయించుకొనవలెను. మనము హనుమంతునకేమియు అవకాశ మీయరాదు. ప్రణాళిక ఏకగ్రీవముగా అంగీకరించబడినది. సీతామాత ద్వారా శ్రీరామచంద్రులకు విషయము సర్వస్వము నివేదింపబడెను. అది చూచి భగవానుడు మందస్మితము చేసి దానిని హనుమంతునకు

ఎవరైననూ వెళ్ళి, హనుమంతునివలన భగవత్సేవలోతమ కేర్పడుచున్న ఆటంకములను తెలియజేసి నప్పటికినీ కూడా శ్రీరామచంద్రుడు వాటినన్నిటినీ శ్రద్ధగా విని, ముద్దుగా చిరునవ్వు లొలికించుచుండెడివాడే గాని, హనుమంతుని మందలించెడి వాడు మాత్రము కాదు. లక్ష్మణ, శత్రుఘ్నులు భయపడినారు. చివరకు సీతామాత మనవిపై భగవానుడు పూర్వ ప్రణాళికనే అమలులోనికి తీసుకొని వచ్చెను. ఆంజనేయు డాదిలో వలెనే నిరంతరము రామసేవ చేసుకొనుచున్నాడు.

## మహాతాత్త్వికుడు మారుతి

భరతశత్రుఘ్నాదు లందరకు శ్రీరామచంద్రుడు హనుమంతునే అత్యధికముగా ప్రేమించు చున్నాడన్న భావ మేర్పడెను. అది సత్యము కూడ. వారేమైనా ప్రభువ ్రనకు చెప్ప దలచినచో హనుమంతుని ద్వారానే చెప్పవలసి వచ్చుచుండెను. హనుమంతుడు స్వయముగా సీతారాములను ప్రశ్నించుచుండెడివాడు. జీవాత్మ పరమాత్మల విషయమైన తత్త్వజ్ఞానమును పొందుచుండెడివాడు. భగవాను డతని కనేక పర్యాయములు తత్త్వజ్ఞానము నుపదేశించు చుండెడివాడు. వేదాంత రహస్యముల నతడు హనుమంతునకు సంపూర్ణముగా వివరించి చెప్పెను. అధ్యాత్మ రామాయణమందలి ప్రాథమిక ప్రసంగము లిట్టివే. కృష్ణావతారములో భగవానుడు అర్జున, ఉద్ధవుల కుపదేశించినట్లు బ్రహ్మాండ పురాణమందు వర్ణింపబడెను. హనుమంతుడు 'జ్ఞానమూర్తి' యను విషయమున కనేక ప్రసంగములు ప్రమాణముగా నున్నవి. సాక్షాత్తూ శంకరుని విషయములో ఇది ఆశ్చర్యకరమా!

అత్యధికముగా సేవించుచున్న హనుమంతుని చేరి భగవానుడు - " హనుమంతా! నీవు నా స్వరూపానివి. ఇంతగా సేవ

ఎవరైననూ వెళ్ళి, హనుమంతునివలన భగవత్సేవలోతమ కేర్పడుచున్న ఆటంకములను తెలియజేసి నప్పటికనీ కూడా శ్రీరామచంద్రుడు వాటినన్నిటనీ శ్రద్ధగా విని, ముద్దుగా చిరునవ్వు లొలికించుచుండెడివాడే గాని, హనుమంతుని మందలించెడి వాడు మాత్రము కాదు. లక్ష్మణ, శత్రుఘ్నులు భయపడినారు. చివరకు సీతామాత మనవిపై భగవానుడు పూర్వ ప్రణాళికనే అమలులోనికి తీసుకొని వచ్చెను. ఆంజనేయు డాదిలో వలెనే నిరంతరము రామసేవ చేసుకొనుచున్నాడు.

## మహోతాత్త్వికుడు మారుతి

భరతశత్రుఘ్నాదు లందరకు శ్రీరామచంద్రుడు హనుమంతునే అత్యధికముగా ప్రేమించు చున్నాడన్న భావ మేర్పడెను. అది సత్యము కూడ. వారేమైనా ప్రభువ్రునకు చెప్ప దలచినచో హనుమంతుని ద్వారానే చెప్పవలసి వచ్చుచుండెను. హనుమంతుడు స్వయముగా సీతారాములను ప్రశ్నించుచుండెడివాడు. జీవాత్మ పరమాత్మల విషయమైన తత్త్వజ్ఞానమును పొందుచుండెడివాడు. భగవాను డతని కనేక పర్యాయములు తత్త్వజ్ఞానము నుపదేశించు చుండెడివాడు. వేదాంత రహస్యముల నతడు హనుమంతునకు సంపూర్ణముగా వివరించి చెప్పెను. అధ్యాత్మ రామాయణమందలి ప్రాథమిక ప్రసంగము లిట్టివే. కృష్ణావతారములో భగవానుడు అర్జున, ఉద్ధవుల కుపదేశించినట్లు బ్రహ్మాండ పురాణమందు వర్ణింపబడెను. హనుమంతుడు 'జ్ఞానమూర్తి' యను విషయమున కనేక ప్రసంగములు ప్రమాణముగా నున్నవి. సాక్షాత్తూ శంకరుని విషయములో ఇది ఆశ్చర్యకరమా!

అత్యధికముగా సేవించుచున్న హనుమంతుని చేరి భగవానుడు - " హనుమంతా! నీవు నా స్వరూపానివి. ఇంతగా సేవ

స్మృతి తప్పి పడిపోయెను. ఆ మూర్ఛలో - అత డయోధ్యయం దున్నట్లును, శ్రీరామచంద్రుడు సరయూ తీరములో యాగము చేయుచున్నట్లును, బ్రహ్మాదులాతనిని స్తుతించుచున్నట్లును, నారదాది ఋషిగణము వీణావేణుమృదంగములు మ్రోయించుచు భగవానుని గుణగణములను గానము చేయుచున్నట్లును చూచెను. ఆ శ్యామసుందరుని అఖిల లోకాశ్చర్యకర దివ్య మధుర సౌందర్యమును చూచి సుబాహువు ముగ్ధుడై అదేస్థితియందు చాలా సేపుండిపోయెను. మూర్ఛనుండి తెప్పరిల్లిన మీదట అతని అజ్ఞానము నాశనమైనది. ఒక మహర్షి శాపగాథను వినిపించి హనుమన్మహిమను గానము చేసి- 'మహాత్మా! మీ చరణస్పర్శ వలన నాకు రామతత్త్వజ్ఞానము కలిగినది. జరిగిన దానికి నన్ను క్షమించు' డనుచు, యుద్ధము మానివేసి అమూల్యమైన కాన్కలతో అయోధ్యా నగరము చేరి శ్రీరామ యాగములో సేవలు చేయవలెనని భావించుకొని హనుమదాదులను పూజించి యాగాశ్వముతో పురోగమించెను.

## శ్రీ శివాంజనేయ సంగ్రామము

తదుపరిని యా యాగాశ్వము శివ భక్త శిరోమణి, దేవ పురాధీశ్వరుడు అయిన వీరమణిచే బంధింపబడెను. అంత, భయంకర యుద్ధమైనది. వీరమణి భక్తికి ప్రసన్నుడై శంకరభగవానుడు స్వయముగా నాతని పక్షమున యుద్ధము చేసెను. శత్రుఘ్న, పుష్కలాది వీరులందరూ మూర్ఛితులై మృతప్రాయులైపోయిరి. హనుమంతుడు మాత్రమే యుద్ధము చేయుచుండెను. అంతయు శివలీలయే కదా! ఇటు భక్తుని పక్షమును, అటు భగవంతుని పక్షమును కూడ వహించి అతడే యుద్ధము చేయుచుండెను. ఇరు పక్షముల యందున్న వాడునూ శంకరుడే అగుట వలన

స్మృతి తప్పి పడిపోయెను. ఆ మూర్ఛలో - అత డయోధ్యయం దున్నట్లును, శ్రీరామచంద్రుడు సరయూ తీరములో యాగము చేయుచున్నట్లును, బ్రహ్మాదులాతనిని స్తుతించుచున్నట్లును, నారదాది ఋషిగణము వీణావేణుమృదంగములు మ్రోయించుచు భగవానుని గుణగణములను గానము చేయుచున్నట్లును చూచెను. ఆ శ్యామసుందరుని అఖిల లోకాశ్చర్యకర దివ్య మధుర సౌందర్యమును చూచి సుబాహువు ముగ్ధుడై అదేస్థితియందు చాలా సేపుండిపోయెను. మూర్ఛనుండి తెప్పరిల్లిన మీదట అతని అజ్ఞానము నాశనమైనది. ఒక మహర్షి శాపగాథను వినిపించి హనుమన్మహిమను గానము చేసి- 'మహాత్మా! మీ చరణస్పర్శ వలన నాకు రామతత్త్వజ్ఞానము కలిగినది. జరిగిన దానికి నన్ను క్షమించు' డనుచు, యుద్ధము మానివేసి అమూల్యమైన కాన్కలతో అయోధ్యా నగరము చేరి శ్రీరామ యాగములో సేవలు చేయవలెనని భావించుకొని హనుమదాదులను పూజించి యాగాశ్వముతో పురోగమించెను.

## శ్రీ శివాంజనేయ సంగ్రామము

తదుపరిని యీ యాగాశ్వము శివ భక్త శిరోమణి, దేవ పురాధీశ్వరుడు అయిన వీరమణిచే బంధింపబడెను. అంత, భయంకర యుద్ధమైనది. వీరమణి భక్తికి ప్రసన్నుడై శంకరభగవానుడు స్వయముగా నాతని పక్షమున యుద్ధము చేసెను. శత్రుఘ్న, పుష్కలాది వీరులందరూ మూర్ఛితులై మృతప్రాయులైపోయిరి. హనుమంతుడు మాత్రమే యుద్ధము చేయుచుండెను. అంతయు శివలీలయే కదా! ఇటు భక్తుని పక్షమును, అటు భగవంతుని పక్షమును కూడ వహించి అతడే యుద్ధము చేయుచుండెను. ఇరు పక్షముల యందున్న వాడునూ శంకరుడే అగుట వలన

గణములతో వీరిని రక్షించుచుండుము. నేను ద్రోణగిరిచేరి ఓషధులు తీసుకొని వచ్చెదను. దేవతలు వ్యతిరేకించి అక్కడ కూడ యుద్ధము చేయవలసి వచ్చినచో మరలి వచ్చుటలో ఆలస్యము కావచ్చును. అంతవరకూ నీ వీ వీరులకు హాని కలుగకుండ చూడుము" అని హనుమంతుడు కోరగా, శంకరు డందుల కంగీకరించెను. అంత మారుతి మనోవేగమున ద్రోణాద్రి వైపు పురోగమించెను.

నిర్ణీతస్థలమును చేరుకొని హనుమంతుడు తన వాలముతో ద్రోణగిరిని చుట్టబెట్టి వూడబెరికి అక్కడ నుండి తిరిగి రానున్న సమయములో తద్రక్షకులైన దేవత లతనిపై దండెత్తిరి.

కాని, హనుమద్వేగపరాక్రమములముందు వారు నిలువ జాలక పారిపోయిరి. వానరుడొకడు ద్రోణాద్రిని పెల్లగించు కొనిపోవుచున్నాడనియు, తమ ఆయుధములేమియు అతనిపై పనిచేయలేదనియు వారు పోయి మహేంద్రునితో విన్నవించు కొనిరి. అది విని భయభీతుడైన మహేంద్రుడు కులగురువగు బృహస్పతిని సమీపించి ఉపాయము చెప్పు డనెను. అంత బృహస్పతి హనుమంతుని బలపరాక్రమ అద్భుత ప్రభావములను వర్ణించి అతనిని ప్రసన్నుని చేసుకొనుమనెను. ఆ తరువాత బృహస్పతి ఇంద్రునీ, దేవతలనూ వెంటబెట్టుకొని హనుమంతుని దగ్గరకు వచ్చెను. జరిగిన అపరాధమునకు క్షమాపణకోరి మహేంద్రుడు హనుమ దభిలాష నెరవేరునని వరమిచ్చి అతనికి మృతసంజీవినీ ఓషధి నిచ్చెను. దానిని తీసికొని హనుమంతుడు రణస్థలము చేరుకొని, మరణించి పడియున్న పుష్కరుని సమీపించి- "నేను మనోవాక్కర్మభిః శ్రీ రామచంద్ర భగవానునినే ధ్యానించు చున్నచో, ఆయన యాదేశమునే పాలించుచున్నచో, నా దృష్టిలో తదతిరిక్తమైన వస్తువే

గణములతో వీరిని రక్షించుచుండుము. నేను ద్రోణగిరిచేరి ఓషధులు తీసుకొని వచ్చెదను. దేవతలు వ్యతిరేకించి అక్కడ కూడ యుద్ధము చేయవలసి వచ్చినచో మరలి వచ్చుటలో ఆలస్యము కావచ్చును. అంతవరకూ నీ వీ వీరులకు హాని కలుగకుండ చూడుము'' అని హనుమంతుడు కోరగా, శంకరు డందుల కంగీకరించెను. అంత మారుతి మనోవేగమున ద్రోణాద్రి వైపు పురోగమించెను.

నిర్ణీతస్థలమును చేరుకొని హనుమంతుడు తన వాలముతో ద్రోణగిరిని చుట్టబెట్టి వూడబెరికి అక్కడ నుండి తిరిగి రానున్న సమయములో తద్రక్షకులైన దేవత లతనిపై దండెత్తిరి.

కాని, హనుమద్వేగపరాక్రమములముందు వారు నిలువ జాలక పారిపోయిరి. వానరుడొకడు ద్రోణాద్రిని పెల్లగించు కొనిపోవుచున్నాడనియు, తమ ఆయుధములేమియు అతనిపై పనిచేయలేదనియు వారు పోయి మహేంద్రునితో విన్నవించు కొనిరి. అది విని భయభీతుడైన మహేంద్రుడు కులగురువగు బృహస్పతిని సమీపించి ఉపాయము చెప్పు డనెను. అంత బృహస్పతి హనుమంతుని బలపరాక్రమ అద్భుత ప్రభావములను వర్ణించి అతనిని ప్రసన్నుని చేసుకొనుమనెను. ఆ తరువాత బృహస్పతి ఇంద్రునీ, దేవతలనూ వెంటబెట్టుకొని హనుమంతుని దగ్గరకు వచ్చెను. జరిగిన అపరాధమునకు క్షమాపణకోరి మహేంద్రుడు హనుమ దభిలాష నెరవేరునని వరమిచ్చి అతనికి మృతసంజీవినీ ఓషధి నిచ్చెను. దానిని తీసికొని హనుమంతుడు రణస్థలము చేరుకొని, మరణించి పడియున్న పుష్కరుని సమీపించి- ''నేను మనోవాక్కర్మభిః శ్రీ రామచంద్ర భగవానునినే ధ్యానించు చున్నచో, ఆయన యాదేశమునే పాలించుచున్నచో, నా దృష్టిలో తదతిరిక్తమైన వస్తువే

యాగాంతమున శ్రీరామచంద్రుడు సమస్త వానర భల్లూక ములకు స్వస్థానములకు మరలిపోవ అనుమతిని ప్రసాదించెను. ఆ సమయములో హనుమంతుని వంతుకూడ వచ్చెను. అతడు శ్రీరామచరణారవిందములపైబడి ప్రార్థించుచూ "ప్రభూ! నేను మీ పాదములచెంతనే యుందును" అని కోరగా, అది విని భగవాను డంగీకరించెను. హనుమంతుని వంటి భక్తశిఖామణులను భగవానుడు విడువగలడా! కాని, అనతి కాలములోనే -

## శ్రీరామ నిర్యాణము

భగవానుడు తన అవతారమును చాలించుసమయము సమీపించుట గుర్తించి హనుమంతుని పిలిచి- "హనుమంతా! నేను స్వధామమునకు వెడలిపోవుచున్నాను. నీవు దుఃఖింపకుము. నీ కతి ప్రియమైన భూలోకము నందే నివసించుచూ ప్రేమ, జ్ఞాన విషయములను ప్రచారము చేయుము. నీవు స్మరించినపుడు నేను ప్రత్యక్షమయ్యేదను. నా గాథను గానము చేయు ప్రదేశములందు నీవుండుచుండుము. నేను నీకు భిన్నముగా నుండను. ఇదంతయూ లీలామాత్రమే" అనగా, మారుతి ముకుళితహస్తుడై- "ప్రభూ! నీ నామ సంకీర్తన జరుగుచోట, నీ లీలలు గానము చేయబడుచోట నే నవశ్యము ఉందును. అదే నా జీవితమున కాధారము" అనగా విని, భగవానుడు ప్రసన్నుడాయెను. ఇట్టి ప్రసంగమే మరొకచోట రాగా శ్రీరామచంద్రుడు "ఆంజనేయా! నీవు నాకు చేసిన ఒక్కొక్క ఉపకారమునకు ప్రత్యుపకారముగా నా సర్వస్వము సమర్పణ చేసిననూ నీ ఋణము తీరదు. నేను నీకు ప్రత్యుపకారము చేయజాలనుకూడ. నీకు జీవితమం దెన్నడూ ప్రత్యుపకారావశ్యకత రాకుండునుగాక! ఏమన, విపత్తుల యందే మానవుడు ప్రత్యుపకార పాత్రుడగును" అనెను. తదనంతరము శ్రీరామచంద్రుడు తన అవతారమును చాలించెను. కాని, ఆయన భక్తుడైన శంకర భగవానుల లీల మాత్రము పూర్ణము కాలేదు.

యాగాంతమున శ్రీరామచంద్రుడు సమస్త వానర భల్లూకములకు స్వస్థానములకు మరలిపోవ అనుమతిని ప్రసాదించెను. ఆ సమయములో హనుమంతుని వంతుకూడ వచ్చెను. అతడు శ్రీరామచరణారవిందములపైబడి ప్రార్థించుచూ "ప్రభూ! నేను మీ పాదములచెంతనే యుందును" అని కోరగా, అది విని భగవానుడంగీకరించెను. హనుమంతుని వంటి భక్తశిఖామణులను భగవానుడు విడువగలడా! కాని, అనతి కాలములోనే -

## శ్రీరామ నిర్యాణము

భగవానుడు తన అవతారమును చాలించుసమయము సమీపించుట గుర్తించి హనుమంతుని పిలిచి- "హనుమంతా! నేను స్వధామమునకు వెడలిపోవుచున్నాను. నీవు దుఃఖింపకుము. నీ కతి ప్రియమైన భూలోకము నందే నివసించుచూ ప్రేమ, జ్ఞాన విషయములను ప్రచారము చేయుము. నీవు స్మరించినపుడు నేను ప్రత్యక్షమయ్యెదను. నా గాథను గానము చేయు ప్రదేశములందు నీవుండుచుండుము. నేను నీకు భిన్నముగా నుండను. ఇదంతయూ లీలామాత్రమే" అనగా, మారుతి ముకుళితహస్తుడై- "ప్రభూ! నీ నామ సంకీర్తన జరుగుచోట, నీ లీలలు గానము చేయబడుచోట నే నవశ్యము ఉందును. అదే నా జీవితమున కాధారము" అనగా విని, భగవానుడు ప్రసన్నుడాయెను. ఇట్టి ప్రసంగమే మరొకచోట రాగా శ్రీరామచంద్రుడు "ఆంజనేయా! నీవు నాకు చేసిన ఒక్కొక్క ఉపకారమునకు ప్రత్యుపకారముగా నా సర్వస్వము సమర్పణ చేసిననూ నీ ఋణము తీరదు. నేను నీకు ప్రత్యుపకారము చేయజాలనుకూడ. నీకు జీవితమం దెన్నడూ ప్రత్యుపకారావశ్యకత రాకుండునుగాక! ఏమన, విపత్తుల యందే మానవుడు ప్రత్యుపకార పాత్రుడగును" అనెను. తదనంతరము శ్రీరామచంద్రుడు తన అవతారమును చాలించెను. కాని, ఆయన భక్తుడైన శంకర భగవానుల లీల మాత్రము పూర్ణము కాలేదు.

తన యందే భగవానుని కత్యధిక ప్రేమగలదనియు అందరికన్న తానే అందగత్తెననియు ఆమెకు గర్వమున్నది. ఆమాట ఈమాట జరుగుచుండగా ఒకనా డామె- "ప్రభూ! సీతాదేవి నా కన్న అందమైనదా?" అన్నది. భగవానుడు తాత్కాలికముగా మౌనము వహించెను. మహేంద్రుని వజ్రమును తిరస్కరించితినన్న గర్వము సుదర్శన చక్రమునకు కూడ కలిగెను. 'నా సహకారమువలననే గదా! శ్రీకృష్ణుడు మహేంద్రుని జయింప గలిగె' నని. గరుత్మంతుడు కూడ అహంకారముతో ఉండెను. ఈ ముగ్గురకు గర్వభంగము చేయవలె నని భగవానుడు నిశ్చయించుకొనెను. "నావారై కూడా వీరు గర్వించుచున్నారే! ఇది నేను సహింపరాని" దని భగవానుడనుకొనెను.

## గరుడగర్వభంగం

అనంతరము భగవానుడు గరుడుని పిలచి -" గరుడా! మన ఉద్యానవనము లోనికి వానర మొకటి వచ్చినదట. దానిని పట్టుకొనిరమ్ము. ఒక్కడివే తీసికొని రాగలవను ధైర్యమున్నచో ఏకాకివిగనే వెళ్ళుము. లేనిచో సేనను కూడ తీసికొని వెళ్ళుము" అనెను. దానితో గరుత్మంతుని మనస్సు లో అనేక భావము లుదయించినవి. "సామాన్య వానరమును పట్టి తీసికొని రమ్మని నాయంతటివానిని పంపుచూ, భగవానుడు సైన్యమును కూడ తీసికొని వెళ్ళుమనుచున్నాడే? ఇది నా కెంతటి అవమానకర విషయము? నేనా వానరమును చూర్ణము చేసెదను" అనుకొని గరుత్మంతు డొంటరిగానే ఉద్యానవనమునకు వెళ్ళెను. అక్కడ హనుమంతుడు పండ్లుతినుచూ రామనామ జపమునందు తన్మయుడైయుండెను. గరుడు డతనిని గద్దించి తీసికొని వెళ్ళవలెనని ప్రయత్నించెను. కాని, మారుతి కదలలేదు. దానితో గరుత్మంతుడు విరుచుకొనిపడుసరికి బాలకులు చిన్న చిన్న పిట్టలతో ఆడుకొనునట్లుగా హనుమంతు

తన యందే భగవానుని కత్యధిక ప్రేమగలదనియు అందరికన్న తానే అందగత్తెననియు ఆమెకు గర్వమున్నది. ఆమాట ఈమాట జరుగు చుండగా ఒకనా డామె- "ప్రభూ! సీతాదేవి నా కన్న అందమైనదా?" అన్నది. భగవానుడు తాత్కాలికముగా మౌనము వహించెను. మహేంద్రుని వజ్రమును తిరస్కరించితినన్న గర్వము సుదర్శన చక్రమునకు కూడ కలిగెను. 'నా సహకారమువలననే గదా! శ్రీకృష్ణుడు మహేంద్రుని జయింప గలిగె' నని, గరుత్మంతుడు కూడ అహంకారముతో ఉండెను. ఈ ముగ్గురకు గర్వభంగము చేయవలె నని భగవానుడు నిశ్చయించుకొనెను. "నావారై కూడా వీరు గర్వించుచున్నారే! ఇది నేను సహింపరాని" దని భగవానుడనుకొనెను.

## గరుడగర్వభంగం

అనంతరము భగవానుడు గరుడుని పిలచి -" గరుడా! మన ఉద్యానవనము లోనికి వానర మొకటి వచ్చినదట. దానిని తీసుకొనిరమ్ము. ఒక్కడివే తీసికొని రాగలవను ధైర్యమున్నచో ఏకాకివిగనే వెళ్ళుము. లేనిచో సేనను కూడ తీసికొని వెళ్ళుము" అనెను. దానితో గరుత్మంతుని మనస్సు లో అనేక భావము లుదయించినవి. "సామాన్య వానరమును పట్టి తీసికొని రమ్మని నాయంతటివానిని పంపుచూ, భగవానుడు సైన్యమును కూడ తీసికొని వెళ్ళుమనుచున్నాడే? ఇది నా కెంతటి అవమానకర విషయము? నేనా వానరమును చూర్ణము చేసెదను" అనుకొని గరుత్మంతు డొంటరిగానే ఉద్యానవనమునకు వెళ్ళెను. అక్కడ హనుమంతుడు పండ్లుతినుచూ రామనామ జపమునందు తన్మయుడైయుండెను. గరుడు డతనిని గద్దించి తీసికొని వెళ్ళవలెనని ప్రయత్నించెను. కాని, మారుతి కదలలేదు. దానితో గరుత్మంతుడు విరుచుకొనిపడుసరికి బాలకులు చిన్న చిన్న పిట్టలతో ఆడుకొనునట్లుగా హనుమంతు

"గరుడా! ఈ పర్యాయమువెళ్ళి ఆ వానరునితో నీ ఇష్టదైవము శ్రీరామచంద్రుడు నిన్ను పిలుచుచున్నా డని చెప్పుము. త్వరగా వెళ్లుము. అతనిని నీ వెంట తీసుకొని రావలెనుసుమా! అతడీ పర్యాయము నిన్నేమియూ అనడు సరికదా, అవశ్యము ఆదరించును" అని శ్రీకృష్ణభగవాను డుపదేశింపగా గరుడుడు వెళ్లుటకు భయపడిననూ, తన గమనశక్తి ప్రదర్శించవలెనను యోచనతో పయనమాయెను. అంత కృష్ణభగవానుడు సత్యభామాదేవిని పిలిచి, "సఖీ! భక్తాగ్ర గణ్యుడైన ఆంజనేయుడు వచ్చు చున్నాడు. మన మిప్పుడు సీతా రాఘులము కావలెను. నీవు సీత రూపములో రావలెను" అనుచూ, సుదర్శనుని పిలిచి - " సుదర్శనా! జాగ్రత్తగా కావలా కాయుము. ద్వారకలోని కెవ్వరునూ ప్రవేశించరాదు" అనెను. సుదర్శనుడు కావలా కాయు చుండెను. సత్యభామా దేవి సర్వాలంకృతయై నిజ సౌందర్య గర్వమత్తయై వచ్చికూర్చున్నది. శ్రీకృష్ణభగవానుడు కోదండపాణియై రామ భద్రుడుగా ఆసీను డాయెను.

ఈ పర్యాయము గరుత్మంతు నకు హనుమంతుని సమీపముగా వెళ్ళుటకు ధైర్యము చాలలేదు. అతడు దూరమందే నిలచి "అంజనేయా! శ్రీరామచంద్రులు నిన్ను శీఘ్రమే పిలుచుకొని రమ్మనినారు. నీవు నాతో రాలేవేని నా వీపుపై కూర్చున్నచో నిన్ను నా వెంట సునాయాసముగా తీసుకొని వెళ్ళగలను" అనగా, హనుమంతు డానందముతో "ఎంతటి అదృష్టము? నా రామచంద్ర ప్రభువు నన్ను తీసుకొని రమ్మన్నారా! నీవు వెళ్ళుము. నేనిదే వచ్చుచున్నాను" అనెను. "ఏమి టితని లా అనుచున్నాడు? నా వెనుక వచ్చుచో ఎంత అలస్యముగా వచ్చునో తెలియదు" అనుకొనెనేగాని హనుమంతునితో ఏమనుటకునూ అతనికి ధైర్యము చాలక బయలుదేరెను.

"గరుడా! ఈ పర్యాయమువెళ్ళి ఆ వానరునితో నీ ఇష్టదైవము శ్రీరామచంద్రుడు నిన్ను పిలుచుచున్నా డని చెప్పుము. త్వరగా వెళ్లుము. అతనిని నీ వెంట తీసుకొని రావలెనుసుమా! అతడీ పర్యాయము నిన్నేమియూ అనడు సరికదా, అవశ్యము ఆదరించును" అని శ్రీకృష్ణభగవాను డుపదేశింపగా గరుడుడు వెళ్లుటకు భయపడిననూ, తన గమనశక్తి ప్రదర్శించవలెనను యోచనతో పయనమాయెను. అంత కృష్ణభగవానుడు సత్యభామాదేవిని పిలిచి, "సఖీ! భక్తాగ్ర గణ్యుడైన ఆంజనేయుడు వచ్చు చున్నాడు. మన మిప్పుడు సీతా రాఘులము కావలెను. నీవు సీత రూపములో రావలెను' అనుచూ, సుదర్శనుని పిలిచి - " సుదర్శనా! జాగ్రత్తగా కావలా కాయుము. ద్వారకలోని కెవ్వరునూ ప్రవేశించరాదు" అనెను. సుదర్శనుడు కావలా కాయు చుండెను. సత్యభామా దేవి సర్వాలంకృతయై నిజ సౌందర్య గర్వమత్తయై వచ్చికూర్చున్నది. శ్రీకృష్ణభగవానుడు కోదండపాణియై రామ భద్రుడుగా ఆసీను డాయెను.

ఈ పర్యాయము గరుత్మంతు నకు హనుమంతుని సమీపముగా వెళ్ళుటకు ధైర్యము చాలలేదు. అతడు దూరమందే నిలచి "ఆంజనేయా! శ్రీరామచంద్రులు నిన్ను శీఘ్రమే పిలుచుకొని రమ్మనినారు. నీవు నాతో రాలేవేని నా వీపుపై కూర్చున్నచో నిన్ను నా వెంట సునాయాసముగా తీసుకొని వెళ్ళగలను" అనగా, హనుమంతు డానందముతో "ఎంతటి అదృష్టము? నా రామచంద్ర ప్రభువు నన్ను తీసుకొని రమ్మన్నారా! నీవు వెళ్ళుము. నేనిదే వచ్చుచున్నాను" అనెను. "ఏమి టితని నిలా అనుచున్నాడు? నా వెనుక వచ్చుచో ఎంత ఆలస్యముగా వచ్చునో తెలియదు" అనుకొనెనేగాని హనుమంతునితో ఏమనుటకునూ అతనికి ధైర్యము చాలక బయలుదేరెను.

హనుమంతునియందు నామమాత్రమునకైననూ గర్వము లేదు. అతని జీవితములో ఎన్నడునూ గర్వము లేకపోవుటవలననే భగవానుడు తన భక్తులకు కలుగు గర్వముల నతనిద్వారా భంగపరచు చుండెడివాడు.

## అర్జున గర్వభంగము

అర్జునునకు కూడా తన విలువిద్యా బలముపై గర్వ ముండెడిది. సంభాషణలో ఒకనా డర్జునుడు శ్రీకృష్ణునితో-"మాధవా! రామావతారమందు సేతునిర్మాణమునకు నీవు పెద్ద ప్రణాళిక ఎందుల కేర్పాటు చేసినావు? బాణములతోనే వంతెన కట్టియుండిన సరిపోయెడిది కదా! పాపము, వానరులు నానా యాతనలు పడినారు'' అనెను. దానికి భగవానుడు నవ్వుతూనే "సరే అర్జునా! నీవు సముద్రముపై ఒక చిన్న భాగమందు బాణములతో వంతెనకట్టుము. ఆపై జరుగునది నేను చూపించెదను'' అనెను. అర్జునుడు వెనువెంటనే బాణములతో వంతెన కట్టివేసెను.

శ్రీకృష్ణ భగవానుడు హనుమంతుని స్మరించుటతో అతడు ప్రత్యక్షమాయెను. భగవ దాదేశానుసార మతడు బాణముల వంతెనమీదకు ఎక్కెను. అత డడుగుతీసి అడుగు వేయకమునుపే వంతెన టపటపలాడుచూ కూలిపోసాగెను. దానితో అర్జునుడు తలదించెను. భగవానుని వీపుమీదనుండి రక్తము స్రవించుచున్నది. అర్జును డదియేమని అడుగగా ''నా వీపును వంతెన కాధారముగా ఉంచియుండనిచో వంతెనతో సహా హనుమంతు డీపాటికే క్రిందకు దిగబడి పోయెడివాడు. దానివలన నీ కపఖ్యాతి కలుగు''నని సమాధానమిచ్చుచూ భగవానుడు "అర్జునా! మారుతివంటి మహా బలశాలు రెందరో వంతెనమీదనుండి నడచి వెళ్ళవలెనుకదా!

హనుమంతునియందు నామమాత్రమునకైననూ గర్వము లేదు. అతని జీవితములో ఎన్నడునూ గర్వము లేకపోవుటవలననే భగవానుడు తన భక్తులకు కలుగు గర్వముల నతనిద్వారా భంగపరచు చుండెడివాడు.

## అర్జున గర్వభంగము

అర్జునునకు కూడా తన విలువిద్యా బలముపై గర్వ ముండెడిది. సంభాషణలో ఒకనా డర్జునుడు శ్రీకృష్ణునితో-"మాధవా! రామావతారమందు సేతునిర్మాణమునకు నీవు పెద్ద ప్రణాళిక ఎందుల కేర్పాటు చేసినావు? బాణములతోనే వంతెన కట్టియుండిన సరిపోయెడిది కదా! పాపము, వానరులు నానా యాతనలు పడినారు' ' అనెను. దానికి భగవానుడు నవ్వుతూనే "సరే అర్జునా! నీవు సముద్రముపై ఒక చిన్న భాగమందు బాణములతో వంతెనకట్టుము. ఆపై జరుగునది నేను చూపించెదను" అనెను. అర్జునుడు వెనువెంటనే బాణములతో వంతెన కట్టివేసెను.

శ్రీకృష్ణ భగవానుడు హనుమంతుని స్మరించుటతో అతడు ప్రత్యక్షమాయెను. భగవ దాదేశానుసార మతడు బాణముల వంతెనమీదకు ఎక్కెను. అత డడుగుతీసి అడుగు వేయకమునుపే వంతెన టపటపలాడుచూ కూలిపోసాగెను. దానితో అర్జునుడు తలదించెను. భగవానుని వీపుమీదనుండి రక్తము స్రవించుచున్నది. అర్జును డదియేమని అడుగగా "నా వీపును వంతెన కాధారముగా ఉంచియుండనిచో వంతెనతో సహా హనుమంతు డీపాటికే క్రిందకు దిగబడి పోయెడివాడు. దానివలన నీ కపఖ్యాతి కలుగు"నని సమాధానమిచ్చుచూ భగవానుడు "అర్జునా! మారుతివంటి మహా బలశాలు రెందరో వంతెనమీదనుండి నడచి వెళ్ళవలెనుకదా!

# శ్రీ ఆంజనేయస్వామి పూజా విధానము

వైశాఖ బహుళ దశమి హనుమజ్జయంతి. ఆనాడే గాక నిత్యమూగాని, లేదా, ప్రతి శని - మంగళవారములందుగాని సర్వజనులు వ్యక్తిగతముగాగాని, సామూహికముగాగాని, తమకు తాముగాగాని, పురోహిత సహాయముతోగాని ఆచరించుటకు ఆంజనేయస్వామి వారి పూజావిధాన మీ దిగువ నీయబడుచున్నది.

ముందుగా దీపారాధనచేసి నమస్కరించి.....

## ఆచమనం

కేశవాయస్వాహా
నారాయణాయస్వాహా
మాధవాయస్వాహా
గోవిందాయ నమః
విష్ణవే నమః
మధుసూదనాయ నమః
త్రివిక్రమాయ నమః
వామనాయనమః
హృషీకేశాయ నమః
పద్మనాభాయ నమః
వాసుదేవాయ నమః
శ్రీధరాయనమః
దామోదరాయనమః
సంకర్షణాయ నమః
ప్రద్యుమ్నాయ నమః
అనిరుద్ధాయ నమః
పురుషోత్తమాయ నమః
అధోక్షజాయ నమః
నారసింహాయ నమః
అచ్యుతాయ నమః
జనార్ధనాయ నమః
ఉపేంద్రాయ నమః
హరయే నమః
శ్రీకృష్ణాయ నమః.

## భూశుద్ధి

ఉత్తిష్ఠంతు భూతపిశాచాః యేతే భూమిభారకాః।
ఏతేషా మవిరోధేన బ్రహ్మ కర్మ సమారభే ॥

(ప్రాణాయామము చేసి)

# శ్రీ ఆంజనేయస్వామి పూజా విధానము

వైశాఖ బహుళ దశమి హనుమజ్జయంతి. ఆనాడే గాక నిత్యముగాని, లేదా, ప్రతి శని - మంగళవారములందుగాని సర్వజనులు వ్యక్తిగతముగాగాని, సామూహికముగాగాని, తమకు తాముగాగాని, పురోహిత సహాయముతోగాని ఆచరించుటకు ఆంజనేయస్వామి వారి పూజావిధాన మీ దిగువ నీయబడుచున్నది.

ముందుగా దీపారాధనచేసి నమస్కరించి.....

## ఆచమనం

కేశవాయస్వాహా
నారాయణాయస్వాహా
మాధవాయస్వాహా
గోవిందాయ నమః
విష్ణవే నమః
మధుసూదనాయ నమః
త్రివిక్రమాయ నమః
వామనాయనమః
హృషీకేశాయ నమః
పద్మనాభాయ నమః
వాసుదేవాయ నమః
శ్రీధరాయనమః
దామోదరాయనమః
సంకర్షణాయ నమః
ప్రద్యుమ్నాయ నమః
అనిరుద్ధాయ నమః
పురుషోత్తమాయ నమః
అధోక్షజాయ నమః
నారసింహాయ నమః
అచ్యుతాయ నమః
జనార్ధనాయ నమః
ఉపేంద్రాయ నమః
హరయే నమః
శ్రీకృష్ణాయ నమః.

## భూశుద్ధి

ఉత్తిష్ఠంతు భూతపిశాచాః యేతే భూమిభారకాః।
ఏతేషా మవిరోధేన బ్రహ్మ కర్మ సమారభే ॥
(ప్రాణాయామము చేసి)

అంగైశ్చ సహితా స్సర్వే కలశాంబుసమాశ్రితాః ॥
గంగేచ యమునేచైవ గోదావరి సరస్వతీ
నర్మదా సింధు కావేర్యో జలేస్మిన్ సన్నిధిం కురు॥

ఆయాంతు శ్రీ మహాగణపతి పూజార్థం మమ దురితక్షయ కారకాః కలశోదకేన దేవం, ఆత్మానం చ పూజా ద్రవ్యాణి సంప్రోక్ష్య.

శ్లో॥ స్వామిన్ సర్వజగన్నాథ యావత్పూజావసానకం।
తావత్త్వం ప్రీతిభావేన బింబేస్మిన్ సన్నిధిం కురు॥

## మహాగణాధిపతి పూజ

శ్రీ మహాగణాధిపతయే నమః, స్థిరోభవ। వరదోభవ। సుముఖోభవ। సుప్రసన్నోభవ। స్థిరాసనం కురు॥

ఓం శ్రీ మహా గణాధిపతయే నమః ధ్యాయామి, ఆవాహయామి, రత్నసింహాసనం సమర్పయామి, పాదయోః పాద్యం సమర్పయామి, హస్తయోః అర్ఘ్యం సమర్పయామి, ముఖే ఆచమనీయం సమర్పయామి, స్నానం సమర్పయామి, వస్త్రయుగ్మం సమర్పయామి, యజ్ఞోపవీతం సమర్పయామి, శ్రీగంధం సమర్పయామి, అక్షతాన్ సమర్పయామి,

పుష్పైః పూజయామి. సుముఖాయ నమః, ఏకదంతాయ నమః, జటిలాయ నమః, గజకర్ణకాయ నమః, లంబోదరాయ నమః, వికటాయ నమః, విఘ్నరాజాయ నమః, గణాధిపాయ నమః, ఫాలచంద్రాయ నమః, గజాననాయ నమః, వక్రతుండాయ నమః, శూర్పకర్ణాయనమః, హేరంబాయనమః, స్కందపూర్వ జాయనమః, శ్రీ మహాగణాధిపతయే నమః।

అంగైశ్చ సహితా స్సర్వే కలశాంబుసమాశ్రితాః ॥
గంగేచ యమునేచైవ గోదావరి సరస్వతీ
నర్మదా సింధు కావేర్యో జలేస్మిన్ సన్నిధిం కురు॥

ఆయాంతు శ్రీ మహాగణపతి పూజార్థం మమ దురితక్షయ కారకాః కలశోదకేన దేవం, ఆత్మానం చ పూజా ద్రవ్యాణి సంప్రోక్ష్య.

శ్లో॥ స్వామిన్ సర్వజగన్నాథ యావత్పూజావసానకం।
తావత్త్వం ప్రీతిభావేన బింబేస్మిన్ సన్నిధిం కురు॥

## మహాగణాధిపతి పూజ

శ్రీ మహాగణాధిపతయే నమః, స్థిరోభవ। వరదోభవ। సుముఖోభవ। సుప్రసన్నోభవ। స్థిరాసనం కురు॥

ఓం శ్రీ మహా గణాధిపతయే నమః ధ్యాయామి, ఆవాహయామి, రత్నసింహాసనం సమర్పయామి, పాదయోః పాద్యం సమర్పయామి, హస్తయోః అర్ఘ్యం సమర్పయామి, ముఖే ఆచమనీయం సమర్పయామి, స్నానం సమర్పయామి, వస్త్రయుగ్మం సమర్పయామి, యజ్ఞోపవీతం సమర్పయామి, శ్రీగంధం సమర్పయామి, అక్షతాన్ సమర్పయామి,

పుష్పైః పూజయామి. సుముఖాయ నమః, ఏకదంతాయ నమః, జటిలాయ నమః, గజకర్ణకాయ నమః, లంబోదరాయ నమః, వికటాయ నమః, విఘ్నరాజాయ నమః, గణాధిపాయ నమః, ఫాలచంద్రాయ నమః, గజాననాయ నమః, వక్రతుండాయ నమః, శూర్పకర్ణాయనమః, హేరంబాయనమః, స్కందపూర్వ జాయనమః, శ్రీ మహాగణాధిపతయే నమః।

శ్రీ సీతాసమేత శ్రీరామ పాదసేవా ధురంధరాయ నమః ధ్యాయామి, ధ్యానం సమర్పయామి.

శ్లో॥ ఆగచ్ఛ హనుమద్దేవ, త్వం సువర్చలయా సహ
పూజాసమాప్తి పర్యంతం, భవసన్నిహితో ముదా॥

శ్రీ సీతాసమేత శ్రీరామ.... నమః, ఆవాహయామి, ఆవాహనం సమర్పయామి.

శ్లో॥ భీమాగ్రజ మహాప్రాజ్ఞ, త్వం మమాభిముఖోభవ।
శ్రీరామ సేవకః శ్రీమన్ ప్రసీద జగతాం పతే॥

హే స్వామిన్, స్థిరోభవ, వరదోభవ, సుముఖోభవ, సుప్రసన్నోభవ, స్థిరాసనం కురు॥

శ్లో॥ దేవ దేవ జగన్నాథ కేసరీ ప్రియనందన।
రత్నసింహాసనం తుభ్యం, దాస్యామిహనుమత్ప్రభో॥

శ్రీ సీతాసమేత శ్రీరామ... నమః, నవరత్న ఖచిత స్వర్ణ సింహాసనం సమర్పయామి.

శ్లో॥ యోగిధ్యేయాంఘ్రిపద్మాయ జగతాంపతయేనమః
పాద్యం మయార్పితం దేవ, గృహాణ పురుషోత్తమ॥

శ్రీ సీతాసమేత శ్రీరామ... నమః, పాదయోః పాద్యం సమర్పయామి.

శ్లో॥ లక్ష్మణ ప్రాణసంరక్ష సీతాశోక వినాశన
గృహాణార్ఘ్యం మయాదత్తం అంజనాప్రియనందన॥

శ్రీ సీతాసమేత శ్రీరామ.... నమః, హస్తయోః అర్ఘ్యం సమర్పయామి.

శ్లో॥ వాలాగ్ర సేతుబంధాయ శతానన వధాయ చ
తుభ్యమాచమనం దత్తం ప్రతి గృహీష్వమారుతే॥

శ్రీ సీతాసమేత శ్రీరామ.... నమః, ముఖే ఆచమనీయం సమర్పయామి.

శ్రీ సీతాసమేత శ్రీరామ పాదసేవా ధురంధరాయ నమః ధ్యాయామి, ధ్యానం సమర్పయామి.

శ్లో॥ ఆగచ్ఛ హనుమద్దేవ, త్వం సువర్చలయా సహ
పూజాసమాప్తి పర్యంతం, భవసన్నిహితో ముదా॥

శ్రీ సీతాసమేత శ్రీరామ.... నమః, ఆవాహయామి, ఆవాహనం సమర్పయామి.

శ్లో॥ భీమాగ్రజ మహాప్రాజ్ఞ, త్వం మమాభిముఖోభవ।
శ్రీరామసేవకః శ్రీమన్ ప్రసీద జగతాం పతే॥

హే స్వామిన్, స్థిరోభవ, వరదోభవ, సుముఖోభవ, సుప్రసన్నోభవ, స్థిరాసనం కురు॥

శ్లో॥ దేవ దేవ జగన్నాథ కేసరీ ప్రియనందన।
రత్నసింహాసనం తుభ్యం, దాస్యామిహనుమత్ప్రభో॥

శ్రీ సీతాసమేత శ్రీరామ... నమః, నవరత్న ఖచిత స్వర్ణ సింహాసనం సమర్పయామి.

శ్లో॥ యోగిధ్యేయాంఘ్రిపద్మాయ జగతాంపతయేనమః
పాద్యం మయార్పితం దేవ, గృహాణ పురుషోత్తమ॥

శ్రీ సీతాసమేత శ్రీరామ... నమః, పాదయోః పాద్యం సమర్పయామి.

శ్లో॥ లక్ష్మణ ప్రాణసంరక్ష సీతాశోక వినాశన
గృహాణార్ఘ్యం మయాదత్తం అంజనాప్రియనందన॥

శ్రీ సీతాసమేత శ్రీరామ.... నమః, హస్తయోః అర్ఘ్యం సమర్పయామి.

శ్లో॥ వాలాగ్ర సేతుబంధాయ శతానన వధాయ చ
తుభ్యమాచమనం దత్తం ప్రతి గృహ్ణీష్వమారుతే॥

శ్రీ సీతాసమేత శ్రీరామ.... నమః, ముఖే ఆచమనీయం సమర్పయామి.

తులసీదళ బిల్వాని మనసా కల్పితానిచ
గృహాణ హనుమద్దేవ ప్రణతోఽస్మి పదాంబుజే॥
శ్రీ సీతాసమేత శ్రీరామ... నమః, పుష్పాణి సమర్పయామి.
శ్లో॥ శాలీయా నక్షతాన్ రమ్యాన్ పద్మరాగ సమప్రభాన్
అఖండాన్ ఖండిత ధ్వాంత స్వీకురుష్వదయానిధే॥
శ్రీ సీతాసమేత శ్రీరామ..... నమః, అక్షతాన్ సమర్పయామి.

## అథాంగపూజ

మారుతయే నమః - పాదౌ పూజయామి.
సుగ్రీవ సఖాయ నమః - గుల్ఫౌ పూజయామి.
అంగద మిత్రాయ నమః - జానునీ పూజయామి.
రామదాసాయ నమః - ఊరూం పూజయామి.
అక్షఘ్నాయనమః - కటిం పూజయామి.
లంకాదహనాయనమః - వాలం పూజయామి
సంజీవన నగాహర్త్రేనమః - స్కంధౌ పూజయామి
సౌమిత్రీ ప్రాణదాతాయనమః - వక్షస్థలం పూజయామి.
కుంఠిత దశకంఠాయనమః - కంఠం పూజయామి.
రామాభిషేక కారిణేనమః - హస్తౌ పూజయామి.
మంత్రరచితరామాయణాయనమః - వక్త్రం పూజయామి.
ప్రసన్న వదనాయనమః - వదనం పూజయామి.
పింగళనేత్రాయ నమః - నేత్రౌ పూజయామి.
శ్రుతి పారాయణాయనమః - శ్రోత్రౌ పూజయామి.
ఊర్ధ్వపుండ్ర ధారిణేనమః - కపోలం పూజయామి.
మణికంఠమాలాయనమః - శిరః పూజయామి
సర్వాభీష్ట ప్రదాయనమః - సర్వాణ్యంగాని పూజయామి.

అశోకవనికాచ్ఛేత్తా సర్వమాయావిభంజనః
సర్వబంధ విముక్తా చ రక్షో విధ్వంసకారకః॥ 2
పరవిద్యా పరీహారః పరశౌర్య వినాశనః
పరమంత్ర నిరాకర్తా పరయంత్ర ప్రభేదకః॥ 3
సర్వగ్రహవినాశీ చ భీమసేన సహాయకృత్
సర్వదుఃఖహర స్సర్వలోకచారీ మనోజవః॥ 4
పారిజాత ద్రుమూలస్థ సర్వమంత్ర స్వరూపవాన్
సర్వతంత్ర స్వరూపీ చ సర్వయంత్రాత్మక స్తథా॥ 5
కపీశ్వరో మహాకాయ స్సర్వరోగహరః ప్రభుః
బలసిద్ధికర స్సర్వవిద్యా సంపత్ప్రదాయకః॥ 6
కపిసేనానాయకశ్చ భవిష్యచ్చతురాననః
కుమార బ్రహ్మచారీ చ రత్నకుండల దీప్తిమాన్॥ 7
సంచలద్వాలసన్నద్ధ లంబమానశిఖోజ్జ్వలః
గంధర్వ విద్యాతత్త్వజ్ఞో మహాబలపరాక్రమః॥ 8
కారాగృహ విమోక్తా చ శృంఖలాబంధ మోచకః
సాగరోత్తారకః ప్రాజ్ఞో రామదూతః ప్రతాపవాన్॥ 9
వానరః కేసరీసుతః సీతాశోక నివారణః
అంజనాగర్భ సంభూతో బాలార్కసదృశాననః॥ 10
విభీషణ ప్రియకరో దశగ్రీవ కులాంతకః
లక్ష్మణ ప్రాణదాతా చ వజ్రకాయో మహాద్యుతిః॥ 11

చిరంజీవీ రామభక్తో దైత్యకార్యవిఘాతకః
అక్షహంతా కాంచనాభః పంచవక్త్రో మహాతపః॥ 12
లంకిణీభంజన శ్రీమాన్ సింహికా ప్రాణభంజనః
గంధమాదనశైలస్థో లంకాపుర విదాహకః॥ 13
సుగ్రీవసచివో ధీర శ్శూరో దైత్యకులాంతకః
సురార్చితో మహాతేజో రామచూడామణి ప్రదః॥ 14
కామరూపీ పింగళాక్షో వార్ధిమైనాక పూజితః
కబళీకృతమార్తాండ మండలో విజితేంద్రియః॥ 15
రామసుగ్రీవ సంధాతా మహారావణ మర్దనః
స్ఫటికాభో వాగధీశో నవవ్యాకరణ పండితః॥ 16
చతుర్బాహు ర్దీనబంధు ర్మహాత్మా భక్తవత్సలః
సంజీవననగాహర్తా శుచి ర్వాగ్మీ దృఢ వ్రతః॥ 17
కాలనేమి ప్రమథనో హరిమర్కట మర్కటః
దాంతశ్శాంతః ప్రసన్నాత్మా శతకంఠ మదాపహృత్॥ 18
యోగీ రామకథాలోల స్సీతాన్వేషణ పండితః
వజ్రదంష్ట్రో వజ్రనఖో రుద్రవీర్య సముద్భవః॥ 19
ఇంద్రజిత్ప్రహితా౽మోఘ బ్రహ్మాస్త్ర వినివారకః
పార్థధ్వజాగ్ర సంవాసీ శరపంజర భేదకః॥ 20
దశబాహుర్లోకపూజ్యో జాంబవత్ప్రీతివర్ధనః
ఇత్యేవం శ్రీహనుమతో నామ్నామష్టోత్తరం శతమ్॥ 21
సీతాసమేత శ్రీరామపాదసేవా దురంధరః.
యః పఠేచ్ఛృణుయాన్నిత్యంసర్వాన్కామానవాప్నుయాత్

**ఇతి కాళికారహస్యే శ్రీమదాంజనేయాష్టోత్తర శతనామస్తోత్రం సంపూర్ణము**

# శ్రీరామరక్షా స్తోత్రమ్

ఓం అస్య శ్రీరామరక్షా స్తోత్రమంత్రస్య బుధకౌశిక ఋషిః। శ్రీ సీతారామచంద్రో దేవతా। అనుష్టుప్ ఛందః। సీతా శక్తిః। శ్రీమ ద్ధనుమాన్ కీలకం। శ్రీ రామచంద్ర ప్రీత్యర్థే శ్రీరామ రక్షాస్తోత్ర జపే వినియోగః॥

## ధ్యానమ్

ధ్యాయే దాజానుబాహుం ధృతశరధనుషం బద్ధ పద్మాసనస్థం
పీతం వాసో వసానం నవకమల దళ స్పర్థినేత్రం ప్రసన్నమ్।
వామాంకారూఢ సీతాముఖ కమల మిలల్లోచనం నీరదాభం
నానాలంకార దీప్తం దధత మురుజటా మండలం రామచంద్రమ్॥

## స్తోత్రమ్

చరితం రఘునాథస్య శతకోటి ప్రవిస్తరమ్
ఏకైక మక్షరం పుంసాం మహాపాతక నాశనమ్.॥
ధ్యాత్వా నీలోత్పలశ్యామం రామం రాజీవలోచనమ్
జానకీ లక్ష్మణోపేతం జటాముకుట మండితమ్॥.
సాసి తూణ ధనుర్బాణ పాణిం నక్తంచరాంతకమ్
స్వలీలయా జగత్త్రాతు మావిర్భూత మజం విభుమ్॥
రామరక్షాం పఠేత్ప్రాజ్ఞః పాపఘ్నీం సర్వకామదామ్
శిరోమే రాఘవః పాతు ఫాలం దశరథాత్మజః.॥
కౌసల్యేయో దృశౌపాతు విశ్వామిత్రప్రియః శృతిః
ఘ్రాణం పాతు మఖత్రాతా ముఖం సౌమిత్రి వత్సలః॥

జిహ్వాం విద్యానిధిః పాతు కంఠం భరత వందితః
స్కంధౌ దివ్యాయుధః పాతు భుజౌ భ గ్నేశ కార్ముకః॥
కరౌ సీతాపతిః పాతు హృదయం జామదగ్న్యజిత్
మధ్యం పాతు ఖరధ్వంసీ నాభిం జాంబవదాశ్రయః॥
సుగ్రీవేశః కటింపాతు సక్థినీ హనుమత్ప్రభుః
ఊరూ రఘూత్తమః పాతు రక్షఃకుల వినాశకృత్॥
జానునీ సేతుకృత్ పాతు జంఘే దశముఖాంతకః
పాదౌ విభీషణశ్రీదః పాతు రామోఽఖిలం వపుః॥
ఏతాం రామబలోపేతాం రక్షాం యః సుకృతీ పఠేత్
స చిరాయుః సుఖీ పుత్రీ విజయీ వినయీ భవేత్॥
పాతాళ భూతల వ్యోమ చారిణ శ్ఛద్మ చారిణః
న ద్రష్టుమపి శక్నోతి రక్షితం రామనామభిః॥
రామేతి రామభద్రేతి రామచంద్రేతి వా స్మరన్
నరో న లిప్యతే పాపై ర్భుక్తిం ముక్తిం చ విందతి॥
జగజ్జైత్రైక మంత్రేణ రామనా మ్నాభిరక్షితమ్
యః కంఠే ధారయే త్తస్య కరస్థాః సర్వసిద్ధయః॥
వజ్రపంజర నామేదం యో రామకవచం స్మరేత్
అవ్యాహతాత్మా సర్వత్ర లభతే జయమంగళం॥
ఆదిష్టవాన్ యథా స్వప్నే రామరక్షా మిమాం హరః
తథా లిఖితవాన్ ప్రాతః ప్రబుద్ధో బుధకౌశికః॥
ఆరామః కల్పవృక్షాణాం విరామః సకలాపదామ్
అభిరామ స్త్రిలోకానాం రామః శ్రీమా న్సనః ప్రభుః॥
తరుణౌ రూపసంపన్నౌ సుకుమారౌ మహాబలౌ
పుండరీక విశాలాక్షౌ చీర కృష్ణాజినాంబరౌ॥
ఫలమూలాసినౌ దాంతౌ తాపసౌ బ్రహ్మచారిణౌ
పుత్రౌ దశరథస్యైతౌ భ్రాతరౌ రామలక్ష్మణౌ॥
శరణ్యౌ సర్వసత్వానాం శ్రేష్ఠౌ సర్వధనుష్మతాం
రక్షః కుల నిహంతారౌ త్రాయేతాం నో రఘూత్తమౌ॥

ఆత్తసజ్యధనుషావిషుస్పృశా విపక్షయాశుగనిషంగసంగినౌ
రక్షణాయ మమ రామలక్ష్మణావగ్రతః పథి సదైవ గచ్ఛతాం॥
సన్నద్ధః కవచీ ఖడ్గీ చాపబాణధరో యువా
గచ్ఛన్ మనోరథేఽస్మాకం రామః పాతు స లక్ష్మణః॥
రామో దాశరథి శ్శూరో లక్ష్మణానుచరో బలీ
కాకుత్థ్సః పురుషః పూర్ణః కౌసలేయో రఘూత్తమః॥
వేదాంత వేద్యో యజ్ఞేశః పురాణ పురుషోత్తమః
జానకీవల్లభః శ్రీమా నప్రమేయ పరాక్రమః॥
ఇత్యేతాని జపేన్నిత్యం తద్భక్తః శ్రద్ధయాన్వితః
అశ్వమేధాధికం పుణ్యం ప్రాప్నోతి న సంశయః॥
రామం దూర్వాదళశ్యామం పద్మాక్షం పీతవాససం
స్తువంతి నామభిర్దివ్యై ర్నతే సంసారిణో నరాః॥
రామం లక్ష్మణ పూర్వజం రఘువరం సీతాపతిం సుందరం
కాకుత్థ్సం కరుణార్ణవం గుణనిధిం విప్రప్రియం ధార్మికం
రాజేంద్రం సత్యసంధం దశరథతనయం శ్యామలం శాన్తమూర్తిం
వందే లోకాభిరామం రఘుకుల తిలకం రాఘవం రావణారిమ్॥
రామాయ రామభద్రాయ రామచంద్రాయ వేధసే
రఘునాథాయ నాథాయ సీతాయాః పతయే నమః॥
శ్రీ రామ రామ రఘునందన రామ రామ
శ్రీ రామ రామ భరతాగ్రజ రామ రామ
శ్రీరామ రామ రణకర్కశ రామ రామ
శ్రీ రామ రామ శరణం భవ రామ రామ॥
శ్రీరామచంద్ర చరణౌ మనసాస్మరామి
శ్రీరామచంద్ర చరణౌ వచసా గృణామి
శ్రీరామచంద్ర చరణౌ శిరసా నమామి
శ్రీ రామచంద్ర చరణౌ శరణం ప్రపద్యే॥

మాతా రామో మత్పితా రామచంద్రః
స్వామీ రామో మత్సఖా రామచంద్రః
సర్వస్వం మే రామచంద్రో దయాళు
ర్నాన్యం జానే నైవ జానే న జానే॥
దక్షిణే లక్ష్మణో యస్య వామే చ జనకాత్మజా
పురతో మారుతిర్యస్య తం వందే రఘునందనం॥
లోకాభిరామం రణరంగధీరం
రాజీవనేత్రం రఘువంశనాథం
కారుణ్యరూపం కరుణాకరం తం
శ్రీరామచంద్రం శరణం ప్రపద్యే॥
మనోజవం మారుత తుల్యవేగం
జితేంద్రియం బుద్ధిమతాం వరిష్ఠం
వాతాత్మజం వానరయూథ ముఖ్యం
శ్రీరామదూతం శరణం ప్రపద్యే॥
కూజంతం రామరామేతి మధురం మధురాక్షరం
ఆరుహ్య కవితా శాఖాం వందే వాల్మీకి కోకిలం॥
ఆపదా మపహర్తారం దాతారం సర్వసంపదాం
లోకాభిరామం శ్రీరామం భూయోభూయో నమామ్యహం॥
భర్జనం భవబీజానా మార్జనం సుఖసంపదాం
తర్జనం యమదూతానాం రామరామేతి గర్జనం॥
రామోరాజమణిః సదా విజయతే రామం రమేశం భజే
రామేణాభిహతా నిశాచర చమూ రామాయ తస్మైనమః॥
రామాన్నా స్తి పరాయణం పరతరం రామస్య దాసోఽస్మ్యహం
రామే చిత్తలయః సదాభవతు మే భో రామ మాముద్ధర॥
శ్రీరామరామ రామేతి రమేరామే మనోరమే
సహస్రనామ తత్తుల్యం రామనామ వరాననే॥

॥ఇతి శ్రీ బుధకౌశికముని విరచితం శ్రీరామ రక్షాస్తోత్రం సంపూర్ణం॥

# ఆంజనేయ స్తోత్రము

శ్లో॥ శృణుదేవి ప్రవక్ష్యామి, స్తోత్రం సర్వభయాపహమ్ ।
సర్వకామప్రదం నృణాం, హనుమత్ స్తోత్రముత్తమమ్ ॥1
శ్లో॥ తప్తకాంచన సఙ్కాశం, నానారత్న విభూషితమ్ ।
ఉద్యద్బాలార్కవదనం, త్రినేత్రం కుణ్డలోజ్జ్వలమ్ ॥ 2
శ్లో॥ మౌంజీకౌపీన సంయుక్తం, హేమయజ్ఞోప వీతినమ్ ।
పిఙ్గళాక్షం మహాకాయం, టఙ్క శైలేన్ద్ర ధారిణమ్ ॥ 3
శ్లో॥ శిఖానిక్షిప్త వాలాగ్రం, మేరుశైలాగ్ర సంస్థితమ్ ।
మూర్తిత్రయాత్మకం పీనం, మహావీరం మహాహనుమ్ ॥4
శ్లో॥ హనూమన్తం వాయుపుత్రం, నమామి బ్రహ్మచారిణమ్ ।
త్రిమూర్త్యాత్మక మాత్మస్థం, జపాకుసుమ సన్నిభమ్ ॥ 5
శ్లో॥ నానాభూషణ సంయుక్తం, ఆంజనేయం నమామ్యహమ్।
పఞ్చాక్షర స్థితం దేవం, నీల నీరద సన్నిభమ్ ॥ 6
శ్లో॥ పూజితం సర్వదేవైశ్చ, రాక్షసాన్తం నమామ్యహమ్ ।
అచలద్యుతి సఙ్కాశం, సర్వాలంకార భూషితమ్ ॥ 7
శ్లో॥ షడక్షరస్థితం దేవం, నమామి కపినాయకమ్ ।
తప్తస్వర్ణమయం దేవం, హరిద్రాభం సురార్చితమ్ ॥ 8
శ్లో॥ సున్దరం సాబ్జనయనం, త్రిణేత్రం తం నమామ్యహమ్ ।
అష్టాక్షరాధిపం దేవం, హీరవర్ణ సముజ్జ్వలమ్ ॥ 9
శ్లో॥ నమామి జనతా వంద్యం, లఙ్కాప్రాసాద భంజనమ్ ।
అతసీపుష్ప సంకాశం, దశవర్ణాత్మకం విభుమ్ ॥ 10
శ్లో॥ జటాధరం చతుర్బాహుం, నమామి కపినాయకమ్ ।
ద్వాదశాక్షర మన్త్రస్య, నాయకం కున్తధారిణమ్ ॥ 11
శ్లో॥ అఙ్కుశఞ్చ దధానఞ్చ, కపివీరం నమామ్యహమ్ ।
త్రయోదశాక్షరయుతం, సీతాదుఃఖ నివారణమ్ ॥ 12
శ్లో॥ పీతవర్ణం లసత్కాయం, భజే సుగ్రీవ మన్త్రిణమ్ ।
మాలామన్త్రాత్మకం దేవం, చిత్రవర్ణ చతుర్భుజమ్ ॥ 13

శ్లో॥ పాశాఙ్కుశాఽభయకరం, ధృతటఙ్కం నమామ్యహమ్ ।
సురాసురగణై స్సర్వై,స్సంస్తుతం ప్రణమామ్యహమ్ ॥ 14
శ్లో॥ ఏవం ధ్యాయే న్నరోనిత్యం, సర్వపాపైః ప్రముచ్యతే ।
ప్రయాతి చిన్తితం కార్యం, శీఘ్రమేవ నసంశయః ॥ 15
శ్లో॥ అష్టమ్యాంవా చతుర్దశ్యాం, అర్కవారే విశేషతః ।
సన్ధ్యా పూజాం ప్రకుర్వీత, ద్వాదశ్యాఞ్చ విశేషతః ॥ 16
శ్లో॥ అర్కమూలేన కుర్వీత, హనుమ త్ప్రతిమాం సుధీః ।
పూజయేత్తత్ర విద్వాన్యో, రక్తవస్త్రేణవేష్టయేత్ ॥ 17
శ్లో॥ బ్రాహ్మణాన్భోజయేత్పశ్చా, త్తత్ప్రీత్యై సర్వకామదామ్ ।
యఃకరోతి నరోభక్త్యా, పూజాం హనుమతస్సుధీః ॥ 18
నశస్త్రభయ మాప్నోతి, భయంవా వ్యన్తరిక్షజమ్ ॥
శ్లో॥ అక్షాదిరాక్షస హరం దశకంఠ దర్ప
నిర్మూలనం, రఘువరాంఘ్రి సరోజ భక్తం ।
సీతావిషహ్య ఘన దుఃఖనివారకం తం
వాయోస్సుతం గిలిత భానుమహం నమామి ॥ 19
శ్లో॥ మాంపశ్య పశ్య హనుమన్ నిజదృష్టి పాతైః
మాం రక్ష రక్ష పరితో రిపుదుఃఖ పుంజాత్ ।
వశ్యాంకురు త్రిజగతీం వసుధాధిపానాం
మే దేహి దేహి మహతీం వసుధాం శ్రియంచ ॥ 20
శ్లో॥ ఆపద్భ్యో రక్ష సర్వత్ర, ఆంజనేయ నమోఽస్తుతే ।
బన్ధనం ఛేదయాజస్రం, కపి వీర నమోఽస్తుతే ॥ 21
శ్లో॥ దుష్టరోగాన్ హనహన, రామదూత నమోఽస్తుతే ।
ఉచ్చాటయ రిపూన్సర్వా,న్మోహనంకురు భూభుజాం ॥22
శ్లో॥ విద్వేషిణో మారయత్వం, త్రిమూర్త్యాత్మక సర్వదా ।
సఞ్జీవ పర్వతోద్ధార, మనోదుఃఖం నివారయ ॥ 23
శ్లో॥ ఘోరానుపద్రవాన్ సర్వాన్, నాశ యాక్షాసురాన్తక ।
ఏవం స్తుత్వాత్ హనూమన్తం, నరఃశ్రద్ధా సమన్వితః ॥24

ఇ త్యుమాసంహితాయాం ఆంజనేయ స్తోత్రం సమ్పూర్ణమ్.

# ఆంజనేయ ప్రార్థన

శా॥ రామస్వామి నినున్ స్వకీయ పరివా - రంబందు నగ్రేసరుం
గా మన్నించుటఁగాదె ముందు భవదా - ఖ్యం బల్కి సీతాసతిన్
సౌమిత్రిన్ భరతాదులన్ బిదప, నె - న్నంజూతు రుర్వీజనుల్
నీ మాహాత్మ్యముఁదెల్పు పాటి నరులే - రీ! భూస్థలిన్ మారుతీ!

*(శ్రీ కొట్నెలపూడి కోదండరామకవి)*

సీ॥ శిలలనై నను నీఱు - సేయఁజాలెడి వహ్ని
వడిదప్పి వేఁడిమి - నుడుగుఁగాక
ముండుటెండలనుండి - చండమార్తాండుండు
నుడుకాఱీ చల్లనై - యుండుఁగాక
నియతి నుల్లంఘించి - నీరరాసులు నేడు
నిలయెల్ల నొకట ముం - చెత్తుఁగాక
విశ్వ ప్రపంచంబు - విలవిల లాడంగ
వాయువు స్తంభించి - వరులుఁగాక

గీ॥ నా మనంబు భవత్పాద - నళినములను
బట్టు విడవకుండఁజేసి కా - పాడుమయ్య
సురగిరి పమానధీర! కే-సరి కుమార!
రఘుపతి విధేయ! గండి వీ-రాంజనేయ!

- శ్రీ రామకృష్ణానంద స్వాములువారు

# శ్రీ గోస్వామి తులసీదాస ప్రణీత హనుమాన్ చాలీసా

## హనుమాన్ గుణగానము

రామ్‌పుజారి పర ఉపకారి ॥మహావీర బజరంగబలీ॥
సద్ధర్మచారీ సద్బ్రహ్మచారీ ॥మహావీర బజరంగభలీ॥
జ్ఞాన గుణసాగర రూప ఉజాగరి ॥మహావీర బజరంగబలీ॥
శంకర సువన సంకటమోచన ॥మహావీర బజరంగబలీ॥
కేసరినందన కలిమలభంజన ॥మహావీర బజరంగబలీ॥
రాఘవదూత జయ హనుమంత ॥మహావీర బజరంగబలీ॥
అంజనినందన అసురనికందన ॥మహావీర బజరంగబలీ॥
మంగళ మూరితి మారుతినందన ॥మహావీర బజరంగబలీ॥
జయ రణధీర జయ రణఘోర ॥మహావీర బజరంగబలీ॥
జయ బలభీమ జయ బలధామ ॥మహావీర బజరంగబలీ॥

## ప్రార్థన

అతులిత బలధామం స్వర్ణశైలాభ దేహం
దనుజవన కృశానుం జ్ఞానినామగ్రగణ్యమ్
సకలగుణ నిధానం వానరాణా మధీశం
రఘుపతి ప్రియభక్తం వాతజాతం నమామి॥
గోష్పదీ కృత వారాశిం మశకీకృత రాక్షసమ్
రామాయణ మహామాలా రత్నంవందేఽనిలాత్మజమ్॥
యత్ర యత్ర రఘునాథకీర్తనం
తత్ర తత్ర కృత మస్తకాంజలిం
బాష్పవారి పరిపూర్ణలోచనం
మారుతిం నమత రాక్షసాంతకం॥

# హనుమాన్ చాలీసా

1. శ్రీ గురుచరణ సరోజ రజ
నిజ మన ముఖర సుధారి
వరనౌ రఘువర విమల యశ
జో దాయకఫల చారి.

తా. శ్రీగురు చరణ కమలములోని రజస్సుచే నా మనస్సనే అద్దమును శుభ్రము చేసుకొని ధర్మార్థ కామమోక్షములను చతుర్విధ పురాషార్థముల నొసంగు శ్రీరామ చంద్రుని విమల కీర్తిని వర్ణించెదను.

2. బుద్ధిహీన తనుజానికై
సుమిరౌంపవన కుమార్
బలబుద్ధి విద్యాదేహు మొహి
హరహు కలేశ వికార్.

తా. ఈ శరీరం బుద్ధి హీనతచేఁ గలిగినదని తెలిసికొని పవన కుమారుని స్మరించెదను. అతను నాకు బలమును, బుద్ధిని, విద్యను ఒసంగుటయేగాక, కామాది వికారముల వలన గలిగిన క్లేశములను హరించుగాక!



## చౌ పా ఈ

1. జయహనుమాన జ్ఞానగుణ సాగర
జయకపీశ తిహుంలోక ఉజాగర

2. రామదూత అతులిత బలధామా
అంజనీపుత్ర పవనసుత నామా

3. మహావీర విక్రమ బజరంగీ
కుమతి నివార సుమతి కే సంగీ

4. కాంచనవరన విరాజ సువేసా
కాననకుండల కుంచిత కేశా



1. తా. జ్ఞానగుణ సాగరుడవైన ఓహనుమంతా! నీకు జయమగుగాక! త్రిలోకములను ప్రకాశింపజేయు ఓ కపీశా! నీకు జయమగుగాక!

2. తా. రామదూతా! సాటిలేని బలమునకు ఆటపట్టైనవాడా! అంజనీసుతా! పవన సుతుడను పేరుగలవాడా!

3. తా. మహావీరా! విక్రమస్వరూపా! వజ్రమువంటి శరీరము కలవాడా! చెడ్డబుద్ధిని పోగొట్టువాడా! మంచిబుద్ధిగల వారికి తోడ్పడువాడా!

4. తా. బంగారమువంటి శరీరచ్ఛాయ గలవాడా! మంచి వేషముతో నొప్పెడువాడా! చెవులకు కుండలములు ధరించినవాడా! జుట్టును ముడిపెట్టుకొనినవాడా!



5. హాథవజ్ర ఔ ధ్వజా విరాజై
కాంథే మూంజ జనేవూ ఛాజై

6. శంకరసువన కేసరీ నందన
తేజప్రతాప మహాజగవందన

7. విద్యావాన గుణీ అతి చాతుర
రామకాజ కరివేకో ఆతుర

8. ప్రభు చరిత్ర సునివేకో రసియా
రామ లఖన సీతా మన బసియా




5. తా. చేతిలో వజ్రమును, ధ్వజమును గల్గి విరాజిల్లు వాడా! స్కంధమునందు ముంజను, జందెమును కల్గినవాడా!

6. తా. శంకరుని పుత్రుడా! (శివవీర్యమున బుట్టినవాడా) కేసరీ (అంజనిభర్త) తనయా! గొప్పతేజః ప్రతాపములు గలవాడా! సమస్త జగములచే నమస్కరింపబడువాడా!

7. తా. విద్వాంసుడా కల్యాణగుణా! చతురత్వము కలవాడా! రామకార్యమును నెరవేర్చుటకు ఆతురతపడువాడా!

8. తా. శ్రీరామప్రభు చరితములు విను రసికుడా! సీతారామ లక్ష్మణులను మనస్సున ధరించువాడా!



9. సూక్ష్మరూప ధరి సియహి దిఖావా
వికట రూప ధరి అసురసంహారే

10. భీమరూప ధరి అసుర సంహారే
రామచంద్ర కే కాజ సంవారే

11. లాయ సజీవన లఖన జియాయే
శ్రీ రఘువీర హరఖి ఉర లాయే

12. రఘుపతి కీన్హీ బహుత బడాయీ
కహా భరత సమ తుమ ప్రియభాయీ



9. తా. సూక్ష్మరూపమును ధరించి సీతకు గానబడితివి. వికటరూపమును ధరించి రాక్షసుల చంపితివి

10. తా. భయంకర రూపమును ధరించి అసురులను సంహరించితివి. రామచంద్రుని కార్యమును నెరవేర్చితివి.

11. తా. సంజీవి తీసుకొనివచ్చి లక్ష్మణుని బ్రతికించితివి. దానికి శ్రీరాముడు సంతసించి నిన్ను హృదయమున హత్తుకొనెను.

12. తా. శ్రీరామచంద్రమూర్తి నిన్ను గొప్పగా పొగడి "సోదరా! నీవు నాకు భరతునితో సమానమైనవాడ" వని పలికెను.



13. సహసవదన తుమ్హరో యశ గావై
అసకహి శ్రీపతి కంఠ లగావై

14. సనకాదిక బ్రహ్మాది మునీశా
నారద శారద సహిత అహీశా

15. యమ కుబేర దిగపాల జహాతే
కవి కోవిద కహి సకే కహాతే

16. తుమ ఉపకార సుగ్రీవ హి కీన్హా
రామ మిలాయ రాజపద దీన్హా



13. తా. వేయినోళ్ళ నీ యశమును గానము జేసి శ్రీరాముడు నిన్ను కౌగిలించుకొనెను.

14, 15 తా. సనకాది దేవర్షులు, బ్రహ్మాది దేవతలు, మునీశ్వరులు, నారదుడు, సరస్వతి ఆదిశేషుడు, యమకుబేరాది దిక్పాలకులు, కవులు, పండితులు మొదలైనవారు నీ యశోగానము నెంతని చేయగలుగుదురు!

16. తా. నీవు సుగ్రీవునకు ఉపకార మొనర్చితివి రామునితో నాతనికి సఖ్యము కావింపజేసి, రాజ్య సంపద నిప్పించితివి.



17. తుమ్హ రో మంత్ర విభీషణ మానా
లంకేశ్వర భయే సబ జగ జానా

18. యుగ సహస్ర యోజన పర భానూ
లీల్యో తాహి మధుర ఫలజానూ

19. ప్రభు ముద్రికా మేలిముఖ మాహీ
జలధి లాంఘి గయే అచరజ నాహీ

20. దుర్గమ కాజ జగతకే జేతే
సుగమ అనుగ్రహ తుమ్హ రే తేతే



17. తా. నీ ఆలోచనలు విభీషణు డంగీకరించియే లంకకు రాజైన సంగతి లోకమంతకు తెలిసినదియే.

13. తా. రెండువేల ఆమడల దూరమున నున్న సూర్యుని మధుర ఫలముగా భావించి లీలగా గ్రహించితివి.

19. తా. శ్రీరామ ముద్రికను నోట నుంచుకొని సముద్రము దాటితివనుటలో నాశ్చర్య మేమున్నది?

20. తా. జగమునందు కష్టమగు కార్యమేది కలదో అది నీ అనుగ్రహము వలన సులభము కాగలదు.



21. రామ దులారే తుమ రఖవారే
హో తవ ఆజ్ఞా బిను పైఠారే

22. సబ సుఖ లహై తుమ్హారీ శరనా
తుమ రక్షక కాహూకో డరనా

23. ఆపన తేజ తుమ్హరో ఆపై
తీనో లోక హాంక తే కాంపై

24. భూత పిశాచ నికట నహీ ఆవై
మహావీర జబ నామ సునావై



21. తా. నీవు రామ ద్వారమును గాచువాడవు నీ యాజ్ఞలేక లోనికి వెళ్ళుటకు వీలులేదు.

22. తా. నిన్ను శరణువేడిన సమస్త సుఖములునూ, లభించగలవు. నీవు రక్షకుడుగా నుండగా ఎవరికీ భయపడవలసిన పనిలేదు.

23. తా. నీ తేజమును సంబాళించుకొనువాడవు నీవే. నీవు ఒక్క కేక వేసినచో మూడు లోకములు ఒణికిపోవును.

24. తా. మహావీరా ! నీ నామమును విన్నచో భూత ప్రేత పిశాచములు దగ్గరకు రాజాలవు.



25. నాసై రోగ హరై సబ పీరా
జపత నిరంతర హనుమత వీరా

26. సంకటసే హనుమాన ఛుడావై
మన క్రమ వచన ధ్యాన జో లావై

27. సబ పర రామ తపస్వీ రాజా
తినకే కాజ సకల తుమ సాజా

28. ఔర మనోరథ జో కోయి లావై
సోఇ అమిత జీవన ఫల పావై



25. తా. నిరంతరము వీరహనుమానుని జపించినచో సమస్త రోగములు, సమస్త పీడలు తొలగును.

26. తా. మనోవాక్కాయములచే నెవడు హనుమంతుని ధ్యానించునో, వాని నతడు సమస్త సంకటముల నుండి బయట పడవేయును.

27. తా. రాముడు రాజులందరకు మకుటము వంటివాడు, తాపసులందరకు ప్రభువు. ఆయన కార్యము లన్నింటినీ నీవు చక్కగా సవరించుదువు.

28. తా. ఎవరే యే మనోరథము కలిగియున్ననూ వారికి జీవన ఫలిత మమితముగ లభించును.



29. చారోయుగ పరతాప తుమ్హారా
హై పరసిద్ధ జగత ఉజియారా

30. సాధు సంతకే తుమ రఖవారే
అసుర నికందన రామ దులారే

31. అష్టసిద్ధి నౌనిధి కే దాతా
అసవర దీన్హ జానకీ మాతా

32. రామ రసాయన తుమ్హరే పాసా
సాదర తుమ రఘుపతికే దాసా



29. తా. నీ ప్రతాపము నాలుగు యుగములలోను గల దనుట ప్రసిద్ధము. దానిచే జగత్తు ఉజ్జ్వలమైనది.

30. తా. సాధు సజ్జనులను నీవు రక్షించుచుందువు. అసురులను జంపి రామునకు ప్రియుడవైతివి.

31. తా. అష్టసిద్ధులను, నవనిధులను నొసంగు వాడవగుద వను వరమును నీకు జానకీదేవి యొసంగెను.

32. తా. రామ రసాయనము నీయొద్ద గలదు. నీవు రామచంద్రునకు శ్రద్ధాళుడవైన దాసుడవు.




33. తుమ్హ రే భజన రామకోపావై
జన్మ జన్మకే దుఃఖ బిసరావై

34. అంతకాల రఘుపతిపుర జాయీ
జహాఁజన్మ హరిభక్త కహాయీ

35. ఔర దేవతా చిత్త న ధరయీ
హనుమత సేయి సర్వసుఖ కరయీ

36. సంకట కటై మిటై సబ పీరా
జో సుమిరై హనుమత బలవీరా



33. తా. నిన్ను ప్రార్థించిన శ్రీరాముడు సంతసించును. జన్మాంతర దుఃఖములు నశించును.

34. తా. ఎచ్చట జన్మించిననూ హరి భక్తులని పిలువబడుదు అంత్యకాలమున శ్రీరాముని పురమునకు బోవుదురు.

35. తా. ఇంకొకదేవతను చిత్తమున స్మరింపక హనుమంతుని సేవించిన సర్వసుఖముల నాతఁడొనగూర్చును.

36. తా. బలవీరుడు హనుమంతునితలంచిన సంకటములు తొలగును. పీడలు పోవును. కష్టములు నశించును. ఓ మంగళరూపా! వాయుపుత్రా ! శ్రీ సీతారామ లక్ష్మణ సహితుడవై సమస్త సేవలతో నీవు నా హృదయమున వసియింపుము.



37. జైజైజై హనుమాన గోసాయీ
కృపా కరో గురుదేవ కీ నాయీ

38. జో శతవార పాఠ కర జోయీ
చూటహి బంది మహాసుఖ హోయీ

39. జో యహ పఢై హనుమాన చాలీసా
హోయ సిద్ధి సాఖీ గౌరీసా

40. తులసీదాస సదా హరిచేరా
కీ జై నాథ హృదయ మహడేరా॥



37. తా. హనుమత్ప్రభువునకు జేజేలు. శ్రీ గురు దేవునివలె కృప జూపుము.

38. తా. దీనిని నూరుసార్లు ఎవరు పఠనము చేయుదురో వారికి బంధములు వీడి సుఖములు కలుగును.

39. తా. హనుమాన్ చాలీసా యను నీ స్తోత్రము నెవరు పఠించెదరో వారికి పార్వతీ పరమేశ్వరుల సాక్షిగా సిద్ధి కలుగును.

40. తా. తులసీదాసు ఎల్లప్పుడూ హరిదాసే. ఓ నాథా! నీవు నా హృదయములో నుండుము.

దోహా

పవనతనయ సంకట హరన
మంగళ మూరతి రూప
రామ లఖన సీతా సహిత
హృదయ బసహు సురభూప

-తులసీదాసు

హనుమాన్ చాలీసా సంపూర్ణము

## హనుమాన్‌జీకి హారతి

ఆరతికి జై హనుమాన్ లలాకీ
దుష్టదలన రఘునాథ కలాకీ
జాకే బలసే గిరివర కాంపై
రోగ దోష కాజే నికట న ఝూంపై 1
అంజని పుత్ర మహా బలదాయీ
సంతనకే ప్రభు సదా సహాయీ 2
దే బీరా రఘునాథ పఠాయే
లంకా జారి రియానుధిలాయే 3
లంకా సోకాట్ సముద్ర-సీ ఖాయీ
జాత పవనసుత బారన లాయీ 4
లంకా జారీ అసుర సంహారే
రామజీ సియాకే కాజ సంవారే 5
లక్ష్మణ మూర్చిత పడే పకారే
ఆని సజీవన ప్రాణ ఉబారే 6
పైఠి పతాల తోరి జమకారే
అహి రావణకీ భుజా ఉఖారే 7
బాయేఁభుజా అసురదల మారే
దహినే భుజా సంకటజనతారే 8
సుర నర ముని ఆరతీ ఉతారే
జైజైజై హనుమాన ఉచారే 9
కంచన థార కపూర్ లౌభాయీ
ఆరతి కరత అంజనీ మాయీ 10
జో హనుమాన్‌కి ఆరతి గావై
బసి వైకుంఠ అమర్‌పద పావై 11

# హనుమత్తత్త్వము

( శ్రీ ద్వారాకా శారదా పీఠాధీశులు)

శ్లో॥ ఉల్లంఘ్య సింధో స్సలిలం సలీలం
యః శోకవహ్నిం జనకాత్మజాయాః
ఆదాయ తేనైవ దదాహ లంకాం
నమామి తం ప్రాంజలి రాంజనేయం॥

మనసనాతన ధర్మమునందు అనేకములైన ఉపాస్య దేవతలున్నారు. స్మార్తోపాసనయందు పంచదేవోపాసన ప్రసిద్ధమైనది. కాని, ఈ ఉపాస్య దేవత లందరిలోను సాకార బ్రహ్మచర్యరూపాన్ని గురించి వివరించాలంటే హనుమంతుడు మాత్రమే అగ్రాసనా న్నలంకరించదగిన వాడు. సమ్యగ్బ్రహ్మ చర్యపాలన, శత్రునిగ్రహము, కామవిజయం, కార్యసిద్ధి మున్నగు విషయములదృష్ట్యా రుద్రావతారమూర్తియగు హనుమంతుడు అత్యధిక ప్రసిద్ధిచెందెను. ఉపాసనాపద్ధతిని గ్రహించాలంటే రామాయణాంతర్గత శ్రీ హనుమచ్చరిత్రావ లోకనము పరమావశ్యకము దాస్య భక్తికి హనుమంతుడు మాత్రమే ప్రముఖమైన ఉదాహరణ

శ్లో॥ శ్రీవిష్ణుః శ్రవణేపరీక్షి దభవద్వ్యైయాసకిః కీర్తనే
ప్రహ్లాదఃస్మరణే తదంఘ్రిభజనేలక్ష్మీ పృథుఃపూజనే
అక్రూరత్వభివందనే కపిపతిర్దాస్యేత సఖ్యేఽర్జునః
సర్వస్యాత్మనివేదనేబలి రభూత్కృష్ణాప్తితేషాంపరం॥

హనుమంతుడు తాను వానరుడై దాస్యభక్తిప్రభావముతో రామదాసుడై కూడ దేవత కాగలిగినాడు. ఇట్టి స్థితిని ఏ కపీ

పొందలేకపోయాడు. హనుమంతుని ఆజన్మబ్రహ్మచర్య పాలనాధర్మము సర్వదా అద్వితీయమైనది. ఇట్టి శ్రేష్ఠోదాహరణ సృష్టియందు మరెందునూ కానరాదు. అష్టాంగ బ్రహ్మచర్యము విషయములో శాస్త్రవర్ణన లభిస్తుంది. కాని, యోగ వేదాంగాది స్వాధ్యాయము ద్వారా దివ్యజ్ఞానాభ్యాసాలుకూడ అవసరమై యున్నవి. జన్మాంతరీయస్థితి కూడ చూడబడుచున్నది. ఈ దృష్ట్యా సర్వస్వ సాధనాసంపన్నుడూ, రుద్రమూర్తీయగు హనుమంతుడు అజన్మ బ్రహ్మచర్య పరిపాలన ద్వారా అపరిమిత శక్తిశాలియై శ్రీరామగాథను అమర మొనర్చినాడు.

అయిననూ హనుమదుపాసన ఉగ్రమని చెప్పబడు చున్నది. కావున, సాధకుడు తత్సంబంధమగు అభిచార (మారణ, మోహన) ఉపాసనలు చేయరాదు. ఆ మహనీయునకు సాదర ప్రణామము లందజేయుచు ముగించుచున్నాము.

శ్లో॥ *మనోజవం మారుతతుల్య వేగం జితేంద్రియం బుద్ధిమతాం వరిష్ఠం*
*వాతాత్మజం వానరయూథ ముఖ్యం శ్రీరామదూతం శిరసా నమామి॥*

**శ్లో॥ బుద్ధిర్బలం యశోధైర్యం నిర్భయత్వ మరోగతా**
**సుదార్ఢ్యం వాక్పటుత్వం చ హనుమత్స్మరణా ద్భవేత్॥**

*(ఆనందరామాయణం)*

భగవదవతారమూర్తియైన హనుమంతుని ఉపాసించు టకు కొన్ని సంప్రదాయ పద్ధతులున్నాయి. తదనుసారం శ్రద్ధాభక్తి విశ్వాసములతో ఆరాధింపగల్గినవాడు, అష్టసిద్ధులతో బాటు ఆత్మోద్ధరణ కూడ జరుగుతుంది. శ్రీరామభక్త హనుమన్మందిరములు లేని గ్రామములు మన భారతదేశమునందు లేవనియే చెప్పాలి. అపార దయా సముద్రుడైన హనుమంతుని స్మరించి, ఆరాధించి మీ రందరూ కృతకృత్యులగుదురుగాక! (శ్రీ శృంగేరీ పీఠాధీశ్వరులు)

# మహాబలశాలి హనుమంతుడు

(శ్రీ పూరీ గోవర్ధన పీఠాధీశ్వరులు)

అంజనీపుత్రుడు.పవనసుతుడు, రుద్రావతారమూర్తి, కేసరీ నందనుడు, సాధు శిరోమణి, కపి శిరోమణి, భక్త శిరోమణి, పాపనాశకరుడు అని అనేక నామములచే ప్రసిద్ధి చెందిన హనుమంతుని గూర్చి 'ఇందరికి ఇతడు ఎలా పుత్రుడు కాగలిగా'డనే సందేహం కలుగుతుంది. కాని, వాస్తవాన్ని విమర్శించి అర్థం చేసుకోగలిగిననాడు అన్నింటికీ చక్కని సమాధానము లభిస్తుంది. రుద్రావతారుడు కావడంచేత శంకర నందనుడైనాడు. 'ఆత్మావై జాయతే పుత్రః' అను శాస్త్ర వచనానుసారము వానర రాజగు కేసరికి ఔరసపుత్రు డగుటచే 'కేసరీనందను' డనడం సుసంగతము. 'పుంజికస్థల' అనే అప్సరస శాపగ్రస్థయై కామరూపము గల దివ్యాతిదివ్య వస్త్రాభిభూషితయై పర్వతముమీద విహరించుచున్నది. వాయుదేవుడు ఆమెవైపు పురోగమించాడు. ఆమె వెంటనే 'పతివ్రతనగు నన్ను స్పృశించి తన సర్వనాశనాన్ని కోరు వాడెవడు?' అని గద్దిస్తూ పలికెను. అంతట సర్వప్రాణ స్వరూపుడగు వాయుదేవుడు బదులుగా " దేవీ అటువంటిదేమీ లేదు. అనంతకోటి బ్రహ్మాండనాయకుడు, అనాథనాథుడు, కరుణా వరుణాలయుడు, నిర్గుణనిరాకారుడూ అయిన భగవానుడు భూభార హరణార్థం మానవరూపమున అవతరింపనున్నాడు. ఆ పరమాత్మ సేవకై నేను నీ గర్భము నుండి పుత్రరూపమున అవతరించదలచాను. దయతో నన్ను క్షమింతువుగాక" అన్నాడు. అంతే, పవనసుత-అంజనీపుత్ర అను నామాలు హనుమంతుడికి విఖ్యాతమైనాయి.

ఈ విషయం సర్వస్వాన్నీ విశ్వసించలేనివారికి కూడ హనుమద్రూపమునందు అనన్య సామాన్యమైన వ్యక్తిత్వము గోచరమౌతుంది. పదునాలుగు లోకాలనూ జయించిన రావణునివంటి జగజ్జెట్టియొక్క నగరమందు ఏకాకిగా నిర్భయముగా ప్రవేశించి, వాని ఎదుట నిలచి, తన ప్రభువునకు జయజయరావములు

పలుకుతూ "రావణా! సావధానుడవై యుందువుగాక! న న్నెదుర్కొనవలయునని నీవుచేయు ప్రయత్నము నీ సర్వనాశనానికే దారితీస్తుంది. మహా బలపరాక్రమశాలురైన రామలక్ష్మణులకు నేను సేవకుడను. అజేయ బలపరాక్రమశాలీ, వానరరాజూ అయిన సుగ్రీవుడు తన సేనా పరివారములతో వారిని సేవించుచున్నాడు. ఈ విశాల ప్రపంచమునందు ఎంతటి కఠినమైన కార్యమునైనా సాధించడమునందు ఈషణ్మాత్ర క్లేశాన్నీ పొందని శ్రీరామదూతను. మహేంద్రుని వజ్రాఘాతము కూడా నా దేహమును స్పృశించి వ్యర్థమైనది. ఈ ప్రపంచమంతా నా కెదురు నిలచిననూ దానిని నాశనముచేసి తీరుతాను. వాయునందనుడను కావడం వలన నేను కూడ అంతటి బలశాలిననియే తెలిసికొను" మనెను.

"వానరా! ఇది రావణుని లంక అనే విషయాన్ని విస్మరించి ప్రగల్భాలు పల్కుతున్నావు. దేవ దానవ మానవులందరూ ఎవరి నామము విన్నంతమాత్రాన భయకంపితులగుదురో అట్టి రావణ చక్రవర్తిముందా నీ వాగాడంబరం?" అనగా "ఏకమాత్ర రావణుడొక లెక్కానాకు? వేలాది రావణులు కలసివచ్చినా నా ముందు నిలువ జాలరు" అని సమాధాన మిచ్చాడు హనుమ. "రావణునివద్ద అనేకమైన శస్త్రాస్త్రములున్నవి. "వాటిని వర్ణింపజాల"మని వారు పలుకగా, "మీ ఆయుధములన్నీ భూమియందే ఉంటాయి. నేను పర్వతాలతోనూ, మహావృక్షాలతోనూ ప్రహరణ నారంభించితే ఈ సృష్టియే తలక్రిందులైపోతుంది. మీరు చేయగలిగింది చేయండి. నేను ఇచ్చటకు వచ్చిన పనియగు జానకీ సందర్శనము గావించి, మీరు చూస్తుండగనే ఈ లంకను నాశనం చేసి మరలిపోతుంటే, మీరంతా చేతులు నలుపు కుంటూ పశ్చాత్తాపము చెంది తీరుతారు" అని ప్రకటించడమే కాకుండా - మహా బలశాలి యగు హనుమంతుడు బుద్ధిబల, బాహుశక్తులతో తన ప్రతిజ్ఞ లన్నింటినీ పూర్తి చేశాడు. "సంకట సమయములందు ప్రతి వ్యక్తియందును హనుమద్భావన, కార్యక్షమత్వములు జాగృతమగునుగాక!" అని, విమలాంబా చంద్రమౌళీశ్వరులను ప్రార్థించుచున్నాను.

# వర్తమానకాలమందు హనుమదుపాసనావశ్యకత

## (శ్రీ బదరీ పీఠాధీశ్వరులు)

నేటి భారతదేశంలో అర్ధకామాలపై ధర్మశాసనం లేక పోవడంచేత అమర్యాదమైయై ఏషణులు పల్లవించి, పుష్పించి ఫలిస్తున్నాయి. బాల, వృద్ధ, స్త్రీ, పురుష భేదరహితముగా కామాచార, అభక్ష భక్షణాదిగాగల ప్రవృత్తులలో చిక్కుకుని విమోహితులై వ్యక్తి - సామాజిక - రాష్ట్ర - దేశాల విషయము లందు భ్రష్టులగుచున్నారు. ఒకవేళ ఎచ్చటనైనా న్యూనాధిక రూపమునందు ధార్మికత్వముగానీ, ఆధ్యాత్మ చింతన కానీ ఉంటే అక్కడకూడ వాటి ఆవరణలో దంభ, పాషండాది దుష్టవృత్తులు పనిచేయుచున్నవి. ఈ విషయ విమోహక దుస్థితిలో హనుమ దుపాసన పరమావశ్యకమైయున్నది. అతని చరిత్రవలన మనకు బ్రహ్మచర్యవ్రతపాలన, శీలరక్షణ, బలబుద్ధుల వికాసము, శ్రీరామునియందు అభిమాన రహితమైన దాస్యభావము మున్నగు మహత్తర గుణోపదేశములు లభించును.

"దేవోభూత్వా దేవంయజేత్" అనునది ఉపాసనా ముఖ్య సిద్ధాంతము. ఉప = సమీపము, ఆసన = ఉండుట (సమీప మందుండుట) అని అర్థము. ఏ ఉపాసనద్వారా ఇష్టదేవతయందలి గుణరూపశక్తులందు సామీప్యసంబంధం ఏర్పడుతుందో, సాకారత్వ మేర్పడుతుందో, అదియే ఉపాసనా తాత్పర్యోద్దేశ్యమైయున్నది.

నేటి ఈ విషమస్థితిలో మానవమాత్రులకు విశేషించి బాలురకు, యువకులకు హనుమ దుపాసన అత్యంతా వశ్యకమైనది. బుద్ధి, వీర, బలాదులను ప్రసాదించి హనుమంతుడు తన భక్తులను సంరక్షిస్తూ ఉంటాడు. భూత ప్రేత రాక్షసాదులు ఆ మహాత్ముని నామోచ్చరణ

మాత్రముచేతనే పారిపోతాయి. స్మరణమాత్రముచేతనే అనేకరోగాలు శాంతిస్తాయి. మానసిక దౌర్బల్య సంఘర్షణలలో ఆ స్వామి సహకారం లభిస్తుంది. ఆయన సహకారము వలననే శ్రీ తులసీదాస మహాకవికి శ్రీరామదర్శన మహద్భాగ్యం లభించింది. నేడు కూడ చాలమంది భక్తులకు ఆ మహనీయునీ అనుగ్రహప్రసాదం లభిస్తూనేయుంది. కావున,హనుమత్కృపను సంపాదించుట కొరకు శాస్త్రప్రతిపాదిత ఉపాసనా పద్ధతులు గలవు. వాటి ననుసరించి ఉపాసనలో సంలగ్నులు కాగలిగిన నాడు, అనేక లౌకికసిద్ధులు లభిస్తాయి. దేశ ఔన్నత్యానికి అనేక కార్యకలాపాలు కొనసాగుతున్నాయి. కాని ఆధ్యాత్మిక రంగంలో జరుగవలసినంత కృషి జరగడములేదు./ తత్ఫలితంగా భౌతికసమృద్ధి మానవునికి వరదానముగా కాక అధిశాపముగా నున్నది. ఇట్టిస్థితిలో దేశమునకు కావలసిన ఆదర్శము మనకు హనుమచ్చరిత్రయందు లభ్యమగుచున్నది. భగవత్తత్త్వ విజ్ఞానమునకు, భక్తిసేవలకు, హనుమంతుడు మనకు ఉజ్జ్వలమగు ఉదాహరణము. మహోత్తమ భావాలతో భగవదనురక్తి - సేవలకు, వ్యక్తిత్వ పూర్ణవికాసాలకు ఉదాహరణలు హనుమచ్చరిత్రయందే లభిస్తాయి.

హనుమంతుడు బాలబ్రహ్మచారి. ఆ మహనీయుని ధ్యానబ్రహ్మచర్యానుష్ఠానము వలన నిర్మలాంతఃకరణమునందు సమగ్రమగు భక్తికలుగుతుంది. హనుమచ్చరిత్రలో శక్తిసంచయ - సదుపయోగములు, భగవద్భక్తి , నిరహంకారము మున్నగునవి సంపూర్ణముగా యుండుటవలన అతనిని ఆరాధించడము వలన - ఆ సద్గుణములన్నీ సాధకులూ, భక్తులూ అయిన యువకులకూ, బాలురకూ కూడా లభించును.

## సదా రక్షకుడు హనుమంతుడు

శ్లో॥ యదివా త్రిద శేశానాం న దృష్ట్వాస్మృత శ్రమః
బద్ధ్వా రాక్షసరాజా మానయిష్యామి రావణ॥

తా॥ "స్వర్గంలో కూడ సీతాదేవి లభించనిచో నేను త్రైలోక్యవిజేత అయిన రాక్షసరాజగు రావణాసురునే బంధించి తీసుకువస్తా" నని. శ్రీరామ భక్తుడగు హనుమంతుని సత్యోక్తి.

అందువలననే శ్రీరామచంద్రుడు హనుమంతుని యశస్సును గానం చేస్తూ-'యుద్ధమందు మారుతి చూపిన పరాక్రమాన్ని యమేంద్రోపేంద్రకుబేరాది లోకపాలుర యందు కూడ జూడజాలము' అనెను.

శ్లో॥ న కాలస్య న శక్రస్య న విష్ణో ర్విత్తపస్యచ
కర్మానితాని శ్రూయంతే యానియుద్ధే హనూమతః॥

హనుమంతునివలె పరాక్రమశాలియై నిష్కాముడైన వాడే ధర్మాన్ని రక్షించగలడు. సమర్పణ, త్యాగం, కర్తవ్య పూర్తియందు నిష్ఠలేనివాడు-సత్యమగు సేవకుడుగాగాని, ధర్మరక్షకుడుగా గానీ కాజాలడు. అసక్తిరహితమైన కర్మ సాధనను గీతాచార్యులు సిద్ధి సోపానముగ వ్యక్తపరచెను. హనుమంతునివంటి నిష్కామ పరాక్రమ వంతుడుగు సేవకుడు లేనిచో శ్రీరామచంద్రుని సత్పక్షమునకు విజయలక్ష్మి లభించి యుండెడిదికాదు. యుద్ధకాండమందు జాంబవంతుడు "హనుమంతుడు జీవించియున్నచో మనమందరము

లేకపోయిననూ శ్రీరామచంద్రునకు విజయము నిశ్చయముగ లభించి తీరుతుంది" అంటాడు. ఆ మాట వాస్తవమేగదా! సేవకునకు నిష్కామభావమే కాకుండా సత్య. బ్రహ్మ చర్యము లత్యంత ఆవశ్యకములై యున్నవి. శారీరక సప్తధాతుసారమగు శుక్రనామకధాతువును సంరక్షించుటయే బ్రహ్మచర్యమునకు అర్థము. సత్యమనగా మనోవాక్కర్మల ఏకత్వము. ఈ రెండింటికినీ ఆదర్శమూర్తి హనుమంతుడు. అతని శరీరము అఖండ బ్రహ్మచర్యమునకు ప్రసిద్ధి నొందినది. ఆ ఈ కారణము వలననే ఆయన వజ్రాంగుడని పిలువబడ్డాడు. ఆయన బలపరాక్రమాలకు హద్దులు లేవు. సత్యమునకు హనుమచ్చరిత్ర అద్వితీయమైనది. వాక్కుచేత అతడు శ్రీరామచంద్రునకు వందన మందజేస్తూ అతనిని హృదయమం దారాధిస్తున్నాడు కూడ.

శ్రీరామభక్తి, సద్గుణముల కారణంగానే హనుమంతుని స్మరణ మమోఘమై, ఫల ప్రదమైనది. లౌకికసమస్య లెదురైనపుడు కార్యసాధనకు భక్తులు శ్రీరామసమేతుడైన హనుమత్స్మరణ చేయవలెను. భక్తజనవశంకరుడగు హనుమంతుడు తన సేవకుని అభీష్టమును సర్వదా నెరవేర్చుటకు సంసిద్ధుడగు చుండును. రామరహస్యోపనిషత్తునం దతడిలా అన్నాడు -

శ్లో॥ "లౌకికే సమనుప్రాప్తే మాం స్మరే ద్రామసేవకం"

## శ్రీ రామనామ రసికుడు హనుమంతుడు

హనుమంతుడు తన విశేషకాలాన్ని రామనామ సంకీర్తనయందే లగ్నం చేస్తాడు. నామసంకీర్తనమాత్రంచేతనే ప్రేమోన్మత్తు డౌతుంటాడు. అతని నేత్ర కమలాల నుండి ప్రేమాశ్రువులు జలజల రాలుతుంటాయి. సుదీప్త రూపంలో అతని శరీరము రోమాంచితమౌతుంది. శ్రీహనుమత్సంహితోక్త నిమ్నలిఖిత శ్లోకము లందు, హనుమంతుడు తన రసనేంద్రియమున కీ విధముగా ఆదేశించినాడు -

**శ్లో॥ "హే జిహ్వే జానకీజానే ర్నామం మాధుర్య మండితం**
**భజస్వ సతతం ప్రేమ్నా చ ద్వాంఛాసహితం స్వతం॥**
**జిహ్వే శ్రీరామ సంస్మరణే విలంబం కురుషేలాపేకథం**
**పృథాయాసాద తే కించి ద్వినా శ్రీరామసుందరం॥**

**శ్లో॥ ఆసీనేవా శయనేవా త్విష్ఠన్వా యత్రకుత్రవా**
**శ్రీరామనామ సంస్మృత్య యాతితస్మరణం పదం 11**

తా॥ ఓ రసనేంద్రియమా! నీవు శుభములు కోరుచున్న యెడల శ్రీ జానకీపతియొక్క మధురాతి మధుర శ్రీరామ నామమును సతతమును ప్రేమపురస్సరముగా స్మరించు చుండుము. ఓ రసనేంద్రియమా! రామనామోచ్చారణకై ఎందులకు ఆలసించు చున్నావు? మధుర మనోహర శ్రీరామ నామోచ్చారణ రహితముగ క్షణకాలముకూడ వ్యర్థము చేయరాదు. పరున్నా, నిలబడియున్నా, ఏ దశయందైనా శ్రీరామ నామస్మరణ చేయువాడు పరమపదాన్ని పొందుతాను.

శ్రీరామ నామమును హనుమంతుడు తన జీవన సర్వస్వముగ భావించాడు.

**శ్లో॥ కేవలం రామనామైవ సదా మ జ్జీవనంమునే**
**సత్యం వదామి సర్వస్వం ఇదమేకం సదా మమ॥**

"మునీ! ఏకమాత్రమైన శ్రీరామనామమే నా జీవనము. సదా శ్రీరామనామమే నాకు ఏకమాత్ర మైన సర్వస్వమై యున్నది". హనుమంతుడు విశ్వసనీయమగు తన హృదయమందు రామనామమునే పరమతత్త్వముగ స్వీకరించెను. ఇతరేతరములైన సాధనములు అతని దృష్టిలో అత్యల్పములు. ఆదినారాయణమందలి సేతుబంధన ప్రకరణమందు హనుమంతుడు నలనీలురకు శ్రీరామ నామము నుపదేశించుచు....

**శ్లో॥ ఏకతః సకలామంత్రా ఏకతో జ్ఞానకోటయః**
**ఏకతో రామనామస్యా దదపిశ్యా న్నవైసమం**
**దేశకాల క్రియాజ్ఞానా దనపే క్ష్యః స్వరూపతః**
**అనంతకోటిఫలదో రామమంత్రో జగత్పతేః॥**

త్రాసుయందలి ఒక సిబ్బెయందు సమస్త మహా మంత్రములనూ, అనంతకోటి జ్ఞానధ్యానాది సాధనా ఫలములనూ వుంచి - రెండవదానియందు కేవల శ్రీరామ నామమును మాత్రముంచినచో అవన్నీ కలసియు దీనితో సరితూగవు. శ్రీరామ నామారాధనయందు దేశకాలాది పవిత్రతలు అనుష్ఠానాది క్రియలు, జ్ఞానాదులు అవసరములేదు. శ్రీరామనామ మంత్రోచ్చారణ మాత్రము చేతనే అనంతకోటి ఫలములు లభించును.

శ్రీరామనామ భజనమందలి విలక్షణమే మన 'తుమిరి పవనసుత పావననామ, అపనేబసకరి రాకేవు రామో'.

సర్వతంత్ర స్వతంత్రుడూ సర్వేశ్వరుడూనై పరమ ప్రభువును కూడ స్వవశము చేసికొనగల శ్రీరామనామ కీర్తనతో సమమైన అన్యసాధన మరేమి గలదు?

స్నేహపూర్వకముగ శ్రీరామనామమును జపించువారి ఎడల హనుమంతుడు ప్రసన్నత గలిగియుండును. అట్టి వారికి తాను కల్పవృక్షమై సమస్త మనోరథములను సఫల మొనర్చును.

శ్లో॥ యే జపంతి సదాస్నేహా న్నామం మాంగల్య కారణం
శ్రీమతో రామచంద్రస్య కృపాళో మమ స్వామినః
తేషా మర్థే సదా విప్ర ప్రదాతాహం ప్రయత్నతః
దదామి వాంఛితంనిత్యం సర్వదా సౌఖ్యముత్తమం॥

విప్రవర్యా! నా స్వామియు, దయాసాగరుడు, శ్రీమంతుడు నైన శ్రీరామచంద్రుని మంగళకర నామమును ఏమానవులు సదా ప్రేమపూర్వకముగ జపింతురో వారి సమస్తమైన కోరికలను నేను అనుక్షణము ప్రయత్నపూర్వకముగ నెరవేర్చుచు, ఉత్తమ సుఖములను ప్రసాదింతును.

ఈ రీతిగ హనుమంతుడు నామకీర్తనయందు సదా జాగరూకుడై యుండును. కీర్తన ప్రియులందరినీ సదా రక్షించుచు అతడు సహకరించుచుండును.

## "హనుమచ్చరిత్రపై సింహావలోకనం"

ధర్మమే ప్రాణ స్వరూపంగా గల భారతావని యందు హనుమంతుని చిన్న లేక పెద్ద దేవాలయము గాని, మందిరముగాని, విగ్రహము గాని లేని నగరము కానీ, గ్రామముకానీ, జనపదముగానీ లేవు. వ్యాయామ కళాశాల యందు కూడ విగ్రహాలు లేనిచోట కనీసం హనుమంతుని మట్టిబొమ్మనైనా పెట్టుకొని పూజించుచున్నారు. తను మనః ప్రాణాలలో అననేల! వీర హనుమ త్ర్పభావములేని ప్రదేశము ఈ భారతావనియందే లేదని చెప్పవచ్చును. మనకు శక్తినీ, భక్తినీ, సమర్పణనూ, నిష్కపట సేవనూ, త్యాగ బలి దాన భావాదులను అతడు సదా ప్రసాదిస్తూనే యుంటాడు. పరమ ఆదర్శమూర్తి యగు పవన తనయుని గాథ జ్యోతిర్మయ స్తంభసదృశంగా మనకు కళ్యాణమార్గాన్ని, నిశ్చితమగు దిశను నిర్దేశిస్తూంటుంది. శ్రీ సీతారాముల అనన్యభక్తుడైన హనుమంతుడు అఖండ బ్రహ్మచర్య

వ్రత పాలకుడు, వీరత్వ, శూరత్వ, బుద్ధిత్వ, దక్షత్వాది సద్గుణములకు అతడు నిధి. వజ్రాంగుడు, అత్యంత శక్తిసంపన్నుడు, పరమ పరాక్రమధీశాలి, శాస్త్రపారంగత విద్వాంసుడు, పరమనీతిజ్ఞుడు, సరళస్వరూపుడు, జీవిత సర్వస్వాన్నీ రామాంకిత మొనర్చినవాడు. అతని రోమ రోమమును రామమయము. ఒకానొకసారి అతడు శ్రీరామునితో-

**శ్లో॥ దేహదృష్ట్యాతు దాసోఽహం జీవదృష్ట్యా త్వదంశకః**
**వస్తుతస్తు త్వమేవాహం ఇతి నిశ్చితమేః మతా॥**

అనగా "ప్రభూ! దేహదృష్ట్యా దాసుడనగు నేను, జీవ రూపేణ మీ అంశను కాని, పరమార్థదృష్టితో చూడగా నేనూ మీరూ ఒకటేనని నా నిశ్చితాభిప్రాయము" అనినాడు.

హనుమంతుడు ప్రసన్నుడగుట ఆలస్యము గాదు. "రామ రామ సీతారామ" అని జపిస్తే చాలు. ఆ రామభక్తుడు ప్రసన్నుడౌతాడు. మానవుడెలాగైనా భగవదోన్ముఖుడు కావాలనీ, జన్మ జరా మరణాదుల నుంచి ముక్తి నందాలనీ, దయామయుడైన ప్రభునివైపు పురోగమించాలనీ, స్వామికి సర్వస్వాన్నీ సమర్పించి తాను సునిశ్చిత మంగళ ప్రదముల నందాలని నిరంతరము ప్రయత్నించాలి. ఇందుకు కృపామయమూర్తి యైన శ్రీ హనుమంతుడు సదా ప్రయత్నిస్తాడు. ఏదో వంకతో ప్రేరణా, ప్రోత్సాహములను ప్రసాదిస్తూంటాడు. అతడు ప్రాణాధికంగా ప్రేమిస్తూంటాడు కూడ.

అమంగళముల నంతముచేసి సన్మంగళములను చేకూర్చునట్టి భక్తవరుడు హనుమంతుడు. భక్త శ్రేష్ఠుడు, భక్తజనరక్షకుడు అయిన పావని చరిత్ర పరమ పవిత్రమై, పరమమధురమై, పరమాదర్శము, అత్యద్భుతమునై యున్నది. పావని జనని పుణ్యశీలిని యగు

అంజనాదేవి. కాని రుద్రవీర్యసముద్భవునిగ, వాయుసుతునిగ, కేసరీ నందనునిగ ఆయనకు నామాంతరములు గలవు. అనగా శివ, వాయు, కేసరు లీతని జనకులు. ఈ విషయాలను స్పష్టీకరించు గాథ లనేకములుగలవు. వివిధ పురాణ వర్ణిత, కల్పాంతర భేద గాథలను సమన్వయపరచుకొనగల సంప్రదాయ సిద్ధమైన ఆధ్యాత్మికదృష్టి, శ్రద్ధ, విశ్వాసము లత్యవసరములై యున్నవి. ఈ విషయ సర్వస్వముపై పురాణాలలో కూలంకషచర్చ జరిగియున్నది.

---

*కిష్కింధాకాండలో శ్రీరామచంద్రుడు:-*

**శ్లో॥ నాన్ ఋగ్వేదవినీతస్య నాయజుర్వేద ధారిణః**
**నా సామవేద విదుషః శక్యమేవం ప్రభాషితుమ్॥**

*(వాల్మీకి రామాయణం)*

తా॥ ఋగ్వేద, యజుర్వేద, సామవేదాధ్యయన రహితుడు ఈ రీతిని భాషింపజాలడు. **(అనగా హనుమంతుడు సర్వవేద పారంగతుడని యర్థము.)**

ఈ విధంగా కిష్కింధాకాండనుండి శ్రీరామ పట్టాభిషేక ఘట్ట పర్యంతము ప్రతీ ప్రకరణము నందు హనుమంతుడు ప్రధాన రూపమున విరాజిల్లినాడు. ఇతడు లేనిచో రామాయణము అసంపూర్ణముగనే యుంటుంది. ఇతనిని మనం రుద్రావతారునిగా భావించి "రుద్రమూర్తయే నమః"యని పూజిస్తూయున్నాము. ఈ మహాత్ముని స్మరణమాత్రమున బుద్ధిబలము, యశోధైర్యములు, ఆరోగ్య నిర్భయత్వములు, సుదృఢత్వ వాక్పటుత్వములూ కూడా లభిస్తాయి.

# మన హనుమంతుడు

శ్లో॥ గోష్పదీకృత వారాశిం మశకీకృత రాక్షసం
రామాయణమహామాలారత్నం వందేఽనిలాత్మజం॥

ఈ పవిత్ర భారతదేశములో జన్మించిన ధర్మాభిమాను లందరూ రామాయణ గ్రంథాన్ని పారాయణ చేస్తూనే యుంటారు. సామాన్యులు కూడా ఆ గ్రంథ ప్రతిపాద్య నాయకుడైన మర్యాదా పురుషోత్తముడగు శ్రీరామచంద్రుని గాథను న్యూనాధిక రూపములో పఠించియో, ఆలకించియోయే యుంటారు. ఈ పవిత్ర గ్రంథము మనకు మార్గదర్శకమైనది. మన ఉత్తమ సంస్కారములన్నింటిమీద రామాయణ ప్రభావము ఉంది.

తల్లులు మన బాల్యమునందే రామాయణ గాథను మనకు వినిపించేవారు. భజన సంఘాలవారు రామ భజనలను చేస్తూ భక్తజనావళిని ఆనందసాగరమున ముంచెత్తెడివారు. పౌరాణికులు శ్రీరామగాథను పఠించి మనకు వినిపించెడివారు. ఒక్క రామాయణ మహాకావ్యమునందే మాతాపితరుల, సతీపతుల, పితాపుత్రుల, సహోదరీ బాంధవుల, రాజు ప్రజల, ప్రభు సేవకుల పరస్పరకర్తవ్యాన్ని గురించి నేర్చుకోవలసినవి ఎన్నో ఉన్నాయి. రామాయణ గ్రంథ ప్రధాన నాయకుడు శ్రీరామ చంద్రుడే అయినా, అందులో కిష్కింధాకాండ నుండి శ్రీహనుమంతుని మహోన్నత గుణగణాలు మనకు విశేషంగా లభిస్తాయి.

✡ ✡ ✡

మ॥ తపనాకార ఘనద్యుతీ! నగధృతీ! వైతేయ కాలాకృతీ!
జపహోమాదికృతీ! బృహస్పతిమతీ! సంతుష్ట సీతాపతీ!
కపిరాజాప్తమతీ! మహాగుణతతీ! కాకుత్స్థ సేవారతీ!
విపులానందయతీ! ప్రభంజనగతీ! - విశ్వోన్నతీ! మారుతీ!

(శ్రీ కొట్ఠెలపూడి కోదండరామకవి)

# సుందరకాండ సారం

గ్రంధకర్త నామాది వివరణలు

మూలం : పరమపూజ్య
శ్రీశ్రీశ్రీ మొరార్జీ బాపూజీ మహరాజ్
సద్విచార్ పరివార్
అహమ్మదాబాద్ (గుజరాత్)

అనువాదకులు : **శ్రీ పురాణపండ రాధాకృష్ణమూర్తి**

తులసీదాస మహాకవి పరమాత్మ ప్రార్థనతో సుందరకాండ రచనకు శ్రీకారం చుడతాడు. ప్రథమ మంత్రంలో ప్రభువుయొక్క నిర్వాణ ప్రద శాంతి ప్రద శాశ్వతరూప వందనం జరిగింది. ద్వితీయ మంత్రంలో గోస్వామి ప్రభువు నిలా యాచిస్తాడు.

**శ్లో॥ నాన్యస్పృహా రఘుపతే హృదయేఽస్మదీయే**
**సత్యం వదామి చ భవా నఖిలాంతరాత్మా**
**భక్తిం ప్రయచ్ఛ రఘుపుంగవ నిర్భరాం మే**
**కామాది దోషరహితం కురు మానసం చ॥**

ఈ శ్లోక భావం అత్యంత సుందరమైనది.

"ప్రభూ! నువ్వు అఖిల బ్రహ్మాండాలకూ అంతరాత్మవు. సర్వుల హృదయభావాలనూ నువ్వెరుగుదువు. హేరఘు పుంగవా! నాకు నీ దృఢ భక్తిని ప్రదానం చెయ్యి. నా అంతరంగం నుండి కామాది వికారాలను దూరం చెయ్యి."

తృతీయ శ్లోకంలో హనుమ ద్వందనం జరిగింది. గోస్వామి హనుమంతుని సద్గుణాలను స్మరించనారంభిస్తాడు. మారుతి అనంత గుణాఢ్యుడని ఆయనకు తెలుసు. కనుకనే "సకలగుణ నిధానం" అని వందనం సంపూర్ణం చేసి సుందర కాండ కథను ఆరంభిస్తాడు.

'జామ్బవన్తకే వచన సుహా ఏ। సుని హనుమంత హృదయ అతిఖా ఏ। తబలగిమోహిపరిఖేహు తుదుభాయీ। సహిదుఃఖ కందమూలఫల బాఈ'

జాంబవంతుని సుందరకథనం హనుమంతునికి విశేషంగా నచ్చుతుంది. అతడు తోటి వానరులతోటి అంటాడు "సోదరులారా! నేను సీతామాతను అన్వేషించ వెళుతున్నాను. నేను మరలి వచ్చేవరకూ మీరు కందమూలాలను భక్షిస్తూనాకై ప్రతీక్షిస్తూ ఉండండి. నేను అవశ్యం మరలి వస్తానని మీకు విశ్వాసపూర్వకంగా చెబుతున్నాను. మరలి వచ్చే కాలపరిమితిని గురించి నేనిప్పుడు చెప్పలేకపోతున్నాను. కాని ఒక విషయం మాత్రం నిశ్చయం. ప్రభువులు నాకు అప్పగించిన పనిని మాత్రం నేను పూర్తి చేసుకొనియే వస్తాను."

తన అనుచర సహచరవర్గంతో తాను తప్పక మరలి వస్తానని హనుమంతుడు ఎందుకు చెప్పాడన్న ప్రశ్న ఉదయిస్తుంది. మరలి వచ్చే అవధి నిశ్చయం కాకుంటే సర్వులనూ శ్రీరామ సన్నిధికే పంపి ఉండేవాడు. సాగరాన్నే లంఘించలేని వారు లంకలో తనకేమైనా ఆపదవస్తే ఎట్టి సహకారాన్నీ అందించలేరని కూడా అతనికి తెలుసు. అయినా తన సహచరులందర్నీ అతడు తన రాకకై నిరీక్షించమనియే చెబుతాడు.

ఈ యోచనలో హనుమంతునికి ఓ దృఢమైన అభిప్రాయం ఉంది. పరోపకారంలో, లేదా, భగవత్కార్యంలో సర్వులూ ఈ దృష్టినే కలిగి ఉండాలి.

సర్వులనూ పంపివేసి, ఆపై స్వయంగా కార్యసిద్ధి సందేశంతో హనుమంతు డొక్కడే పురోగమించి ఉంటే శ్రేయస్సుఏకమాత్రుడైన హనుమంతునకు మాత్రమే దక్కుతుంది. కాని, భగవత్కార్య సంపాదనా యశస్సును ఆ మహాత్ముడు సర్వులకూ అందించా లనుకున్నాడు. అందుకే అతడు వారితో మీరు సాగరతీరాన్ని విడనాడి నేను మరలి వచ్చే వరకూ ఎక్కడకూ పోవద్దని కూడ చెప్పాడు. "రామకార్యాన్ని సాధించుకుని నేను మరలి వచ్చిన తరువాతనే మనమందరం కలిసి ప్రభు సన్నిధికి వెడదాము" అన్నాడు. తద్వారా కార్యసాధన వల్ల లభించిన ప్రశంసలు సర్వవిధాలా తన సమాజాని కంతకూ లభిస్తాయి కదా!

కీర్తి ప్రాప్తిలో సర్వులూ భాగస్వాములై ఉండాలన్నది హనుమంతుని దృష్టి. సత్కార్యంలో సర్వులనూ పాల్గొన జెయ్యాలి.

సాగరతీరంలో ఓ పర్వతం ఉంది. ఒక్క గెంతు గెంతి మారుతి దాని పైకి ఎక్కాడు. రామకార్య సంబంధితమైన సంపూర్ణ యాత్రలో అతడుమూడు పర్వతాలను అధిరోహించాడు. ప్రథమ పర్వతం ఎక్కి దాహంగా ఉన్న వానరులకు అతడు సరోవరాన్ని గురించి చెప్పాడు. ద్వితీయ పర్వతం ఎక్కి సాగరోల్లంఘన చేసాడు. తృతీయ పర్వతం లంకలో ఉంది.

పర్వతత్రయాన్ని అధిరోహించడమంటే సాధకుడు పరమాత్మ సంధానంలో మనసా, వాచా, కర్మణా-చాంచల్య కంపనాలు రానట్టి దృఢమైన భూమికపై స్థిరుడై ఉండడం.

గోస్వామి భావనానుసారం పర్వతం - ధైర్య అచలతా సర్వస్వప్రతీక. భగవత్కార్యానికి ధైర్య, స్థైర్య, అచలతత్వాలు లేకుంటే అదీ నెరవేరదు.

లంకా ప్రయాణవేళలో మారుతి సహచరులతో అంటాడు. "సోదరులారా! నేను బయలు దేరుతున్నాను నన్ను ఆశీర్వదించండి".

భగవత్కార్య సిద్ధికి సాధకుడు నిరహంకారి కావడము అత్యంతా వశ్యకమైనది. సత్కార్యం చేసినా మౌనంగా ఉండగల్గడం అత్యంతా వశ్యకమైనది.

సీతాన్వేషణార్థం బయలుదేరిన వానర భల్లూక దళాలలో భగవత్కార్యాన్ని నెరవేర్చగల శక్తిశాలి హనుమంతుడు మాత్రమే. అయినా అతడు నిరహంకారిగా, మౌనిగా ఉండిపోయాడు. పవనాత్మజుడు సర్వులకూ వినయంగా ప్రణమిల్లాడు. భక్తివర్ధిల్లడంతో సర్వులకూ ప్రణమిల్లాలన్నభావం జాగృతమౌతుంది. అహంకారభావమే శిరస్సుపై తాండవ మాడుతుంటే శిరస్సు ఒంగదు. నెత్తిమీద బరువు శిరస్సును అవనతం చేయడంలో ఆటంకాన్ని కలుగజేస్తుంది. జ్ఞాన, అహంకార భావాలనూ, పుస్తకజ్ఞాన - భారాలనూ మోసేవాడు నమస్కరించజాలడు. యధార్థ జ్ఞానం కలిగిన మీదటనే అహంకారం నశిస్తుంది.

హనుమంతునిలో 'నమత్వం' అనే ఈ మహత్తర గుణాన్ని ఇక్కడ తిలకిద్దాము.

## శ్రేయాంసి బహువిఘ్నాని

పదే పదే రఘురాముని శ్రీచరణారవిందాలను స్మరించి మారుతి పైకి ఎగిరాడు. అతడు ఆకాశమార్గంలో ఎగురు తున్నాడు.

సాగరదేవుని హృదయం హర్షోల్లసితమై "నేడు నాజన్మ ధన్యమైనది. నన్ను లంఘించుచున్నది. ఓ రామభక్తుడు కదా! ఇది నాకు మహాదృష్టమే!" సాగరగర్భంలో మైనాక నామకపర్వతరాజు ఉంటున్నాడు. అతనికి రెక్కలున్నాయి. పురాణాలను అనుసరించి ఆదికాలంలో పర్వతాలన్నిటికీ రెక్కలుండేవి ఆపర్వతాలు ఎగిరి అహంకారవశాన యోచించకుండ ఎక్కడ పడితే అక్కడ వ్రాలుతుండేవి. దానివల్ల గ్రామాలకు గ్రామాలు అణగి పోయేవి. కనుక, లోకకళ్యాణార్థం మహేంద్రుడు వజ్రాయుధంతో వాటి రెక్కలను నరికేసాడు. కానీ, మైనాకునకు మాత్రం సాగరగర్భంలో ఆశ్రయం లభించడంవల్ల, అతడు సురక్షితముగా ఉండిపోయాడు.

నిజాశ్రితుడైన మైనాకునితో సాగరుడు "మైనాకా! నువ్వు పైకిలేచి భగవద్భక్తుడైన హనుమంతునకు విశ్రాంతిని ప్రసాదించు" అన్నాడు. మైనాకుని శిఖరాలు స్వర్ణమయాలు. సాగరతలంనుండి అతడు బయటకు లేచాడు. చేతులు జోడించి అతడు మారుతిని ప్రార్థిస్తూ "హనుమా! నా ఆతిధ్యాన్ని స్వీకరించు. కొంతసేపైనా నాపై విశ్రమించు. మార్గం సుదీర్ఘంగా ఉందికదా!" అంటాడు.

ఈ ప్రసంగంలో తులసీదాసభక్తుని భావాన్ని గ్రహించండి. జీవితంలో భగవత్ప్రాప్తికై యాత్ర కొనసాగేవేళలో స్వర్ణశిఖర సదృశమైన అనేక విశ్రమస్థలాలు వస్తాయి. వైభవలోభాలు ఆకర్షిస్తాయి. సుఖ సాధనల బాహుళ్యం ఎదురుగావచ్చి ఆహ్వానిస్తుంది. సంపత్తుల ఆధిక్యత విపత్తి అనీ, సుఖాధిక్యత దుఃఖమనీ గోస్వామి అంటాడు.

హనుమంతుడు అత్యంత సావధానంగా ఉన్నాడు. అతడు యోచించి "స్వర్ణం మానవునికి విశ్రాంతి నివ్వదు. కాని దానిని తిరస్కరించనూరాదు" అనుకుంటూ, మైనాకశిఖరాలను మాత్రం స్పృశించి అతనికి కృతజ్ఞతలు తెలియజేస్తూ "మైనాకా రామకాజకీవా బినుమోహికహా విశ్రామ్" అంటాడు.

యాత్ర సాగుతూన్నది. దేవతలు హనుమంతుని బుద్ధిబలాన్ని తెలుసుకోదలచి - నాగమాత అయిన సురసను పిలిచి "అమ్మా! మారుతి మార్గానికి విఘ్నాన్ని కలిగించి, నువ్వు అతని బుద్ధి బలాన్ని పరీక్షించు" అని కోరాడు.

ఆకాశమార్గంనుండి సురస హనుమంతుని యాత్రా మార్గానికి అవరోధంగావచ్చి "నేడు దేవతలు నిన్ను నాకు ఆహారంగా సమర్పించారు. నేను నిన్ను భక్షిస్తాను" అంటుంది.

హనుమంతుడు చేతులు జోడించి "మాతా! నన్ను భక్షించడం వల్ల నీ ఆకలి తీరుతుందీ అంటే అలాగేకానీ. కాని నా ప్రార్థన ఒకటి ఆలకించు. నేను శ్రీరామకార్యార్థినై యాత్ర చేయుచున్నాను. శ్రీరామసందేశాన్ని జానకీదేవికీ, ఆ దేవి సందేశాన్ని రామచంద్రులకూ విన్నవించిన పిదప నేను నీ దగ్గరకు వస్తాను. ఆపై నీ ఆకలిని తీర్చుకొందువు గానీ, ప్రస్తుతం నా పురోగమనానికి విఘ్నం కలిగించకు" అన్నాడు.

సురస "నేను నాగమాతను. ఆకలివేసిన క్షణంలో నేను నా గ్రుడ్లనైనా సరే భక్షించివేస్తాను. అట్టిదశలో నిన్ను విడిచి పెడతానా? పైగా నువ్వు మరలి వస్తావనడానికి నమ్మకమేమిటి? ఇప్పుడే నేను నిన్ను మింగివేస్తాను" అన్నది.

హనుమంతుడు "మరలివస్తానని నేను వాగ్దానం చేస్తున్నాను. నువ్వు స్త్రీవి. నేను ఓ నారీమణిని ఉద్ధరించే కార్యంలో నిమగ్నుడనై

వెళుతున్నాను సీతాదేవి రావణుని బందీలో ఉంది. పరాధీనురాలైన ఆ నారీమణి సందేశాన్ని నేను శ్రీరామచంద్రులకు అందజెయ్యాలి, నువ్వు సహకరించవలసిందే" అని సామంగా చెప్పాడు.

సురస అంగీకరించకపోవడంతో - ఆమెను తనను మ్రింగడానికి రమ్మంటాడు.

సురస యోజన విశాలంగా తన నోటిని తెరుస్తుంది. మనసా రామచంద్రుని స్మరించి మారుతి తన శరీరాన్ని రెండు యోజనాలు పెంచుతాడు. సురస నాలుగు యోజనాలు తన వదనాన్ని విస్తృతం చేస్తుంది. హనుమంతుడు ఎనిమిది యోజనాల శరీరాన్ని ధరిస్తాడు చివరకు "సత జోజన తేహి ఆనసకీన్హా అతిలఘురూపమ పవనసుత లీన్హా" సురస శతయోజన వైశాల్యంతో తన నోటిని విస్తరింపజేయగా మారుతి అతి సూక్ష్మరూపాన్ని ధరించి యుక్తిగా కార్యాన్ని సాధించదలచి సురసనోట ప్రవేశించి, ఆమె నోటిని మూసుకునే లోపల బయటకు వచ్చేస్తాడు. "అమ్మా! నువ్వు నన్ను భక్షించాలికదా! నేను నీనోట ప్రవేశించి బయటకు వచ్చేసాను. నువ్వు నన్ను భక్షించినట్లే అయినది. ఇక నువ్వు నాకు మార్గాన్ని ప్రసాదించు" అనగా, హనుమంతుని బుద్ధిబలానికి అత్యంత ప్రసన్నురాలైన సురస అతణ్ణి ఆశీర్వదిస్తూ - "హనుమా! అవశ్యం నీ శ్రీరామకార్యం సిద్ధిస్తుంది" అని ఆశీర్వదించింది. సురస వెళ్ళగానే మారుతి పురోగమించాడు.

సురసను శిక్షించగల శక్తిసంపన్నుడైనా కూడా హనుమంతుడు అమెకు ఎందుకు నమస్కరించా డన్న ప్రశ్న వస్తుంది.

దైవకార్యాన్ని సాధించడానికి పురోగమించనున్న వాని సమక్షంలో దర్పపూర్ణమైన వ్యక్తిత్వం ఏదైనా ఎదురైతే సాధకుడు దానిని ఎదుర్కొనడానికి ప్రయత్నించరాదు. దానికి విపరీతంగా తన గరిమను వర్ధిల్లజెయ్యాలి. తద్వారా ప్రతిద్వంద్వి స్వయముగా లొంగిపోతాడు.

తల వంచేస్తాడు. రెండవ విషయం-విపరీతంగా వర్ధిల్లితే అనంతర కాలంలో అది తగ్గడం చాలా కష్టమవుతుంది. భక్తిమార్గంలో అధికారదర్పాన్ని జీర్ణం చేసుకుంటూ వినయంగా వినమ్రంగా కార్యాన్ని సాధించ ప్రయత్నించినవాడు తప్పనిసరిగా సఫలత్వాన్ని పొందుతాడు. భగవత్కార్యయాత్రలో స్పర్థ కలిగి ఉండడమే ప్రథమ విఘ్నమౌతుంది. భక్తితో ప్రతిద్వంద్విత్వవృత్తి లేనివానికి శత్రువులు కూడ తలలు వంచేస్తారు. అంతేకాదు శుభకామనలను వ్యక్తంచేస్తారు. అతని మార్గంలో వచ్చే అవరోధాలుగూడ ఆశీర్వాదాలుగా మారతాయి. స్పర్థను నివారించి మారుతి తనను సంఘర్షణ నుండి రక్షించుకున్నాడు. సురసారూపమైన అవరోధం నుండి ఆశీర్వాదం పొందాడు.

మహాత్ములు సురసను వాసనలకు ప్రతీకగా భావిస్తారు. వాసనలు సర్వదా అధికాధికంగా ముఖాన్ని నోటిని వ్యావృతం చేస్తూంటాయి. వాసనలకు ఎన్నడూ తృప్తి అనేది కలుగదు. వాసనల నుండి విశ్వంలో ఏమూలాకూడా రక్షణ పొందలేరు.

యావత్ సాగరం మీదా సురస వ్యాపించిపోయింది. భావమేమంటే సంసార సాగరం వాసనావృతమై ఉంది. అందుకే దాని బారినుండి ఎవరూ తప్పించుకోజాలరు.

"కంటకాన్ని కంటకంతోనే తొలగించుకోవాలి. సాంసారిక వాసనలన్నిటినీ జయించడానికి భగవద్భావాలను జాగృతం చేసుకోవా" లంటాడు తులసీదాసు.

సురసను తిరస్కరించి మారుతి పురోగమిస్తాడు. కానీ అతని గమనం అకస్మాత్తుగా ఆగిపోతుంటే తన ఛాయను ఎవరో బంధిస్తున్నట్లు అతనికి అనుభవం కలిగింది. నాలుగుదిక్కులూ చూచినా అతనికెవరూ కనబడలేదు. క్రిందకు చూడగా సాగరగర్భంలో కూర్చుని ఓ రాక్షసి తన ఛాయను స్తంభింపజేస్తున్నది. ఆ రాకాసి పేరు సింహిక.

భక్తిమార్గంలో ప్రథమ విఘ్నం పైనుండి వచ్చింది. రెండవ విఘ్నం సాగర గర్భంనుండి వచ్చింది. ఇది దాని ప్రథమ విచిత్రత. రెండవ విచిత్ర మేమంటే అది జలజంతువులను విడనాడి ఆకాశ జీవులను ఆకర్షించి భక్షించి వేస్తున్నది.

పరమాత్మ ప్రాప్తిమార్గంలో ఈర్ష్య కలిగి ఉండడం అత్యంత బాధాకర విషయమే. దీనిపట్ల సాధకుడు పూర్ణసావధానుడై చరించాలి.

సాగరంలో సింహిక ఉండడమంటే మానవహృదయం సాగర సదృశ విశాలమైనదైతే అందులో ఎక్కడో అక్కడ ఈర్ష్యాబీజం ఉంటుంది. సింహిక జలచరాలను భక్షించదు. ఈర్ష్యాస్వభావం అంతే. అది తనతో సమానులను వేధించదు. తనకన్న ఉన్నతులైనవారిని సర్వదా క్రిందకు పడగొట్టాలని ప్రయత్నం చేస్తుంది.

మానవుడు ఎవరిమీదనైనా ప్రత్యక్షంగా దెబ్బకొట్ట లేకపోతే అతడు వాని ఛాయను పట్టుకుంటాడు. ఛాయ నల్లగా యుంటుంది. భావ మేమంటే ఈర్ష్యాగ్రస్తుడైనవాడు పరుల శీలోజ్జ్వల చరిత్రను దర్శింపజాలక వాని ధూమాల పక్షాన్ని పట్టుకుంటాడు.

హనుమంతునికి ఛాయా శ్యామలత్వంలో కూడ కళంకమన్నది ఏదీలేదు. ఆ శ్యామలత్వం అతని రోమరోమాలలోనూ వ్యాపించియున్న శ్రీరామచంద్రుని శ్యామవర్ణ స్వరూపమే.

సింహిక మారుతి ఛాయను స్తంభింపజేయడంతో అతడు ముష్టి ప్రహారం చేసి పురోగమించాడు.

భగవద్యాత్రా మార్గంలో వాసన, ఈర్ష్యా రూపములైన విఘ్నాలను రెండింటినీ అధిగమించి మారుతి లంకానగరం చేరాడు. తీరంలోయున్న పర్వతాన్ని అధిగమించి లంకానగరాన్ని దర్శించ సాగాడు. సువర్ణనిర్మితమైన కోటను చూసాడు. అత డెన్నడూ రావణుని చూడలేదు. అయినా అతడు మనసా రావణుని ప్రశంసించాడు.

కారణం? అతడు పాషాణలోహ నిర్మితమైన కోటనుగాక, సువర్ణ నిర్మితమైన కోటనే ఏర్పాటు చేసాడు.

తులసీదర్శనంలో - బంగారుకోట మోహానికి ప్రతీకయే. ప్రపంచంలో మహామహాత్యాగు లనుకున్న వారు కూడా మోహముక్తులు కాలేదు. మోహగ్రంధి విచ్ఛేదం కానంతవరకు భక్తిసన్నిధికి చేరడం కష్టతరమే.

లంకలో ఆరామాలూ, ఉపవనాలూ, వాటికలూ ఉన్నాయి. మునులను సహితం మోహింపజేసే సుంద రాంగనలు నివసిస్తున్నారు. మదిరాపాన, మాంసభక్షణలు అక్కడ విశేషంగా కొనసాగుతున్నాయి. ఆ భోగనగరంలోని రమణీయ భీభత్స దృశ్యాలను హనుమంతుడు తిలకించాడు.

లంకానగరం యొక్క కోట నలువైపులనుండి రక్షకభటులచే అవరించబడి సురక్షితంగా ఉంది. అయోధ్యలో కాపలావాళ్ళులేరు. అయోధ్యలో మహత్వం స్వర్ణానికికాదు సమర్పణకుంది. ఏ సంపదలో సమర్పణ భావం లేకుండా అపహరణభావం ఉంటుందో అక్కడ కాపలాదారుల అవసరం ఉంటుంది. త్యాగమూ, సమర్పణా ఉన్న సంపదకు కాపలాదారుల అవసరం ఉండదు.

రావణుని భావసర్వస్వం అపహరణకు సంబంధించినదే. స్వర్ణలంకకు ప్రభువే అయినా అతడు తులం బంగారమైనా దానం చేయలేదు. ఈ విషయమై రామాయణంలో ఎక్కడా ఉల్లేఖించ బడలేదు.

నలువైపులా ఉన్న రక్షకభటులను తిలకించి, మారుతి రాత్రివేళ లంకలో ప్రవేశించా లనుకున్నాడు. కారణం? మానవమాత్రుని యదార్ధ స్వరూపం రాత్రివేళలోనే స్పష్టమౌతుంది. పగటివేళ మానవుడు కృత్రిమ వ్యవహార కపట రూపాదులతో తన చరిత్రను కప్పిపుచ్చుకుంటాడు.

హనుమంతుడు లంకయొక్క వాస్తవిక రూపాన్ని దర్శించదలచాడు. అందులకే అతడు తత్కార్యార్థం రాత్రిసమయాన్ని ఎన్నుకున్నాడు.

రెండవ విచిత్రం హనుమంతుడు అత్యంత సూక్ష్మరూపాన్ని ధరించడంలోని ఆంతర్యం. మానవుడు ఓసారి ఉన్నతస్థానాన్ని పొందిన తరువాత ఒంగడం అతని స్వభావానికి వ్యతిరేకమైనది. భక్తిభావం విశేషంగా గలవారే, మహాత్ముల కృపకు పాత్రులు కాగలిగినవారే లఘుత్వాన్ని స్వీకరించ గలుగుతారు. భగవత్కార్య సాధకులైనవారి జీవితాలలో ప్రభుచరణాలయందు అవశ్యభావం ఉండడం అత్యంతా వశ్యకమని గ్రహించాలి.

తెరచిన పుస్తక సదృశముగా ఉన్నవారికి కాపలా అవసరంలేదు రహస్యమున్నచోటనే రక్షణార్థం కాపలాదారులు కావాలి. భేదదృష్టి ఉన్నవాడు కనుక రావణుని జీవితానికి ఆవరణ, రక్షణలు కావాలి.

మారుతి సూక్ష్మ రూపాన్నే ధరించినా రావణుని సంరక్షావ్యవస్థలో బంధింపబడ్డాడు. లంకిణీ హనుమంతునితో అంటుంది -

"జానేహి నహీ మరము సఠ మోరా! మోర అహార జహాలగిచోరా?"

"అరే మూర్ఖుడా! నువ్వు నన్ను గుర్తించడంలేదా? లంకాచోరుడా! నాకు ఆహారం కారా" అనడంతో కుపితుడైన హనుమంతుడు -

"ముఠికా ఏక మహాకపి హనీ, రుధిర బమత ధరనీఠన మానీ".

"లంకిణీ! నువ్వు నన్ను-దొంగ-అంటావా? కానీ, రావణుని మించిన దొంగ విశ్వంలో మరియొకడు లేడు. నీ రక్షణలోయున్న అతడు సీతాదేవిని అపహరించాడు. నీలో భేదబుద్ధి వుంది." భేదబుద్ధిని అభేదబుద్ధిగా మార్చాలనియే హనుమంతుడు లంకిణీ మస్తకంమీద కొట్టాడు. ఆ దెబ్బకు అది రక్తం కక్కుకుంటూ నేలకూలింది.

భగవత్కార్యంలో తృతీయ విఘ్నం భేదబుద్ధియే.

లంకిణి అంటుంది "మారుతీ! నువ్వు రామదూతవు. బ్రహ్మ

దేవుడు రావణునకు వరాలిచ్చి మరలే సమయంలో మార్గంలో నేను ఆయనను కలిసాను - రావణునికి మృత్యువు ఎప్పుడు వస్తుంది?- అని, నే నాయనను అడుగగా - ఓ వానరుని ముష్టి ప్రహారంచే నేను వ్యాకుల నైన కొద్ది కాలానికే రాక్షస కులమంతా నశిస్తుం దని ఆయన చెప్పాడు.

ఆంజనేయా! రాక్షసుల వినాశకాలం సమీపించినదని నాకు అవగతమౌతున్నది. ఆ కార్యాన్ని నాతోటే నువ్వు ఆరంభించావు. నీ దర్శనం కలగడంవల్ల నేను భాగ్యశాలి నయ్యాను".

క్షణకాలం క్రితం మారుతిని చోరుడన్న లంకిణి ఇప్పుడతణ్ణి మహాత్మునిగా ప్రకటించింది. ఆదిలో ఉన్నట్లే హనుమంతుడు ఇప్పుడూ ఉన్నాడు. చోర - సంత భావాలు దృష్టిభేదం వల్ల ఏర్పడుతాయి. రామభక్తుని ప్రహార మాత్రంచేతనే బుద్ధి బాగుపడుతుంది.

సంత, లేదా, సత్సంగమాత్రంచే జీవుని భేదబుద్ధి నాశన మౌతుంది.

ఇప్పుడు హనుమంతుని విఘ్నాలన్నీ దూరమైపోతాయి. సూక్ష్మరూపంలో అతడు లంకలో ప్రవేశించాడు. గోస్వామి వర్ణిస్తాడు-

"మందిర్ ప్రతికర్ సోదాదేఖే జహం తహం అనగినతజోథాజీ"

హనుమంతునికి ప్రత్యేకభవనము మందిరంలా గోచర మౌతుంది. ప్రతిభవనంలోకి అతడు వెళ్ళి అసంఖ్యాక యోధులను చూస్తాడు.

